వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
శుక్రవారం 18, జూలై 2025 16 పేజీలు





## తెలుగు రాష్ట్రాల్లో విస్తరిస్తున్న
# ఇతర రాష్ట్రాల సామ్రాజ్యం

**స్వరాష్ట్రంలో పెదరికంలోనే మగ్గుతున్న తెలుగు ప్రజలు**
**వలసవచ్చి ఆర్థికాభివృద్ధి దిశగా అడుగులు**

మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త: తెలుగు రాష్ట్రాల్లో రోజురోజుకు ఇతర రాష్ట్రాల నుండి వలసలు పెరుగుతూనె ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల్లో ముఖ్యం గా బిహార్, ఒరిస్సా, చత్తిస్ఘడ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాల నుండి అధికంగా వ్యాపారస్థులు తెలుగు రాష్ట్రాలకు వలసలు వచ్చి పలు జిల్లాల్లో లాభసాటి వ్యాపారాలను ప్రారంబిస్తున్నారు.

2వ పేజీలో...



# మహిళలు ఆర్థికాభివృద్ధిని సాధించాలి

2 లో..

హన్మకొండ బ్యూరో, ప్రభాత వార్త : రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు అందిస్తున్న వడ్డీ లేని రుణాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికాభివృద్ధిని సాధించాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. గురువారం పరకాల సమీపంలోని మహాదేవ కన్వెన్షన్ హాలులో ఇందిరా మహిళా శక్తి సంబరాలలో భాగంగా పరకాల నియోజకవర్గంలోని మహిళా సంఘాల సభ్యులకు వడ్డీ లేని రుణాల పంపిణీ, పరకాల నడి కూడా మండలాలకు చెందిన లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**
**పరకాలలో నియోజకవర్గంలోని మహిళా సంఘాల సభ్యులకు వడ్డీ లేని రుణాల పంపిణీ,**
**కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం**

# చినుకు జాడేది?



**చినుకు రాలదు.. చింత తీరదు.. కురియని వర్షాలు.. నిండని చెరువుల.. ఆందోళన చెందుతున్న డివిజన్ రైతాంగం..**

16 లో..

నర్సంపేట, ప్రభాతవార్త

ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్ పరిస్థితి కష్టకాలంగానే ఉంది. ఇప్పటికే జోరు వర్షాలు కురిసి చెరువులు నిండాల్సి ఉండగా చెరువుల్లోకి చుక్క నీరు రాకపోవడంతో ఖరీఫ్ సీజన్ ప్రశ్నార్థకంగా మారింది. వేసిన పంటలు ఎండిపోవడం వరినార్లు సైతం నీరు లేక ఎండిపోతుండటంతో డివిజన్‌లోని రైతాంగం ఆందోళన చెందుతుంది. డివిజన్‌లోని ఆరు మండలాలు వ్యవసాయ రంగంపైనే ఆధారపడు తుంటాయి. అందుకు ప్రతి సంవత్సరం ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ముందే నీటి వసతులు ఉన్న చోట మొక్కజొన్న వేరుశనగ పంటలు వేస్తుంటారు.

# మహిళలు ఆర్థికాభివృద్ధిని సాధించాలి

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**
**పరకాలలో నియోజకవర్గంలోని మహిళా సంఘాల సభ్యులకు వడ్డీ లేని రుణాల పంపిణీ, కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం**

హన్మకొండ బ్యూరో, ప్రభాత వార్త

రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు అందిస్తున్న వడ్డీ లేని రుణాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికాభివృద్ధిని సాధించాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. గురువారం పరకాల సమీపంలోని మహాదేవ కన్వెన్షన్ హాలులో ఇందిరా మహిళా శక్తి సంబరాలలో భాగంగా పరకాల నియోజకవర్గంలోని మహిళా సంఘాల సభ్యులకు వడ్డీ లేని రుణాల పంపిణీ, పరకాల నడి కూడా మండలాలకు చెందిన లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, హనుమకొండ,వరంగల్ జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, డాక్టర్ సత్య శారద, పరకాల ఆర్డీఓ డాక్టర్ నారాయణ, హనుమకొండ, వరంగల్ జిల్లాల డిఆర్డిఓలు మేన శ్రీను, కౌసల్య దేవి,తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. బ్యాంకు లింకేజ్ రుణాలలో 2024 25 సంవత్సరానికి గాను నియోజకవర్గంలోని పలు మండలాలకు రూ. 118 కోట్లు, 2025 26 సంవత్సరానికి గాను రూ. 17 కోట్లు , వడ్డీ లేని రుణాలలో 2024 25 సంవత్సరానికి గాను రూ. 3.85 కోట్లు, 202526 సంవత్సరానికి గాను రూ. 78 లక్షలు, లోన్ బీమా కింద 34 క్లెయిమ్ లను పరిష్కరించి రూ. 30.26 లక్షలు, ఆరు ప్రమాద బీమా క్లెయిమ్ లను పరిష్కరించి రూ.60 లక్షలు చెక్కులను, అదేవిధంగా గీసుకొండ, సంగెం మండలాలకు సంబంధించి వడ్డీ లేని రుణాలు రూ. 6.78 ఒట్లు, బ్యాంకు లింకేజీ ద్వారా రూ. 13.42 కోట్ల రుణాలకు సంబంధించిన చెక్కులను మహిళా సంఘాల సభ్యులకు ఎమ్మెల్యే, కలెక్టర్, జిల్లా అధికారు లు అందజేశారు. ఈ సందర్భంగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ గతంలో మహిళలు అనేక ఇబ్బందులను ఎదుర్కొనే వారిని, నేడు విభిన్న రంగాల్లో రాణిస్తూ ప్రథమ స్థానంలో నిలుస్తున్నారని అన్నారు. అధికారులుగా, పైలెట్లుగా, వ్యోమగాములుగా.. ఇలా భిన్న రంగాలలో మహిళలు రాణిస్తున్నారని, మహిళలు ఏదైనా సాధించడానికి ఇదొక నిదర్శనం అన్నారు. మహిళలు అవకాశాలను అందిపుచ్చు కోవాలన్నారు. మహిళలు అంది వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని కోరారు. మహిళల అభివృద్ధి ధ్యేయంగా ముందుకెళ్తున్నామని అన్నారు. రాబోయే రోజులలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని మహిళలకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గ మహిళల అభివృద్ధి ధ్యేయంగా మహిళా డెయిరీ, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. పరకాల నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయడంలో చేయడంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు, వివిధ శాఖల అధికారులు కృషి మరువలేనిదన్నారు. నియోజకవర్గంలో ఉపాధి అవకాశాలని పెంపొందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. కుట్టు శిక్షణ కేంద్రాలను సద్వినియోగం చేసుకునేందుకు మహిళలు ముందుకు వస్తున్నారని అన్నారు. మహిళలను వ్యాపారస్తులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. 32 కోట్ల రూపాయలతో మహిళల భాగస్వామ్యంతో మహిళా డెయిరీ ని త్వరలో ఏర్పాటు చేసుకోబోతున్నట్లు తెలిపారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు అందరూ సహకరించాలని కోరారు. ఇందిరమ్మ ఇండ్లు , ఉచిత కరెంటు, మహిళలకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని అన్నారు. 3238 మహిళా సంఘాలకు కోట్లాది రూపాయల వడ్డీ లేని రుణాలను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. మహిళలు తమ సొంత కాళ్లపై ఆర్థికంగా నిలబడేలా ప్రోత్సాహాన్ని ప్రభుత్వం అందిస్తున్నారు. గత కొన్ని



సంవత్సరాలుగా విజయవంతంగా సాగుతున్న పాకాల మహిళా బ్యాంక్ మాదిరిగా రాబోయే రోజుల్లో ప్రతి మండలానికి ఒక మహిళా బ్యాంకు ను ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో అనేక పథకాలను అమలు చేస్తుందన్నారు. పరకాల పరిధిలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో త్వరలో మహిళా డైరీ, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సహకారం తో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పరకాల నియోజకవర్గానికి సంబంధించి వడ్డీ లేని రుణాలను పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళలు సృజనాత్మకంగా ఆలోచించి ఏదైనా ఒక యూనిట్ను ఎంచుకున్నట్లయితే స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా ప్రోత్సాహం అందించనున్నట్లు తెలిపారు. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన మహిళా సంఘాల సభ్యులకు కోట్లాది రూపాయల వడ్డీ లేని రుణాలను అందిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా మహిళా డెయిరీకి ఏర్పాటుకు చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. మహిళా సంఘాలకు పెట్రోల్ బంకులు ఏర్పాటు చేసుకునేందుకు స్థలాలను గుర్తించే ప్రక్రియ ప్రారంభించినట్లు తెలిపారు. సెర్ప్ డైరెక్టర్ రజిత మాట్లాడుతూ వేల కోట్ల రూపాయల బ్యాంకు లింకేజీ రుణాలను మహిళా సంఘాలకు ప్రభుత్వం అందిస్తుందన్నారు. మహిళా సంఘాలలో ఉన్న సభ్యులు తమ తమ గ్రామాల్లో మహిళా సంఘాలలో సభ్యులుగా లేని వారిని సభ్యులుగా చేర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్, తదితరులను మహిళా సంఘాల సభ్యులు, అధికారులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. అదేవిధంగా మహిళా సంఘాల సభ్యులను ఎమ్మెల్యే, కలెక్టర్ శాలువాలతో సన్మానించారు. నూతన రేషన్ కార్డుల పంపిణీ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ గత పదేళ్ల తర్వాత ప్రభుత్వం రేషన్ కార్డులను ఇస్తుందన్నారు. రేషన్ కార్డుదారులకు దొడ్డు బియ్యం స్థానంలో సన్న బియ్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తుందన్నారు. రాష్ట్రంలోని రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి సన్న బియ్యం రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందన్నారు. ప్రతి కుటుంబం సన్న బియ్యం తినాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తుందన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఇందులో భాగంగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నివాస గృహాలకు 200 యూనిట్ల ఉచిత కరెంటు సరఫరా, రైతు భరోసా, 2 లక్షల రూపాయల రైతు రుణమాఫీ, యువతకు రాజీవ్ యువ వికాసం, మహిళలకు వడ్డీ లేని రుణాలను, ఇతర సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఈ సందర్భంగా పరకాల, నడికూడ మండలాలకు చెందిన 2483 మంది లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులను ఎమ్మెల్యే, కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సమావేశంలో పలు మండలాలు చెందిన మహిళా సంఘాల సభ్యులు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల అమలుతో కలుగుతున్న ప్రయోజనాల నుంచి తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పరకాల, నడికూడ తహసీల్దార్లు, డిఆర్డిఏ అధికారులు, నియోజకవర్గంలోని వివిధ మండలాల చెందిన మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో విస్తరిస్తున్న ఇతర రాష్ట్రాల సామ్రాజ్యం

**-వలసవచ్చి ఆర్థికాభివృద్ధి దిశగా అడుగులు**
**-స్వరాష్ట్రంలో పెదరికంలోనే మగ్గుతున్న తెలుగు ప్రజలు**

మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త: తెలుగు రాష్ట్రాల్లో రోజురోజుకు ఇతర రాష్ట్రాల నుండి వలసలు పెరుగుతూనే ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల్లో ముఖ్యంగా బీహార్, ఒరిస్సా, చత్తీస్‌ఘడ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాల నుండి అధికంగా వ్యాపారస్తులు తెలుగు రాష్ట్రాలకు వలసలు వచ్చి పలు జిల్లాల్లో లాభసాటి వ్యాపారాలను ప్రారంభిస్తున్నారు. ఎక్కువ మొత్తంలో పెట్టుబడులు పెట్టి అధిక లాభాలను గడిస్తున్నారు. ప్రతి ఒక్క వ్యాపారంలో ఇతర రాష్ట్రాల వారే పైచేయిగా నిలుస్తున్నారు. ఎక్కడా వెనక్కి తగ్గకుండా అన్ని రంగాల్లో తెలుగు రాష్ట్రాల్లో తమ వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరిస్తున్నారు. తెలుగు ప్రజలు ఎక్కువగా ఏంఏం అవసరం ఉంటాయో గమనించి అట్టి వ్యాపారాలను ఎక్కువగా ప్రారంభిస్తున్నారు. కష్టపడే మనస్తత్వం ఉన్నందున వారు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు. ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన కొందరు ఇక్కడే స్థిరపడి వారు మాత్రం లిక్కర్ వ్యాపారం జోలికి పోకుండా ఇతర వ్యాపారాలను ఎంచుకుంటున్నారు.

**-ఉచిత పథకాలతో వెనుకబడుతున్న తెలుగు రాష్ట్రాల ప్రజలు:**

స్వరాష్ట్రంలో ఉన్న తెలుగు ప్రజలు మాత్రం ఉచిత పథకాలకు అలవాటు పడి కష్టమైన పనులు చేయకుండా బద్ధకస్తులుగా తయారవుతున్నారు. మరికొందరు మద్యానికి బానిసై ఏం పనిచేయలేక రోడ్లపై ఖాళీగా తిరుగుతున్నారు. తెలుగు రాష్ట్రాల ప్రజాప్రతినిధులు పెట్టే ఉచిత పథకాల కోసం ఎదురుచూస్తున్నారే తప్పా స్వయంకృషితో ఎదగాలనే ఆలోచన లేకుండా పోతుందని పలువురు విమర్శిస్తున్నారు. దీంతో తెలుగు రాష్ట్రాల్లో రోజురోజుకు పెదరికం పెరుగుతూనే ఉంది తప్పా ఏమాత్రం తగ్గడంలేదు. కొందరు మాత్రం లిక్కర్ టెండర్లు అందుకోవడంలో, ఉచిత పథకాలు పొందడంలో బిజిగా ఉంటున్నారే తప్పా స్వయంకృషి అనే పదాన్నే మరిచారు. ఏదిఏమైనా ప్రజాప్రతినిధులు ఉచిత పథకాలకు స్వస్తి చెప్పి యువతకు ఉపాధి అవకాశాలను కల్పించే దిశగా ఆలోచనలు చేయాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల పథకంలో వేగం పెంచాలి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో వేగాన్ని పెంచాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. గురువారం జిల్లా సమీకృత కలెక్టరేట్ భవనంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్‌వత్సల్‌టొప్పోతో కలసి మాట్లాడుతూ ఇందిరమ్మ కమిటీల ద్వారా ఇప్పటికే మంజూరైన లబ్ధిదారుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి నిర్మాణ దశల వారిగా బిల్లులు మంజూరు చేయుటకు సంబంధిత సిబ్బంది ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. మండలాల ప్రత్యేక అధికారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ దశలను తనిఖీ చేయాలని అవసరం ఉన్నచోట తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. స్వయం సహాయక బృందాలలో ఉన్న మహిళల ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు వడ్డీలేని రుణాల ద్వారా ఇంటి నిర్మాణానికి సహకరించాలన్నారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పథకంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో జెడ్పిసీఈవో పురుషోత్తం, ఆయా మండలాల అభివృద్ధి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం..పండుగలా ఇందిరా మహిళాశక్తి సంబురాలు

**రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

కూసుమంచి, జులై 17 (ప్రభాతవార్త) :

మహిళల ఆర్థిక సాధికారతే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమని, ఏ దిశగా దృఢ సంకల్పం తో ప్రభు త్వం పనిచేస్తున్నదని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం కూసుమంచి మండలకేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ ఆవరణలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి పాలేరు నియోజకవర్గం స్థాయి ఇందిరా మహిళా శక్తి సంబరాలలో పాల్గొని వడ్డీ లేని రుణాల చెక్కులు, లోన్ బీమా, ప్రమాద బీమా చెక్కులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గంతో తల్లికి కొడుకుకి ఉన్న అవినాభావ సంబంధం తనకు ఉందన్నారు. మీ దీవెనలతో 18 నెలల క్రితం ఇక్కడి నుంచి కనీవిని ఎరుగని మెజారిటీ తో నన్ను గెలిపించారన్నారు. రావణాసుర పరిపాలన వద్దు అని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రజలందరూ 2023 డిసెంబర్ లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ కి అధికారం కట్టబెట్టారన్నారు. పేదోడికి భరోసా ఇవ్వడంలో ఆనాటి ప్రభుత్వం విఫలమైందని, కానీ పేదవాడి పక్షపాతిగా ఈ 18 నెలల నుంచి ఇందిరమ్మ ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి అన్నారు. పేదవాడి పక్షపాతిగా ఎలా నడుచుకుంటున్నామో చెప్పడానికే రాష్ట్రంలోని ప్రతీ నియోజకవర్గంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలను నిర్వహిస్తుందని తెలిపారు. ఆనాటి ప్రభుత్వం బెల్ట్ షాపులు పెట్టి ప్రోత్సహిస్తే, మీరు ఎంచుకున్న ప్రజా ప్రభుత్వం అర్హులైన ప్రతీ ఒక్కరికి రేషన్ కార్డులను ఇచ్చిందని మంత్రి అన్నారు. రెండు రోజుల క్రితమే రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ కార్డుల పంపిణీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తుంగతుర్తిలో ప్రారంభించుకున్నామన్నారు. 5 లక్షల 65 వేల కొత్త రేషన్ కార్డులను ఈ ప్రభుత్వం ఇస్తుందని, 16 లక్షల మంది పేర్లు రేషన్ కార్డుల్లో చేర్పులు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఆనాటి ప్రభుత్వం పదేళ్లలో 90 వేల ఇండ్లు మంజూరు చేసి, 60 వేల ఇండ్లు మాత్రమే పూర్తి చేసిందని, మిగతా 30 వేలు మొండి గోడలతో అసంపూర్తిగా ఉన్నాయని అన్నారు. అంటే సగటున గడిచిన పదేళ్లలో ఆనాటి ప్రభుత్వం హయంలో ఏడాదికి కేవలం 6 వేల ఇళ్లు మాత్రమే పేదలకు ఇచ్చారన్నారు. ఈనాటి ఇందిరమ్మ ప్రభుత్వంలో మొదటి విడతలోనే ఒక్కో నియోజకవర్గానికి 3500 చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరిగిందన్నారు. ఇంకా రాబోవు మూడు విడతల్లోనూ అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని, ఎవరూ కూడా ఇల్లు రాలేదని అభద్రతకు లోను కావొద్దన్నారు. పాలేరు నా ఇల్లు ప్రతీ ఒకరికి ఇల్లు ఇచ్చే బాధ్యత నాదని మంత్రి అన్నారు. కులం, మతం, పార్టీలకు అతీతంగా పేదవాడు ఐతే చాలు ఇందిరమ్మ ఇళ్లు, సంక్షేమ పథకాలను అందించే బాధ్యత తనదని తెలిపారు. గత ప్రభుత్వం రైతుని రాజు చేస్తామని చెప్పి పదేళ్లలో కేవలం రూ.17 వేల కోట్ల రుణ మాఫీ చేస్తే, ఇందిరమ్మ ప్రభుత్వం కేవలం 10 నెలల్లోనే 20 వేల కోట్లకు పైగా రైతు రుణమాఫీ చేసి చూపిందన్నారు. రైతు భరోసా ను ఎకరాకు 10 వేల నుండి 12 వేలకు పెంచి, 9 రోజుల్లోనే 9 వేల కోట్లను రైతు ఖాతాల్లో జమ చేసిందన్నారు. సన్నాలకు మద్దతు ధర తోపాటు, 500 రూపాయల బోనస్ ఇచ్చి రైతును రాజు చేసింది.నిరుద్యోగ యువతకు అన్న మాట ప్రకారం 50 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చామన్నారు. రాబోయే కొద్ది కాలంలోనే మరిన్ని ఉద్యోగాలు ఇస్తామని, కేవలం రెండేళ్ల లోనే లక్ష ఉద్యోగాలు ఇస్తామని, ఇలా దేశంలోనే ఏ రాష్ట్ర ప్రభుత్వం, చివరికి కేంద్ర ప్రభుత్వం కూడా ఇవ్వలేదని మంత్రి తెలిపారు.హాస్టల్ లలో మెస్ ఛార్జీలు 40 శాతం, కాస్మోటిక్ ఛార్జీలు 200 శాతం పెంచి, పిల్లలకు మంచి ఆహారం అందిస్తున్నామన్నారు.200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500 లకే వంట గ్యాస్ సిలిండర్, రాజీవ్ ఆరోగ్య శ్రీ రూ.10 లక్షలకు మన ప్రభుత్వం పెంచిందన్నారు. కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయడమే మన ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.

# ప్రతి పేదవారికి ఇండ్లు నిర్మించి ఇవ్వడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త:



ప్రతి పేదవారికి ఇండ్లు నిర్మించి ఇవ్వడమే ప్రభుత్వ లక్ష యమని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం అన్నారు.కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఆదేశాలమేరకు మెట్పల్లి పట్టణంలోని 20 వ వార్డ్ లో ఇందిరమ్మ ఇల్లు నిర్మమానికి గురువారం భూమి పూజ చేసి ఇంటి నిర్మాణ పనులను ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి ఇండ్లు నిర్మించి ఇవ్వడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష యమని తెలిపారు. ఏ ఒక్క నిరుపేద ఇండ్లు లేకుండా ఉండకూడదు అనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు నిర్మాణాన్ని చేపట్టిందని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో వార్డు అధికారులు నిఖిల్, శ్రీనివాస్, వార్డు ఇంచార్జి ఎం ఏ ముకీమ్, మక్బూల్,కాంగ్రెస్ నాయకులు నునుగొండ నరేష్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పుల్లూరు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్ల అమలుతో ప్రతి ఒక్కరికి న్యాయం

◆ మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

బీసీ రిజర్వేషన్ల అమలుతో ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారుజగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశ నిర్వహించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగంలో దళితులు, గిరిజనలకు జనాభా ప్రాతిపదిక నా నిర్దేశినట్లుగా బలహీన వర్గాల ప్రజలకు రిజర్వేషన్లు కల్పించాలని రాజ్యాంగం లో స్పష్టంగా ఉందన్నారుఇంపీరియల్ డాటా ద్వార రిజర్వేషన్ పొందే వారినీ గుర్తించాలని,సామాజిక వెనకబాటు తనం గురి అవుతున్న వర్గాలను వారీ జనాభాకు అనుగుణగం డెడికేటెడ్ కమిషన్ ద్వారా నిర్ధారించాలని కోర్టు నిర్దేశించింది అన్నారు.రిజర్వేషన్లు 50 శాతం మించకూడదు అని అనేది కూడా ఒక అంశం అన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ 34 శాతం అమలు చేశారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లతో కలిపి రిజర్వేషన్లు 50 శాతం మించుతున్నాయని అప్పటి బీ ఆర్ ఎస్ ప్రభుత్వం రివేషన్లు 23 శాతానికి కుదించింది. డెడికేటెడ్ కమిషన్ వేయకుండా రిజర్వేషన్ కుదించడం పై బీ ఆర్ ఎస్ పార్టీ బాధ్యత వహించాలి.బీ ఆర్ ఎస్ ప్రభుత్వం వచ్చే స్థానిక ఎన్నికల్లో డెడికేషన్ కమిషన్ ద్వారా సామాజిక వెనకబాటు గురి అవుతున్న వారిని గుర్తించి, రిజర్వేషన్లు అమలు చేస్తామని నివేదిక ఇచ్చారు.రిజర్వేషన్ అమలు చేసేందుకు ఏవిధమైన చర్యలు చేపట్టకుండా నిరక్ష ్యం చేసింది అన్నారుసకాలంలో అమలు చేస్తే ఈ సమస్య వచ్చేది కాదు అన్నారు సామాజిక వేనకబాటుకు గురి అవుతున్న వర్గాలకు రిజర్వేషన్లు కల్పించడం కాంగ్రెస్ పార్టీ విధానం అన్నారు సాంకేతిక సమస్యలు ఎదురుకాకుండా డెడికేటెడ్ కమిషన్ సామాజిక వెనకబాటు గురి అవుతున్న వారు 56 శాతం గా పేర్కొనగా 42 శాతం రిజర్వేషన్ అమలు చేసేందుకు శాసన సభ, శాసన మండలి లో ఆమోదం తెలిపి,గవర్నర్ పరిశీలించి నివేదిక రాష్ట్రపతికి పంపారు అన్నారు మూడు నెలలు అవుతున్న రాష్ట్రపతి ఎటువంటి నిర్ణయం ప్రకటించలేదు అన్నారు ఏ బిల్లు అయిన రాష్ట్రపతి మూడు మాసాల్లో నిర్ణయం తీసుకోకుంటే అమలు చేసినట్లే అని సుప్రీమ్ కోర్టు తీర్పు ఇచ్చింది.రిజర్వేషన్లు షెడ్యూల్ లో 9లో చేర్చబడితే చట్టబద్ధత వస్తుంది. రాష్ట్ర శాసన సభ, శాసన మండలి లో బీజేపీ మద్దతు తెలిపి,9 వ షెడ్యూల్ లో చేర్చేందుకు కేంద్ర ప్రభుత్వం చొరవ చూపడం లేదు.న్యాయ పరమైన సమస్యలు తలెత్తకుండా షెడ్యూల్ 9లో చేర్చాలి ఉండగా, కేంద్ర ప్రభుత్వం తన బాధ్యత విస్మరించింది అన్నారు. అన్నారు.బలహీన వర్గాల ప్రజలు 42 శాతానికి అదనంగా మరో 16 శాతం పొందే అవకాశం ఉంది అన్నారు ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు బండ శంకర్ పొలాస నందయ్య, చల్గల్ రాజేందర్ దుర్గయ్య, గాజుల రాజేందర్ గంగాధర్ , పిప్పరి అనిత, తదితరులు పాల్గొన్నారు

# విది నిర్వహణలో రక్షణ పరికరాలు ఉపయోగించాలి

◆మున్సిపల్ కమిషనర్ మోహన్

మెట్ పల్లి,ప్రభాతవార్త:



కార్మికులు విధి నిర్వహణలో వ్యక్తిగత రక్షణ కోసం రక్షణ పరికరాలు తప్పనిసరిగా ఉపయోగించాలని మున్సిపల్ కమిషనర్ మోహన్ అన్నారు.మున్సిపల్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నమస్తే ప్రోగ్రాంలో భాగంగా గురువారం నమస్తే డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా సెప్టిక్ ట్యాంక్ కార్మికులకు ఆయుష్మాన్ భారత్ కార్డు కోసం ఈ కేవైసీ చేయించడం జరిగిందని కమిషనర్ తెలిపారు.అలాగే పారిశుద్ధ్య కార్మికులకు వ్యక్తిగత రక్షణ పరికరాల గురించి అవగాహన కల్పించడంతోపాటు, సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ లకు కూడా వీటి గురించి అవగాహన కల్పించి, వారికి వ్యక్తిగత రక్షణ కిట్స్ మున్సిపల్ కమిషనర్ మోహన్ అందచేశారు.ఈసందర్భంగా మున్సిపల్ కమిషనర్ మోహన్ మాట్లాడుతూ..పారిశుద్ధ్య కార్మికులు,సెప్టిక్ ట్యాంక్ క్లీనర్స్ విధులు నిర్వహిస్తున్నప్పుడు తప్పనిసరిగా వ్యక్తిగత రక్షణ కిట్స్ ధరించాలని పేర్కొన్నారు.కార్మికులు ఆయుష్మాన్ భారత్ కార్డు తీసుకోవాలని,దానివల్ల లైఫ్ ఇన్సూరెన్స్ లాంటి లాభాలు పొందుతారని తెలిపారు. ఈకార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్,ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు,ముజీబ్,నరేష్,అశోక్,తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక టిప్పర్, ట్రాక్టర్‌ను పట్టుకున్న అధికారులు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :





అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న టిప్పర్, ట్రాక్టర్ ను పట్టుకున్నట్లు ఇబ్రహీంపట్నం ఎస్సై అనిల్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి.. వర్ష కొండ గ్రామ శివారులో వాగుల నుంచి అక్రమంగా ఇసుక సేకరించి తీసుకు వెళుతున్న టిప్పర్‌ను రెవెన్యూ ఇన్స్పెక్టర్ రేవంత్ రెడ్డి పట్టుకొని పోలీసులకు ఫిర్యాదు ఇవ్వగా టిప్పర్ యజమాని అయిన దండ్ల బాజన్న కొత్తూరు గ్రామానికి చెందిన అతనిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అలాగే దామరాజు పల్లి గోదావరి నది నుంచి ఇబ్రహీంపట్నం వైపు వస్తున్న అక్రమ ఇసుక ట్రాక్టర్లు రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఎస్ రమేష్ పట్టుకొని పోలీసులకు ఫిర్యాదు ఇవ్వగా మొగిలిపేట గ్రామానికి చెందిన పూజారి సాయిలు ట్రాక్టర్ యజమాని పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# తహసీల్దార్ కు సన్మానం

మెట్ పల్లి,ప్రభాతవార్త:



మెటుపల్లి తహసీల్దార్‌గా నీత ఇటీవలే బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు ఇల్లెందుల కృష్ణమాచారి ఆధ్వర్యంలో పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో గురువారం సన్మానించారు. ఈకార్యక్రమంలో సరస్వతి శిశుమందిర్ అధ్యక్షుడు బిజ్జారపు మురళి,నాయకులు కోండ్లెపు శ్రీనివాస్,వెగ్యారపు రేవతి,రాహుల్,తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

పిఆర్‌టియు టి ఎస్ జిల్లా అధ్యక్షులు ఆనందరావు

మెట్ పల్లి,ప్రభాతవార్త:



గురుకుల పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు బోయిన పల్లి ఆనందరావు అన్నారు.పి ఆర్ టి యు టి ఎస్ సభ్యత్వ నమోదులో భాగంగా పట్టణంలోని మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల,ప్రభుత్వ పాటశాలల్లో,వేంపేట్,ఆరపేట్ పాఠశాలలలో గురువారం సభ్యత నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయులకు 010 పద్దు కింద వేతనాలు ఇప్పించేందుకు కృషి చేస్తామని, హెల్త్ స్కీమ్ వర్తించే విధంగా ప్రయత్నం చేస్తామని అదేవిధంగా గురుకుల పాఠశాల పని వేలల మార్పునకు ప్రభుత్వానికి ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు శ్రీపాల్ రెడ్డి ప్రతిపాదన చేశారని,త్వరలోనే ఉత్తర్వులు వస్తాయని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గంగా ప్రసాద్,బాలకిషన్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మద్దిరాల గణేష్ ,రాష్ట్ర కార్యదర్శి నాగరాజు,బండి సుధాకర్,జిల్లా ఉపాధ్యక్షుడు నడిగడ్డ రాజు,బిజ్జారపు దామోదర్, తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనల మేనకు ఇండ్లు నిర్మించాలి

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



ఇందిరమ్మ ఇండ్లు నిర్మిం చుకునే లబ్ధిదారులు నిబం ధన మేరకు ఇండ్లను నిర్మించి సకాలంలో పూర్తి చేయాలని ఇబ్రహీంపట్నం మండల పంచాయతీ అధికారి రామకృష్ణరాజు అన్నారు. ఇబ్రహీంపట్నం మండలంలోని డబ్బా గ్రామంలో మండల పంచాయతీ అధికారి రామకృష్ణరాజు ఇందిరమ్మ ఇంద్ర నిర్మాణాలను గురువారం పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. నిబంధనలు అతిక్రమించి నిర్మాణాలు చేపడితే బిల్లులు చెల్లించడం జరగదని వివరించారు. వెంట వెంటనే పనులు పూర్తి చేసి బిల్లులు పొందాలని కోరారు. ఆయనతో పాటు పంచాయతీ కార్యదర్శి రవళి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఘనంగా గురుపూజోత్సవం

బీర్ పూర్ ప్రభాతవార్త

జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలో తుంగూరు గ్రామంలో హనుమాన్ దేవాలయంలో రాష్ట్రీయ స్వయం సేవక్ ఆధ్వర్యంలో బుధవారం రోజున గురు పూజోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగిత్యాల జిల్లా సంఘచాలక్ డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్ ప్రధాన వక్తగా విచ్చేసి ఉపన్యాసించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన వక్తగా విచ్చేసిన ఆకుతోట శ్రీనివాస్ మాట్లాడుతూ మన సంస్కృతిలో గురువుకు విశేష ప్రాధాన్యం ఉన్నది. గురువును సాక్షాత్ భగవత్ స్వరూపంగా మనం భావిస్తాము. యుగయుగాలుగా మన హిందూ సంస్కృతికి ధర్మానికి ప్రతికగ నిలిచిన భగవద్వజాన్ని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ గురువుగా స్వీకరించింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తుంగూర్ అర్చకులు మధు కుమార్ ఆచార్యులు, ఆడెపు రమేష్, మల్లేష్, మార్కండేయ, మరియు వివిధ గ్రామాల స్వయంసేవ కార్యకర్తలు హనుమాన్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేత

జూలపల్లి,ప్రభాతవార్త:

పెద్దాపూర్ గ్రామంలో ఉన్న మోడల్ స్కూల్ విద్యార్థులకు బస్సు సౌకర్యాన్ని భూపాలపట్నం, నాగులపల్లి,చీమలపేట,తేలుకుంట విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు కి వినతి పత్రం అందించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంటనే సంబంధించి డిపో మేనేజర్ తో మాట్లాడి ఈ మోడల్ స్కూల్ విద్యార్థుల సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆదేశించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, బిజెపి పెద్దపల్లి జిల్లా కార్యదర్శి కంకణాల జ్యోతిబసు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొజ్జ శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కేశవాపూర్ ప్రభుత్వ పాఠశాల ఓపెన్ తో గ్రామస్తుల ఆనందం

### మంత్రి శ్రీధర్ బాబుకు, రాష్ట్ర ప్రభుత్వంకు కృతజ్ఞతలు తెలిపిన నాయకులు, ప్రజలు

మహాముత్తారం, జులై 17,ప్రభాత వార్త:



భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలోనీ కేశవపూర్ గ్రామములనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను గత ప్రభుత్వం స్కూల్ కు విద్యార్థులు లేరని పాఠశాలను ముసివేశారు. కాగా మారుమూల గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు విద్యను అందించాలనే సదుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సాధ్యసాధ్యాల మేరకు చూసి ప్రాథమిక పాఠశాలలను పునః ప్రారంభిస్తుంది. ఈ తరుణంలో మహాముత్తారం మండలంలోని కేశవాపూర్ ప్రాథమిక పాఠశాలను ప్రారంభించడం పట్ల గ్రామస్తులు పలువురు అభినందిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి గ్రామములో పాఠశాల ఉండాలనే ముఖ్య ఉద్దేశంతో మళ్ళీ తెరిచడం పట్ల కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దుల శ్రీధర్ బాబుకు, రాష్ట్ర ప్రభుత్వంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపుతున్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత..

...మహాదేవపూర్, జులై 17, ప్రభాత వార్త:



ఎస్సై పవన్ కుమార్, బొమ్మ పూర్ క్రాస్ రోడ్ .వద్ద వాహన తనిఖీలు. నిర్వహిస్తుండగా కుదురుపల్లి.గోదావరి నుండి. క్రమంగా ఇసుక తరలిస్తున్న. ట్రాక్టర్ ను నిలిపి. తనిఖీ చేయగా, ఎలాంటి. పత్రములు లేక పోవడంతో వెంటనే ఎస్సై అట్టి ట్రాక్టర్ ను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు

# గీత కార్మిక సంఘం ఏర్పాటు

నార్కట్‌పల్లి ప్రభాతవార్త జులై 17

నల్లగొండ మరియు యాదాద్రి భువనగిరి జిల్లా సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం సంస్కృతిక విభాగం జిల్లా కమిటీ పూర్తి కార్యవర్గం నియామకం గురువారం జరిగినది.సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోడూరు పరుశురామ్ గౌడ్ , రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు రాష్ట్ర సంస్కృతిక విభాగం అధ్యక్షులు గిలకత్తుల రమేష్ గౌడ్, రాష్ట్ర సాంస్కృతిక విభాగం ప్రధాన కార్యదర్శి పోలంపల్లి వినయ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కమిటీని నిర్వహించారు. ఈ కమిటీకి సభాధ్యక్షులుగా నల్లగొండ జిల్లా సంస్కృతిక విభాగం అధ్యక్షురాలు వంగాల సుమలత గౌడ్ వ్యవహరించగా ముఖ్య అతిథులుగా నల్గొండ జిల్లా అధ్యక్షులు జనగాం రవీందర్ గౌడ్ విచ్చేసారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర సంస్కృతిక విభాగం అధ్యక్షులు మాట్లాడుతూ గౌడుల హక్కుల కోసం అనునిత్యం కొట్లాడుతూ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం ముందుకు కొనసాగుతుందని, సంస్కృతిక విభాగాలు కూడా తోడుగా పోరాటం చేస్తుందని, రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో సంస్కృతిక విభాగం విస్తృతంగా వేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పులుసు వెంకన్న గౌడ్,మహిళా విభాగం అధ్యక్షురాలు గిలకత్తుల నాగమణి గౌడ్,కార్యదర్శి అనంతుల నవ్య శ్రీ గౌడ్,గుండ్రాంపల్లి గ్రామ అధ్యక్షులు బొడిగె అంజయ్య గౌడ్ ,ప్రధాన కార్యదర్శి బొడిగె రవీందర్ గౌడ్ ,నల్గొండ జిల్లా సాంస్కృతిక విభాగం ప్రధాన కార్యదర్శిగా అంతటి సధానందం గౌడ్ ,కోశాధికారిగా గంగపురం సాయి శశాంక్ గౌడ్ ని, కార్యదర్శిగా బొడిగె విజయ్ కుమార్ గౌడ్



,ఉపాధ్యక్షురాలుగా మండలంలోని ఎనుగులదోరి గ్రామానికి చెందిన సముద్రాల మమత గౌడ్ ,ఉపాధ్యక్షులు గా అనంతుల నర్సింహా గౌడ్ , ప్రచార కార్యదర్శిగా కొయగూర హేమలత గౌడ్ , సంయుక్త కార్యదర్శులుగా బూరుగు గోపికృష్ణ గౌడ్ , గోపగోని అశోక్ గౌడ్ ,అనంతుల సైదులు గౌడ్, కొప్పు లింగయ్య గౌడ్, గుండు బుచ్చయ్య గౌడ్, పుట్ట మారయ్య గౌడ్ ,కొండ లింగయ్య గౌడ్ ,గుణగంటి శ్రీరాములు గౌడ్ , పెద్ది సుక్కయ్య గౌడ్,నర్సింగ్ అంజయ్య గౌడ్ ,నర్సింగ్ యాదమ్మ గౌడ్ ,మాదగోని అంజనేయులు గౌడ్ , మాదగోని అచ్చాలు గౌడ్ , మాదగోని సతీష్ గౌడ్ , కాసాని నాగరాజు గౌడ్ , సుంకరి చంద్రశేఖర్ గౌడ్, సురుగు కవిత గౌడ్ లను నియమించడం జరిగింది .

## ఘనంగా వేణుగోపాలుని కళ్యాణోత్సవం

నార్కట్‌పల్లి ప్రభాతవార్త జులై 17

నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో కొలువై ఉన్న రుక్మిణీ సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానంలో గురువారం స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు.స్వామి అమ్మవార్లను వధూవరులుగా అలంకరింపజేసి మండపంలో వేంచేయింపచేసి శాస్త్రోక్తంగా కళ్యాణోత్సవ కార్యక్రమాలను ఆలయ అర్చకులు వేదమంత్రోచ్ఛరణలతో నిర్వహించారు.ఆలయ చైర్మన్ దోసపాటి ప్రసాద్ విశాలి దంపతులు, కమిటి సభ్యుల ఆధ్వర్యంలో కళ్యాణొత్సవంను అర్చకులు కారంపూడి కృష్ణమాచారి మరియు అర్చక బృందం ఘనంగా నిర్వహించారు.కళ్యాణోత్సవాన్ని తిలకించేందుకు పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలు,దాతలు జమాల్‌పురం అనిల్ రమ్యశ్రీ దంపతులు దాతృత్వంలో భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో ఐతరాజు రమేశ్, సామ కొండల్ రెడ్డి, దోసపాటి విష్ణు, జనిగె భిక్షం,సాంబశివ, దాచెపల్లి రవి, రంగ కృష్ణయ్య,దోసపాటి రఘు, బండారు రమేశ్, దోసపాటి వేణు, గర్రె వెంకన్న,బండారు శ్రీనివాస్, దూదిమెట్ల స్రవంతి, రాధారపు విజయలక్ష్మి, కొప్పు బాగ్యమ్మ,పాశం పూలమ్మ, దాచెపల్లి శ్రీదేవి, నల్లగొండ గీత,వడ్డెగోని నాగమణి, కవిత,తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పెండింగ్ పనులను సత్వరమే పూర్తి చేయాలి

### జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఏ .భాస్కరరావు

భువనగిరి , జూలై 17 ప్రభాతవార్త:

(డబల్ బెడ్ రూమ్) ఇళ్ల పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. గురువారం భువనగిరి మండలంలోని సింగన్నగూడెం లోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అదనపు కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పురోగతి లో ఉన్న పనులను అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. పైప్ లైన్లు త్వరగా పూర్తిచేసి ప్రతి ఇంటికి కనెక్షన్లు ఇచ్చి నీటి సరఫరా అయ్యేలా చూడాలన్నారు. కరెంటు స్తంభాలకు కనెక్షన్లు ఇచ్చి ప్రతి ఇంటికి త్వరగా విద్యుత్ వచ్చేలా చూడాలన్నారు. డ్రైనేజీ, తదితర సంబంధించిన పనులను త్వరగా పూర్తిచేసి ఉపయోగం లోకి తేవాలన్నారు. అనంతరం ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధన చేసే విధానాన్ని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. టీచర్లు చెప్పేది అర్థమవుతుందా అని అడిగి, అర్థం కాకపోతే ఒకటికి రెండుసార్లు చదివి అర్థం చేసుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే విధంగా లౌడ్ రీడ్ తో బోధించాలన్నారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.అదనపు కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు ఉన్నారు



# ఇళ్ల నిర్మాణంలో జిల్లాను అగ్రగామిగా నిలపాలి

### ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే

భువనగిరి ,జూలై 17 ప్రభాతవార్త:

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలలో స్పష్టమైన ప్రగతి కనిపించేలా అధికారులు క్షేత్రస్థాయిలో కృషి చేయాలని ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య,,యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు లు సంబంధిత అధికారులను ఆదేశించారు..గురువారం కలెక్టరేట్ మినీ మీటింగ్ హాల్ లో అన్ని మండలాల స్పెషల్ అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, మున్సిపల్ కమీషనర్ లతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల ప్రగతిపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లడుతూ.. అధికారులందరూ సమన్వయంతో పని చేస్తూ ఇందిరమ్మ ఇండ్లపై దృష్టి పెట్టాలన్నారు. ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు నిర్మాణ పనులు చేపట్టిన ఇండ్లు పూర్తి చేసేలా సంబంధిత అధికారులు చొరవ చూపాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు కట్టుకునే వాళ్లకి మట్టి, ఇసుక కొరత లేకుండా చూడాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో నిర్మాణపు పనులు పూర్తి చేయడంలో యాదాద్రి భువనగిరి జిల్లాను అగ్రగామి గా ఉంచాలని కోరారు. ఇందిరమ్మ ఇంటిని ఎంత త్వరగా పూర్తి చేస్తే అంతే త్వరగా బిల్లులు కూడా అందిస్తామని లబ్ధిదారులకు తెలియజేయాలన్నారు.లక్ష్యానికి అనుగుణంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యేలా నిరంతర పర్యవేక్షణ జరపాలని అధికారులను కోరారు. ఒక్కో



మండలం వారీగా కేటాయించిన లబ్ధిదారుల ఇండ్ల మంజూరీ చేసిన వాటిలో ఎన్ని ఇళ్ల నిర్మాణాలు ప్రారంభం అయ్యాయి, అవి ఏ దశలో ఉన్నాయి, క్షేత్రస్థాయిలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అధికారులను ఆరా తీశారు. లబ్ధిదారుల ఎంపిక, గ్రౌండింగ్ విషయంలో వెనుకంజలో ఉన్న మండలాలను గుర్తించి, లక్ష ్య సాధన కోసం అంకిత భావంతో పని చేయాలని విప్ సూచించారు. ముఖ్యంగా పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో లబ్దిదారులను నేరుగా కలిసి, వారు వెంటనే ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించేలా ప్రోత్సహించాలని, ఏమైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తేవాలన్నారు.ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్ ప్రక్రియను నిశిత పర్యవేక్షణ జరపాలని ఆదేశించారు.ఈ సమీక్ష సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, జడ్పీ సీఈఓ శోభారాణి, రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి,హౌసింగ్ పీడీ విజయసింగ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మహిళల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

మంత్రి సీతక్క.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** ములుగు జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్ లో గురువారం మంత్రి సీతక్క,భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, అదనపు సి ఈ ఓ సేర్ప్ పి. కాత్యా యిని దేవి, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్ లతో కలిసి ఇందిరా మహిళా శక్తి సంబరాలలో పాల్గొని వడ్డీ లేని రుణాల చెక్కులు,లోన్ భీమా, ప్రమాద చెక్కులను పంపిణీ చేసారు.

## మహిళా సంఘాలకు వడ్డీ రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే... మంత్రి సీతక్క..



మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఇందిరమ్మ కళలను నెరవేర్చడానికి పలు పథకాలను అమలు చేయడం జరుగుతుందని, మహిళా జీవితాల్లో వచ్చిన మార్పును గుర్తు చేసుకుంటూ సంబరాలు చేసుకునేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేసుకున్నామని అన్నారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళా సంఘాలకు దాదాపు 26 వేల కోట్ల రూపాయలు బ్యాంక్ లింకేజ్ రుణాలు పంపిణీ చేశామని అన్నారు.రాష్ట్రంలోని మహిళా సంఘాలకు లక్షల కోట్లు కేటాయించడంతో పాటు వడ్డీ రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనని, మహిళలు అన్ని రంగాలలో రాణించడానికి పలు సంక్షేమ ఫలాలను అమలు చేయడంతో పాటు పలు రంగాలలో రాణించడానికి ప్రత్యేక కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాల కన్నా ప్రైవేట్ రంగంలో పలు వ్యాపారంలో మహిళలు రాణించడానికి అవకాశం ఉందని, ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ ఫలాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ములుగు నియోజకవర్గంలో 9 మండల సమాఖ్యలు, 330 గ్రామ సమాఖ్యలు, 6 వేల 904 స్వయం సహాయక సంఘాలు, 69,736 స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొంటున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా కృషి చేయడానికి బ్యాంకు లింకేజీల ద్వారా 2024 25 ఆర్థిక సంవత్సరంలో 249.07 కోట్ల రూపాయల రుణాలను అందించడం జరిగిందని, 2025 26 ఆర్థిక సంవత్సరానికి గాను 618 స్వయం సహాయక సంఘాలకు 54.79 కోట్ల రుణాలను అందించడం జరిగిందని వివరించారు. బ్యాంకుల ద్వారా రుణాలు పొందిన 5109 స్వయం సహాయక సంఘాల లోని సభ్యులకు మహిళా 884.53 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలను అందించడం జరిగిందని, 5212స్వయం సహాయక సంఘాల లోని 52615 మంది సభ్యులకు 10 కోట్ల 74 లక్షల వడ్డీ లేని రుణాలను మహిళా శక్తి సంబరంలో అందించడం జరిగిందని తెలిపారు.మహిళల ఆర్థిక స్వలంబం కోసం ఇప్పటికే ఆర్టీసీ బస్సులను అందజేయడంతో పాటు లోన్ బీమా పథకం, ప్రమాద బీమా పథకం ఏర్పాట్లు, కొత్త సంఘాల ప్రారంభం, స్త్రీ నిధి రుణాలు అందజేయడం, మైక్రో ఎంటర్ప్రైజెస్, పాడి గేదెల పెంపకం, పెరటి కోళ్ల పెంపకం, పౌల్ట్రీ మదర్ యూనిట్, సంచార చేపల విక్రయ కేంద్రం, వ్యవసాయ అనుబంధ జీవనోపాధి కల్పన కోసం, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ లో ఏర్పాటు, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాట్లు తదితర కార్య క్రమాలను మహిళా సంఘాల చే నిర్వహించడం జరుగుతుందని వివరించారు. గతంలో ఎన్నడు లేని విధంగా మహిళలు అన్ని రంగాలలో ఆర్థిక అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని మంత్రి తెలిపారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ వంటి వివిధ వ్యాపారాలు చేయడం వల్ల నెలకు మహిళలకు అదనపు ఆదాయం లభిస్తుందని అన్నారు. ఆర్టిసి కు పెట్టిన అద్దె బస్సు ద్వారా నెలకు 75 వేల రూపాయల ఇస్తున్నామని అన్నారు. మహిళా సంఘాలకు అందించిన రుణాలు 99 శాతం తిరిగి చెల్లిస్తున్నామని అన్నారు. బ్యాంకులు నేడు మహిళా సంఘాలకు క్యూ కట్టి రుణాలు అందిస్తున్నారని మంత్రి తెలిపారు.మహిళా సంఘాల్లో ఉన్న సభ్యులు ప్రమాదవశాత్తు మరణిస్తే 10 లక్షల రూపాయల అందిస్తున్నామని అన్నారు. మహిళ సభ్యులు సాధారణంగా మరణిస్తే 2 లక్షల రూపాయల వరకు లోన్ బీమా అమలు అవుతుందని అన్నారు.60 సంవత్సరాల నిండిన వారిని కూడా మహిళా సంఘాలలో చేర్చాలని, 15 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళ సంఘంలో ఉండేలా చూడాలని అన్నారు. మహిళా సంఘం సామాజిక భరోసాగా పని చేయాలని అన్నారు.మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే ఆ కుటుంబం ఎదగడానికి దోర పడుతుందని ప్రతి మహిళ ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

## మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం.తెల్లం వెంకట్రావు, భద్రాచలం శాసన సభ్యులు



భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ, గత పాలకుల హయాంలో నిర్లక్ష్యం చేసిన వడ్డి లేని రుణాలను ప్రజా ప్రభుత్వంలో పునరుద్దరించామని అన్నారు. మహిళలను కోటీశ్వరులు చేయాలనే లక్ష్యంతో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని అన్నారు. మహిళల చేతిలో డబ్బులు ఉండాలని లక్ష్యంతో ఇందిరమ్మ ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు.పేద కుటుంబాలకు రాష్ట్రంలో సన్న బియ్యం రేషన్ కార్డు ద్వారా సరఫరా చేస్తున్నామని,500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు.ఆర్థికంగా అనేక కష్టాలు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. మహిళల ఆశీర్వాదం ఉంటే ప్రభుత్వం చల్లగా ఉంటుందని అన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం లక్ష రూపాయల ఆర్థిక సాయం. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధి



కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను జిల్లాలో విజయవంతంగా అమలు చేస్తున్నామని, మహిళా సంఘాల్లో ఉన్న మహిళలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన మహిళలు ఆర్థికంగా పెట్టుబడి పెట్టని పరిస్థితిలో ఉన్న మహిళలకు లక్ష రూపాయల ముందస్తు రుణాలను ముందస్తు అందజేస్తున్నామని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.ఇప్పటికే మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి కలెక్టరేట్,రామప్ప,ఐటీడీఏ, బోగత జలపాతం, జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ముందు మహిళా శక్తి క్యాంటీన్లను ఏర్పాటు చేశామని, రానున్న రోజులలో లక్నవరం, బ్లాక్ బెర్రీ పర్యటక ప్రాంతంలో ఏర్పాటు చేస్తామని అన్నారు. జిల్లాలోని మహిళా సంఘాల మహిళలకు ఇప్పటివరకు 300 కోట్ల రూపాయల రుణాలను మంజూరు చేయగా, 10 కోట్ల రూపాయల వడ్డీ రుణాలను వారి ఖాతాలోని జమ చేయడం జరిగిందని వివరించారు. రానున్న రోజులలో పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతున్న ములుగు జిల్లాలో మహిళలు అన్ని రంగాలలో ఆర్థికంగా ఎదగడానికి వినూత్న కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు.అనంతరం ఇందిరా మహిళా శక్తి సంఘసభ్యులకు వడ్డీ లేని రుణాల చెక్కులు, లోన్ భీమా, ప్రమాద చెక్కులను పంపిణీ చేసారు.మైనార్టీ శాఖ ఆధ్వర్యంలో 4 గురికి కుట్టు మిషన్లను మంత్రి సీతక్క అందచేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, సంబంధిత అధికారులు, మండల సమాఖ్య సభ్యులు, ఏ.పి.ఎం.లు, మహిళలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# తపాలా సేవల్లో ఐటి 2.0

ప్రజలకు మెరుగైన సేవలు అందించటమే తపాలా శాఖ లక్ష్యం
కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు మరింత చేరువ చేసే మార్గం
దిశగా ప్రయత్నంనే 2.0

**ప్రభాతవార్త ఏటూరు నాగారం :** ఈ నెల 22 నుంచి ములుగు జిల్లా లో అన్ని తపాలా కార్యాలయాల్లో 2.0 సాంకేతికతను అందుబాటులోకి తెనున్నట్టు ములుగు పోస్టల్ ఇన్స్పెక్టర్ దయానంద్ తెలియజేశారని తపాల శాఖ అధికారులు గురువారం తెలిపారు .ములుగు జిల్లా లోని 6 సబ్ ఆఫీసుల్లో , 85 బ్రాంచ్ పోస్ట్ ఆఫీసిల్లో, ఈ కొత్త సాంకేతికను 22 నుండి అమలు చెయ్యమున్నామని తెలిపినట్లు పేర్కొన్నారు. జులై 18, 19 తేదీల్లో తయారీ పనులు కొనసాగుతాయి అని, జులై 21 వరకు లావాదేవీలు జరగవు అని ఈ సందర్భంగా తెలియచేసారని ,2.0 సాంకేతికత అందుబాటులోకి వచ్చిన తర్వాత ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందుబాటులోకి వస్తాయని తెలియచేసి నట్లు వారు తెలిపారు






# గ్రూప్స్, ఆర్ఆర్బి, ఎస్ ఎస్ సి, బ్యాంకింగ్ పరీక్షకు ఉచిత శిక్షణ

.ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,

గ్రూప్స్(1,2,3,4)ఆర్ఆర్బి, ఎస్ ఎస్ సి,బ్యాంకింగ్ రిక్రూట్మెంట్లకు ఫౌండేషన్ కోర్సు కోసం 150 రోజుల పాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్న స్టడీ సర్కిల్ ఇన్చార్జి డైరెక్టర్ ఎస్.లక్ష్మణ్ ఒక ప్రకటనలో తెలిపారు.అర్హత గల అభ్యర్థులు www.tgbcstudycircle.cgg.gov.in ఆన్ లైన్ ద్వారా ఈనెల ఆగస్టు 11వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అయితే తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతంలో లక్షరూపాయలకు మించకూడదని అలాగే పట్టణ ప్రాంతంలో రెండు లక్షల రూపాయల వరకు మించకూడదని ఆయన పేర్కొన్నారు.ఎంపిక విధానం డిగ్రీ పరీక్షలో అత్యధిక మార్కుల ఆధారంగా అలాగే రిజర్వేషన్ నియమం ప్రకారం ఉంటుందని స్పష్టం చేశారు. ఎంపికైన అభ్యర్థులకు నెలకు వెయ్యి రూపాయల చొప్పున ఐదు నెలల పాటు స్టైఫండ్ మంజూరు చేస్తారని మరిన్ని వివరాలకు 0870 2571192, 0402407118 నెంబరును సంప్రదించాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి కోరారు.

# ఇందిరమ్మ ఇళ్లకు ఉచిత ఇసుక

జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్.



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాతవార్త,** జిల్లాలోని ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు చేపట్టే లబ్దిదారులు ఉచిత ఇసుక కోసం సంబంధిత పంచాయతీ సెక్రటరీల ద్వారా ఎంపిడిఓ కార్యాలయంలో బుక్ చేసుకోవాలని, ఒక ఇంటి నిర్మాణం కోసం 25 క్యూబిక్ మీటర్ల ఇసుకను ఉచితంగా పొంద వచ్చని కలెక్టర్ తెలిపారు.ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు చేపట్టే లబ్దిదారులకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఇసుక తోలకాలకు సంబంధించి కొంత మంది ట్రాక్టర్ల యజమానులు రిజిస్ట్రేషన్ ను చేసుకున్నారని,వాళ్ల ద్వారా లేదా స్వంత ట్రాక్టర్ ద్వారా ఇసుక తొలకాలు జరపాల్సి ఉంటుందని తెలిపారు. ఇతర వ్యక్తుల ట్రాక్టర్లలో ఇసుకను తరలిస్తే వాహనాన్ని సీజ్ చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు.

# విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి



**ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):** విద్యార్థులు పరిసరాల పరిశుభ్రత తో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని వెంకటాపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్ అన్నారు. గురువారం మండలంలోని జవహర్ నగర్ లో గల మోడల్ స్కూల్ ను సందర్శించారు. పాఠశాల పరిసరాలు, హాస్టల్లోని వసతులు, వంట సరుకులను పరిశీలించారు. అనంతరం ఆయన విద్యార్థులతో మాట్లాడారు.. పరిసరాల పరిశుభ్రత తో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తే వ్యాధులు దరిచేరవని సూచించారు. వర్షాకాలంలో దోమల ఉధృతి ఎక్కువగా ఉంటుంది కాబట్టి దోమ కాటుకు గురవకుండా దోమతెరలను వాడాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్ ఎల్ హెచ్ పి డా.సంఘమిత్ర, పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణ, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



# విజన్ పాఠశాల విద్యార్థులకు సన్మానం



**వెంకటాపురం ప్రభాతవార్త:**
వెంకటాపురం మండల కేంద్రంలోని ప్రముఖ విద్యాలయం విజన్ పబ్లిక్ స్కూల్ ఆవరణలో గడచిన సంవత్సరాలలో నవోదయ, బాసర త్రిబుల్ ఐటీ, సీఏ, వంటి కోర్సులలో ఎంపికైన విద్యార్థులను వారి తల్లిదండ్రుల్ని స్కూల్ వారి ఆధ్వర్యంలో వెంకటాపురం ఎస్ఐ కే తిరుపతిరావు చేతుల మీదుగా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రకాలుగా విద్యను ఇష్టపడి చదవాలని ఉన్నత స్థాయికి ఎదగాలని మారకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఎటువంటి చెడు అలవాట్లు లేకుండా చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు ఎక్కడైనా చెడు కనపడితే పోలీసు వారికి కానీ, ఉపాధ్యాయులకు కానీ, తల్లిదండ్రులకు కానీ, తెలియజేయాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గత సంవత్సరం నవోదయ ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు వేముల సాహుల్ సాయి , పొన్నాడ నిహాల్ సత్య గణపతి, కందుకూరి జాహ్నావి, తుమ్మ వినీల, బాసర త్రిబుల్ ఐటీ లో స్థానం సాధించిన తవ్వ రోహిత్, చితమట లక్ష్మీ ప్రసన్న, గుడిమెట్ల లిఖిత, వీరితోపాటు విజన్ పబ్లిక్ స్కూల్లో పూర్వం విద్యనభ్యసించి సీఏ సాధించిన బచ్చు రాహుల్ గౌతమ్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విజన్ పబ్లిక్ స్కూల్ అధ్యాపక బృందం, ఎస్సైకే తిరుపతిరావుని ఘనంగా సన్మానించారు. తదనంతరం స్కూల్ యాజమాన్యం కరస్పాండెంట్ బాహుబలి ఇంద్రుని వెంకట రామారావు మాట్లాడుతూ మా పూర్వ విద్యార్థి అయిన బచ్చు రాహుల్ గౌతమ్ సి ఏ మొదట విడతలోని అన్ని సబ్జెక్టులో ఉత్తీర్ణత సాధించడం చిన్న వయసులోనే చార్టెడ్ అకౌంటెంట్ కోర్స్ పూర్తి చేయడం చాలా సంతోషంగా ఉందని ప్రతి సంవత్సరం మా పాఠశాల విద్యార్థులు నవోదయకు మరియు బాసర త్రిబుల్ ఐటీ కి సెలెక్ట్ అవడం గర్వకారణంగా ఉందని కొనియాడారు అనంతరం స్కూలు కరస్పాండెంట్ బాహుబలి ఇంద్రుని వెంకటరామారావుని అధ్యాపక బృందం మరియు విద్యార్థుల తల్లిదండ్రులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఇన్చార్జ్ అక్కిన బుచ్చిబాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధమారాణి, నాగమణి సుమలత మరియు తల్లిదండ్రులు బచ్చు రవి చందర్, బచ్చు పూర్ణ చందర్, తుమ్మ సర్వేశ్ , సిహెచ్ చంద్రశేఖర్, పొన్నాడ శంకర్ పాఠశాల ఉపాధ్యాయులు, పాత్రికేయ మిత్రులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

కాంగ్రెస్ కార్యకర్తల కమిషన్ల కొరకే ఐరన్ బ్రిడ్జి నిర్మాణం ,
లక్షల రూపాయలు నీటి పాలు
మేడారం జాతర వరకు రవాణా సౌకర్యం మెరుగు పర్చాలి
బి ఆర్ ఎస్ డిమాండ్



**ప్రభాతవార్త ఏటూర్ నాగారం జులై 17:** ఏటూర్ నాగారంమండలంలోని దొడ్ల కొండాయి మల్యాల గ్రామాల మధ్య జంపన్న వాగు పై నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ డిమాండ్ చేసింది బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు దొడ్ల కొండాయి గ్రామాల మధ్య జంపన్న వాగు పై నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులను గురువారం సందర్శించారు ఈ సందర్భంగా బి ఆర్ఎస్,మండల పార్టీ అధ్యక్షులు గడదాసుసునీల్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ కార్యకర్తల కమిషన్ల కొరకే ఐరన్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టి లక్షల రూపాయల నీటి పాలు చేశారని ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు .బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేసి 18 నెలలు కావస్తున్న పనుల్లో పురోగతి లేదని నత్త నడకన పనులు కొన సాగుతున్నాయని అన్నారు .గతంలో బ్రిడ్జి నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడం వల్లనే పిల్లర్లు కుంగి పోయి బ్రిడ్జి కూలిపోవడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు గత బ్రిడ్జినిర్మాణ సమయంలో ఈనాటి మంత్రి సీతక్క ఎమ్మెల్యేగా కొనసాగరాని అయినా నిర్మాణ పనులపై దృష్టి సారించలేదని, కనీసం ఇప్పుడైనా మంత్రి సీతక్క దృష్టి సారించి నిర్మాణ పనులను వేగవంతం గా, మరియు నాణ్యత ప్రమాణాలతో జరిగే విధంగా చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. వర్షాకాలం వచ్చిందంటే చాలు అధికారులు హడావుడి చేయడం తప్ప తర్వాత రవాణా సౌకర్యంపై దృష్టి సారించకపోవడంతో మల్యాల కొండాయి ఐలాపూర్ గ్రామాల ప్రజల బాధలు వర్ణనాహితం అని అన్నారు,2026జనవరిలో జరిగే మేడారం మహా జాతర వరకు శాశ్వతంగా. నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రజలకు భక్తులకు మెరుగైన రవాణా సౌకర్యాన్ని కల్పించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో సీనియర్ నాయకులు తుమ్మ. మల్లారెడ్డి, తాడూరి.రఘు,కుమ్మరి చంద్రబాబు,కాళ్ళ.రామకృష్ణ, గండే పల్లినర్సయ్య ,మందపల్లి చంద్రం షాపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు మాదరి రాంబాబు ,శ్రీనివాస్ రెడ్డి ,వావిలాల ముత్తయ్య ,చిప్ప నాగరాజు, పర్వతాల ఎల్లయ్య ,బాసాని శేఖర్ ,వావిలాల కిషోర్, బాస శరత్ ,కట్కూరి రాఖి వావిలాల నర్సింగరావు మందపల్లి సాగర్ కావేరి అంజన్ రావు మరియు కొండాయి మల్యాల దొడ్ల గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# ఇదేం....నిర్లక్షమో..?



కార్యరూపం దాల్చని ప్రతిపాదనలు,
సమీక్షలకె సరిపోజతున్నసమ యం ,
దేవాదాయ కమీషనర్ సైతం ప్రతిపాదనల్లేక అసంతృప్తి ,
పూజారులు ముందుగానే తేదీ లు ప్రకటించినా అదికారుల్లో నిర్లక్షం,
నాణ్యతలేని పనులతో కోట్లనిధులు దుబారా,



**మేడారం ప్రభాతవార్త (జూలై 17)** మహజాతర పనులు ముందు సాగేదెన్నడు? ప్రశ్నిస్తున్నారు. కోట్లాదిమంది భక్తులు నిర్లక్షపునీడలో మహ జాతర అనేచందంగా అధికారులు వ్యవహసిస్తున్నారు. ఇప్పటికి నిర్వహించిన రెండుదపాల సమీక్షలలో కూడ అధికారలను శాశ్వత పనులు చేపట్టెందు కోసం ప్రతిపాదనలు ఏవి? సమీక్షకు తెచ్చారా? అని మంత్రి, దేవాయ కమీషనర్ ప్రశ్నిస్తె అధికారులు ఒకరిమొకం ఒకరుచూసుకుని నీళ్లునమిలారు. దీన్నిబట్టి చూస్తె ప్రతిపాదనలు చేతుల్లోకి రాలేదని తెలుస్తుందన్నారు ఒకదపాగా మేడారాన్నికలెక్టర్ దివాకర్ టి ఎస్ సందర్శించి పరశీలించారు, చేపట్టెపనులపై అదికారులకు సూచనలిచ్చారు నెలదాటుతుంది. మంత్రిసీతక్క కూడ పనులను వేగిరంచేయాలె నిర్లక్షాన్ని వీడమని సూచించారు. తాగునీరు, పారిశుద్యం, కరెంట్ నిరంతర సరఫరా ఉండాలెను, క్యూలైను పనులు తొందరగా పూర్తిచేయాలని ఆదేశించారు, ఇంకా అసంపూర్తిగానే ఉన్నాయి. పనులు కదిలినట్లుగా ఏమికనిస్తలేదు. ..అంతర్గతరోడ్లు గుంతల మయం ,,!!మేడారంలోని అంతర్గతరోడ్లు గుంతలమయం అవు తున్నాయి, ఈరోడ్లను పట్టించుకున్న నాదుడేకరువయ్యాడనె ఆరోపనలు వస్తున్నాయి.ఐటిడి ఏ క్యాంపు కార్యాలయం అవతల పాడైగుంతలు పడ్డాయి. కొత్తూరులో నార్లాపురం చెక్ పోస్టు ఇవతల పర్లాంగు దూరం గుంతలు పడ్డాయి జాతరరేపో, మాపో ఉన్నప్పుడు రోడ్లను అధికారులు గుంతలను పూడ్చుడం బిల్లులుదొబ్బుడం పరిపాటీగా మారింది. ఇవేమికాదుగాని పనుల గురించి ఏప్పుడు చేయాలో మకు చెబుతేనే తెలుస్తుందా? మా కుతెలియదా? అంటున్నారు. అదికారేల్లో ఏమాత్రం అలజడి లేకపోవడం తెలుస్తుంది, ..ప్రతిపాదనలు గాలిలికేనా?,, మేడారం మహజాతర లో చేపట్టె పనుల ప్రతిపాదనలు గాలికె అనెచందంగా అధికారులు ఉన్నారురు ఇంకామిగిలింది 5 నెలలే అనెవిదంగా ఉంది చేపట్టేవి శాశ్వతపనులైనందుకోసం సీతక్క క్షణం తీరిక లేకుండా ఆహర్నిశలు పనులు చేపిస్తున్నారు. రెండు,మూడురోజుల్లో మళ్లీమహాజాతరపై సమీక్షం ఉంటుందంటున్నారు. ఐటిడి ఏ అధికారులైతె మేడారంవైపున కన్నెత్తి చూసిన దాకలాల్లేవని ఆరోపనలు వస్తున్నాయి. ఏశాఖ అధికారులు కూడమేడారం వైపున చూసిన దాఖలాలు లేవంటున్నారు. గతంలో వలెనే జాతర ఇంకా 10 రోజులు ఉందనగా అధికారులు హవా,ఉడిచేసి తూ ,తు మంత్రంగా పనులు చేసుచేతులు దులిపారు, ఈసారికూడ కొట్లాదిరూపాయలతో చేపట్టెపనులు కూడ అధెవిధంగా చూడటం ఏమాత్రం బాగాలేదంటున్నారు. నిర్లక్షపు నిడను అధికారులు వీడకుంటె వేటుపడెవిధంగా ఉందంటున్నారు.

# ఏటూర్‌నాగారం వార్త

## పలువురి కుటుంబాలను పరామర్శ, ఆర్థిక సాయం




**ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):** మండలంలోని పలు గ్రామాల్లో గురువారం బారాస ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు సుడిగాలి పర్యటన చేసి పలువురిని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. మండల కేంద్రానికి చెందిన పీఏసీఎస్ చైర్మన్ కాసర్ల కుమార్ భార్య అనారోగ్యంతో బాధపడుతుంటే వారిని పరామర్శించి మనోధైర్యం కల్పించారు. అనంతరం గుర్రం వెంకటస్వామి కోడలు ప్రవళిక మరణించగా వారి కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సాయం అందించారు. అనంతరం రామంజా పూర్ గ్రామంలో మండల మాజీ ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య తల్లి సంవత్సరిక కార్యక్రమానికి హాజరై చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వెల్తుర్లపల్లి గ్రామానికి చెందిన మలిదశ ఉద్యమ కారుడు గన్నెబోయిన రాజు కొన్ని రోజుల క్రితం మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు లింగాల రమణా రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ కుమార్, జిల్లా సీనియర్ నాయ కులు జంపన్న, అల్మియా మాజీ సర్పంచ్ యాదగిరి, జగన్ మోహన్ రావు, మాజీ ఎంపీటీసీ వీరమల్లు, సీనియర్ నాయకులు భద్రయ్య, సంపత్, గ్రామ కమిటీ అధ్యక్షులు శంకర్, భద్రయ్య, సోషల్ మీడియా వారియర్స్ దేవేందర్,కార్మిక శాఖమండలఅధ్యక్షులు మహేందర్ పాల్గొన్నారు.

# పెన్షన్ ల పెంపు పోరాటాన్ని ఉదృతం చేస్తాం..

వికలాంగుల జిల్లా సదస్సుకు ఈనెల 23న మంద కృష్ణ మాదిగ



**ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):** మండల కేంద్రంలో గురువారం వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు కొడారి సాంబయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ములుగు జిల్లా ఇంచార్జ్ చాతాళ్ళ రమేష్, ఎంఎస్పీ రాష్ట్ర నాయకులు తడుగుల విజయ్ హాజరై మాట్లాడుతూ.. ఎన్నికల హామీ ప్రకారం వికలాంగుల పెన్షన్ రూ.6000, ఇతర ఆసరా పెన్షన్లు రూ.4000, తీవ్ర వైకల్యం గల వికలాంగులకు రూ.15000 లు వెంటనే ఇవ్వాలని, హామీ ఇచ్చిన తేది నుండి బకాయిలతో సహా చెల్లించాలని, ఎఐసిసి ఎన్నికల హామీ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలలో వికలాంగులకు వెంటనే రాజకీయ రిజర్వేషన్ ప్రకటిస్తూ చట్ట సవరణ ఆర్డినెన్స్ ఆదేశాలు జారీ చేయాలని, ఎన్నికల హామి ప్రకారం అన్ని ప్రభుత్వ శాఖలలో మరియు సంస్థలలో చట్ట ప్రకారం క్యాడర్ ప్రకారం 4 శాతం ఉద్యోగాల భర్తీ చేయాలని, వికలాంగుల రోస్టర్ సంఖ్యను 10లోపు సవరించాలని, ఎస్ఆర్డి జీవో ను తక్షణమే ఇవ్వాలని, డ్రెస్ కోడ్ ఉద్యోగాలలో 4శాతం రిజర్వేషన్ కల్పించాలని, క్యారీ ఫార్వాడ్ చేసి ఉద్యోగాలను బర్తిచేయాలని, ఎన్నికల హామీ ప్రకారం వికలాంగుల హక్కుల చట్టం 2016 సమర్థవంతంగా అమలుకై వెంటనే స్వతంత్ర కమిషన్, రాష్ట్ర సలహా సంఘం, జిల్లా కమిటీలను వెంటనే నియమించాలని,ఎన్నికల హామి ప్రకారం అన్ని రకాల ఆర్టీసీ బస్సులలో ఉచిత రవాణ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు మడిపల్లి శ్యాం బాబు, విహెచ్పిఎస్ లక్ష్మణ్ స్వామి, సదానందం, సతీష్, సుజాత, స్వరూప, మమత, సరిత, రవి, సుజాత, లక్ష్మీ, సరోజన, యశోద పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి



*బచ్చన్నపేట, జూలై 17 ప్రభాతవార్త :*

విద్యుత్ సమస్యల పరిష్కరించడంలో అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే వినియోగదారుల ఫోరం దృష్టికి తీసుకురావాలని సిజిఆర్ఎఫ్ చైర్మన్ వేణుగోపాలచారి అన్నారు. బచ్చన్నపేట సబ్‌స్టేషన్ ఆవరణలో గురువారం విద్యుత్ వినియోగదారుల పరిష్కారవేదికను ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ విద్యుత్ పంపిణీలో ఎదురయ్యే సేవాలోపాలను సత్వరమే పరిష్కరించి వినియోగదారుల సమస్యల పరిష్కారానికి వేదికను ఏర్పాటు చేశామన్నారు. పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఓవర్ లోడ్ సమస్యకు ప్రాధాన్యంఇవ్వాలని, సమస్యలు లేకుండా చూడాలని, సర్వీసులను క్రమబద్దీకరించాలని, అవసరమైన చోట స్తంభాలు వేసి కొత్త మీటర్లు ఇవ్వాలన్నారు. విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక విద్యుత్ సమస్యల పరిష్కార వేదికలో (జనగామ1 2, జనగామ రూరల్, పెంబర్తి, బచ్చన్నపేట మరియు పడమటి కేశపూర్ సెక్షన్స్ ) పరిధిలో మొత్తం 8 కంప్లైంట్స్ రిజిస్టర్ అయ్యాయి. బచ్చన్నపేట సెక్షన్ 4, పడమటి కేశపూర్ 2, జనగామ రూరల్ 1, లింగాల ఘన్పూర్ 1 నమోదు అయ్యాయి. ఈ కార్యక్రమంలో సిజిఆర్ఎఫ్ చైర్మన్ ఎన్‌వి వేణుగోపాలచారి, మెంబర్ టెక్నికల్ రమేష్, మెంబర్ ఫైనాన్స్ దేవేందర్, ఇండిపెండెంట్ నెంబర్ రామారావు, సూపరింటెండెంట్ ఇంజనీర్ వేణుమాధవ్, డివిజనల్ ఇంజనీర్ లక్ష్మీనారాయణ రెడ్డి, డివిజనల్ ఇంజనీర్ టెక్నికల్ గణేష్, ఎస్ఏఓ జయరాజ్, ఏడిఈ వేణుగోపాల్, ఏఏఓ, ఏఈలు, సబ్ జూనియర్లు, జేఏఓలు, సిబ్బంది, వినియోగదారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు పేదలకు గౌరవ సూచకం



*బచ్చన్నపేట, జూలై 17 ప్రభాతవార్త :*

అర్హులకు నిరుపేదలకు మధ్యతరగతి కుటుంబాలకు గౌరవ సూచకమని ఇందిరమ్మ చేసుకోవాలని ఎంపీడీవో మల్లికార్జున్ సూచించారు. మండల పరిధి 26 గ్రామాలలోనూ మ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కి చెందిన 188కి గాను 145ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ మంజూరు పత్రాలను గురువారం లబ్ధిదారులకు అందజేశారు. హాజరు గాని లబ్ధిదారుల ఇళ్ల పత్రాలు పంచాయతీ కార్యదర్శులకు అందజేయాలని సూచించారు. రిజెక్ట్ అయిన మరికొన్ని త్వరలో అందజేస్తామన్నారు. ఎంపీడీవో లబ్ధిదారులకు వెంటనే బ్యాంకు ఎకౌంట్, ఆధార్, రేషన్ కార్డు జిరాక్సులు సంబంధిత పంచాయతీ కార్యదర్శి కి వెంటనే అందించాలని సూచనలు చేశారు. ఇంటి నిర్మాణం 50 నుండి 60 గజాలలోపు స్థలం ఉండాలని, ఎక్కువ పెంచినచో బిల్లులు ఇవ్వబోమన్నారు. లబ్ధిదారులు తమ ఇంటి నిర్మాణాలపై ఎప్పటికప్పుడు అధికారులకు తెలియజేయాలన్నారు. ఆర్థిక స్థోమత లేని నిరుపేదలకు మహిళా సంఘాల ద్వారా ఆర్థిక సహాయం అందించటంతో పాటు తహసీల్దార్, ఎంపీడీవోల ద్వారా ఇసుక కూపన్ అందజేస్తామన్నారు. నిర్మాణ స్థాయిని బట్టి రశీద్ ఇచ్చిన రోజే లబ్ధిదారులు ఇసుక తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమం అనంతరం లబ్ధిదారులు మాజీ సీఎం కేసీఆర్, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి చిత్రపటానికి పెద్ద ఎత్తున లబ్ధిదారులు క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్ , బీఆర్ఎస్ జిల్లా మండల నాయకులు రమణారెడ్డి, చంద్రారెడ్డి, మాజీ ఎంపీపీ నాగజ్యోతి కృష్ణంరాజు, మాజీ సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు గంగం సతీష్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరమ్ అధ్యక్షులు దూడల కనకయ్య గౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్లు, గ్రామాల అధ్యక్షులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

## చెరువులు నింపకపోతే ధర్నాలుచేస్తాం

*బచ్చన్నపేట, జూలై 17 ప్రభాతవార్త :*

మండలంలో ఉన్న అన్ని దేవవాదుల ద్వారా గోదావరి జలాలతో చెరువులు, కుంటలు నాలుగు రోజులలో నింపకపోతే బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, బిఆర్ఎస్ మండల శ్రేణుల ఆధ్వర్యంలో రైతుల ప్రక్షాన ధర్నాలు చేస్తామని సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు గంగం సతీష్‌రెడ్డి హెచ్చరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులపై కక్షతో నీళ్లను విడుదల చేయక ఇబ్బందులకు గురి చేస్తుందని, గతంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చెరువులు ,కుంటలు నిండి వ్యవసాయం సస్యశ్యామలంగా ఉందని, ఈ ప్రభుత్వంలో వర్షాలు లేక చెరువులు నింపక నీటి ఎద్దడి ఏర్పడిందని అన్నారు. ఈ కరువుకు రైతులు మళ్లీ వలస వెళ్లే పరిస్థితి ఏర్పడిందని, నాలుగు రోజులలో చెరువులు కుంటలు నింపకపోతే రోడ్డుపై ధర్నాలు చేస్తామని హెచ్చరించారు.

## నీరు విడుదల చేసి రైతులను ఆదుకోవాలి



*రఘునాథపల్లి, జూలై 17 ప్రభాతవార్త :*

మండల కేంద్రంలో నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎంపీపీ ఎర్రోళ్ల కుమార్ గౌడ్, మండల కో ఆర్డినేటర్ మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ ముసిపట్ల విజయ్ ఆధ్వర్యంలో స్థానిక మండల రెవెన్యూ అధికారులకు నీరువిడుదల చేసి రైతులను ఆదుకోవాలని మెమోరాండం అందించారు. అశ్వారావు పల్లి రిజర్వాయర్ మెయిన్ కెనాల్ నుండి నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని, గతనెల నుండి వర్షాలు కురుస్తాయని నాటు పోసుకొని దున్నకానికి నీరు లేకవడంతో రైతులు చాలాఇబ్బంది పడుతున్నారనీ, రైతులకు సకాలంలో నీటిని విడుదల చేసి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పెండ్లి మల్లారెడ్డి, కొర్ర రాజేందర్ నాయక్, బొల్లపల్లి శ్రీనివాస్, ముప్పిడి సాంబ, గౌస్, బాలినే పరుష రాములు, శ్రీనివాస్, నర్సింగరావు సుమన్, రవి తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి పర్యావరణం పరిరక్షించాలి

*రఘునాథపల్లి, జూలై 17 ప్రభాతవార్త :*



మొక్కలునాటి పర్యావరణం పరిరక్షించాలని ఏఎన్ఎం యశోద అన్నారు. మండలంలోని వెల్ది గ్రామంలో వనమహోత్సవంలో భాగంగా సబ్‌సెంటర్‌లో మొక్కలు నాటారు. ఈ ఉత్సవంలో పంచాయతీ కార్యదర్శి కవిత, సెకండ్ ఏఎన్ఎం కల్పన, ఆశ వర్కర్లు రాజకుమారి, సరస్వతి, అనిత మాధవి, గంగ పాల్గొన్నారు.

## విద్యార్థులు ఇష్టంతో చదువుకోవాలి

*నర్మెట, జూలై 17 ప్రభాతవార్త :*



విద్యార్థులు చెడు అలవాట్లకు దరంగా ఉంటూ ఇష్టంతో చదువుకొని ఉన్నత శిఖరాలు చేరుకోవాలని వాసవి క్లబ్ లింగాలగణపురం లయన్స్‌క్లబ్ జనగామ అధ్యక్షుడు గురిశాల శివరామకృష్ణ అన్నారు. మల్కాపేట్ పాఠశాల విద్యార్థులకు గురువారం నోటు పుస్తకాలు అందజేసిన ఆయన మాట్లాడారు. విద్యార్థులు ఇష్టంతో చదివినప్పుడే ఉన్నత విద్యతోనే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని, చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ తల్లిదండ్రులకు మంచిపేరు తేవాలని తెలిపారు. అనంతరం హెచ్ఎం గంగరాజు కేశవరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన ఉచిత విద్యతోపాటుగా భోజనం, దుస్తులు, షూస్, పుస్తకాలు అందిస్తున్నామని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి దేవనూరు వెంకటేశ్వర్లు, నాగమల్ల సంతోష్ కుమార్, ఉపాధ్యాయులు, కేశవపట్నం మధుసూదన్, కాసోజు ఆంజనేయులు, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## రైతులను ఆదుకోవాలి

*నర్మెట, జూలై 17 ప్రభాతవార్త :*



వర్షాభావ పరిస్థితులతో నష్టపోతున్న రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బోట్ల శేఖర్ అన్నారు. తహసీల్దార్ ఎండి మొహసీన్ ముస్తాబాకు గురువారం వినతిపత్రం అందజేసిన ఆయన మాట్లాడారు. వర్షాకాలం ప్రారంభమై రెండు నెలలు కావస్తున్న ఆశించిన రీతిలో వర్షాలు కురువక రైతులు తీవ్ర నష్టాలను చవిచూశారని, కొద్దో గొప్ప వేసిన పంటలు ఎండిపోతున్నాయన్నారు. పశువులకు మేత దొరకని పరిస్థితులు ఏర్పడ్డాయని పోసిన వరినారు సైతం ఎండిపోతున్నాయని తెలిపారు. చెరువుకుంటలను నింపక రైతులను ప్రభుత్వం మోసం చేసిందని, రైతులు అప్పుల ఊబిలో కోరుకోక ముందే వారిని పరిహారం అందించి ఆదుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి ప్రజ్ఞాపురం నరసింహులు, రాజారామ్, కుమార్, రమేష్, కొండ అంజయ్య, రాజు, సుధాకర్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యుత్ పరికరాలు వినియోగించాలి



*నర్మెట, జూలై 17 ప్రభాతవార్త :*

రైతులు తమ వ్యవసాయ బావులవద్ద గృహ విద్యుత్ వినియోగదారులు తమ ఇళ్లల్లో నాణ్యమైన విద్యుత్ పరికరాలను వినియోగించే ప్రమాదాలను అరికట్టాలని డిఈ లక్ష్మీనారాయణ కోరారు. హనుమంతపూర్ సబ్‌స్టేషన్ పరిధిలో వ్యవసాయ విద్యుత్ సరఫరాలో సమస్యల పరిష్కారం కోసం గురువారం అదనపు పీటీఆర్‌ను ఏర్పాటు చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. వర్షాకాలంలో ట్రాన్స్ఫార్మర్ వద్ద పనిచేయరాదని, సమస్యలు తలెత్తినప్పుడు సిబ్బందికి దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఏడీఈ అనిల్ కుమార్, ఏఈ సుధాకర్, టిఆర్ఈ ఏఈ కుమార్, సీనియర్ లైన్‌ఇన్స్పెక్టర్ రాజయ్య, లైన్ ఇన్స్పెక్టర్ బాలు, లైన్మెన్లు రాజేందర్, హేమంత్, శ్రీకాంత్, కిషన్, కాంట్రాక్టర్ ఎబిలైజర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు దుస్తులు అందచేత



*చిల్పూర్, జూలై 17 ప్రభాతవార్త :*

చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి గ్రామంలో ని ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా చైర్మన్, హైదరాబాద్ హైకోర్టు అడ్వకేట్ విష్ణు ఐఏఎస్ అకాడెమీ డైరెక్టర్ పొగాకుల విష్ణు వర్ధన్‌గౌడ్ గురువారం విద్యార్థులకు క్రీడా దుస్తులు, స్కూల్ బ్యాగులు, గొడుగులు పంపిణీ చేశారు. పాఠశాలకు మూడు కంప్యూటర్ లు అందచేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించి తమ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మండల ఎంఈవో సంపత్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లి తండ్రులు, గ్రామ పెద్దలు కరుణాకర్ రెడ్డి, పూలబోయిన నరేష్, మోతే ఉపేందర్, చిరంజీవి, పిట్టల రాకేష్ విద్యార్థుల తదితరులు పాల్గొన్నారు.

## టీజీవీబీ బ్యాంకు సేవలు సద్వినియోగం చేసుకోవాలి



*బచ్చన్నపేట, జూలై 17 ప్రభాతవార్త :*

ప్రజలు బ్యాంకు సేవలపై అవగాహన కలిగి ఉండాలని గ్రామీణ ప్రాంతంలో బ్యాంకు సేవలు విస్తరించాలని వీఎస్ఆర్ నగర్ లోనే బ్యాంకు సేవలు అందిస్తున్నామని టిజీవీబీ బచ్చన్నపేట మేనేజర్ గురుప్రీత్ సింగ్ సూచించారు. గురువారం వివిఎస్ఆర్ నగర్ గ్రామంలో బ్యాంకు మిత్ర కోనేటి వాణిశ్రీ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామస్తులకు బ్యాంకు సేవలు చేరువ చేయడానికి గ్రామంలో బ్యాంకు మిత్రను ఏర్పాటు చేశామన్నారు. బ్యాంకులో తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించాలన్నారు. బీమా సౌకర్యంను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామంలోనే డబ్బులు జమ, డ్రా, రుణాలు చెల్లించే అవకాశం కల్పించామన్నారు. గ్రామస్తులు బ్యాంకు సేవలను వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోనేటి స్వామి, గ్రామస్తులు సత్యనారాయణ మోతే రాజు నాగరాజు నరేశ్, లలిత మోనిక స్వర్ణ అక్షిత , లక్ష్మీ, మహిళా సంఘాల పాల్గొన్నారు.

# స్వచ్ఛ సర్వేక్షన్ 2024 లో గ్రేటర్ కు జాతీయ స్థాయిలో 22 వ ర్యాంకు

స్వచ్ఛ సర్వేక్షన్ 310 లక్షల జనాభా కేటగిరి లో

రాష్ట్ర స్థాయి లో నగరానికి అగ్రస్థానం....

తొలిసారి జీ ఎఫ్ సి లో స్టార్ రేటింగ్ పొందిన జీ డబ్ల్యు ఎం సి...

ఉత్తమ ర్యాంకులు దక్కడం పట్ల హర్షం వ్యక్తం చేసిన మేయర్....

**కమిషనర్ వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త** స్వచ్ఛ సర్వేక్షన్ 2024 లో వరంగల్ మహా నగర పాలక సంస్థ జాతీయ స్థాయి లో 22 వ, రాష్ట్ర స్థాయి లో 3 10 లక్షల జనాభా కేటగిరి లో వరంగల్ మహా నగరానికి అగ్రస్థానం దక్కింది. రాష్ట్ర స్థాయిలో సమగ్రంగా 4వ స్థానం సాధించింది. స్వచ్ఛ సర్వేక్షన్ లో మొదటి సారిగా మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ (ల్నీబీగీతి) ప్రవేశపెట్టిన గార్బేజ్ ఫ్రీ సిటీ (జీ ఎఫ్ సి) గుర్తింపు అంశం లో ప్రవేశపెట్టిన తొలిసారే నగరానికి స్టార్ రేటింగ్ దక్కడం పట్ల గ్రేటర్ నగరవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఓపెన్ డెఫికేషన్ ఫ్రీ( వీడీనీ)+,+ సిటీ గా నగరం గత 6 సం.లుగా గుర్తింపు పొందుతూ అదే ఒరవడిని నిరంతరం గా కొనసాగిస్తూ స్థిరమైన పారిశుధ్య నిర్వహణకు నిదర్శనం గా నిలుస్తూ ఈ సారి కూడా అట్టి ఘనతను గ్రేటర్ దక్కించుకుంది. ఈ విజయాల వెనుక ప్రజల భాగస్వామ్యం, శాస్త్రీయ వ్యర్థ నిర్వహణ, తో పాటు పారదర్శక పాలన ఉన్నాయి. ప్రతి ఇంటి నుండి తడి, పొడి వ్యర్థాలను వేరుగా సేకరించడం, ఇంటి వద్ద కంపోస్టింగ్ తయారీ, రెండు డబ్బాల వినియోగంపై దృష్టి పెట్టి అవగాహన కల్పించడం ద్వారా ఈ ఫలితాలు సాధ్య మయ్యాయి. సానిటేషన్ కార్మికులకు శిక్షణ, పర్యవేక్షణ వ్యవస్థలు, ఐఈసీ ప్రచారాల ద్వారా శుభ్రత ఉద్యమంగా మారింది. జిడబ్ల్యుఎంసీ తన కృషితో వరంగల్‌ను మరింత శుభ్రంగా, పచ్చగా, ఆరోగ్యంగా మార్చే దిశగా ముందడుగు వేస్తోంది. వరుసగా ఆరు సార్లు 2019, 2020, 2021, 2022, 2023, 2024 సంవత్సరాలలో వీడీనీ ++ లో చోటు దక్కడం తో వరంగల్ గ్రేటర్ కార్పొరేషన్ హ్యాట్రిక్ ను దాటి ఘనత సాధించిన అతి కొద్ది నగరాల్లో చోటు దక్కింది. మహా నగరంలో బహిరంగ రహిత మల, మూత్ర విసర్జనకు తగినన్ని పబ్లిక్ టాయిలెట్లు, ఇళ్లలో వ్యక్తిగత మరుగుదొడ్లు, ఆధునిక విధానాల ద్వారా టాయిలెట్లు నిర్వహణ, శాస్త్రీయ పద్ధతుల్లో మానవ వ్యర్థాల శుద్ధికరణ చేపట్టడం జరుగుతున్నది. మహా నగరానికి ఉత్తమ ర్యాంకు దక్కడం హర్షణీయం నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి గ్రేటర్ వరంగల్ నగరానికి ఉత్తమ ర్యాంకు దక్కడం పట్ల నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ బల్దియా పరిధి లో ప్రజా మరుగుదొడ్ల నిర్వహణ, అందులో సౌకర్యాల ఏర్పాట్ల తో పాటు మురుగునీరు శుద్ధికరణ, (ఎస్.టి.పి), మానవ వ్యర్థాల శుద్ధికరణ (ఎఫ్ ఎస్ టి పి) శుద్ధికరణలో చేపట్టిన విధానాలు, గృహాల నుండి మలాన్ని సేకరించడానికి బల్దియా నుండి సెప్టిక్ ట్యాంక్ లకు అనుమతులు మంజూరు చేసి ప్రతి 3 సంవత్సరాలకు తప్పనిసరిగా సెప్టిక్ ట్యాంక్ లు శుభ్రం చేసుకునేలా ప్రోత్సహిస్తూ డి స్లడ్జింగ్ ఆపరేటర్ లకు శిక్షణ అందజేసి, రక్షక కవచాలు బల్దియా నుండి సెప్టిక్ ట్యాంకర్ లకు అనుమతులు ఇచ్చి ప్రోత్సహిస్తున్నాం. బల్దియాకు జాతీయ స్థాయి లో 22, రాష్ట్ర స్థాయి లో 4 వ స్థానం, రాష్ట్రం లో అగ్ర స్థానం , రాష్ట్ర స్థాయి లో సమగ్రంగా 4 వ స్థానం, దక్కడానికి సహకరించిన రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర అటవీ , పర్యావరణ , దేవాదాయ మంత్రివర్యులు శ్రీమతి కొండ సురేఖ, పార్లమెంట్ సభ్యులు, శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులకు, సాధించ డానికి కృషి చేసిన జీ డబ్ల్యూ ఎం సి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ కార్పొరేటర్లకు, ప్రజా ప్రతినిధులు, అధికారులకు, నగరప్రజలకు ఈ సందర్భం గా మేయర్ ధన్యవాదాలు తెలిపారు.

వరంగల్ వార్త

# రైల్వే జిఎం సంజయ్ కుమార్ శ్రీ వాస్తవ ను కలిసిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద

జాన్ పాక వద్ద ఆర్ యు బి కు బదులు ఆర్ఓబి నిర్మించాలని

కోరిన కలెక్టర్, కూడా చైర్మన్, వైస్ చైర్ పర్సన్



**వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త** సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీ వాస్తవను గురువారం కాజీపేటలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, కూడా చైర్మన్ ఇనగల వెంకటరామిరెడ్డి, వైస్ చైర్ పర్సన్ చాహత్ బాజ్పాయ్ లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వరంగల్ లోని జాన్ పాక ఎల్ సి 63ఏ ను మూసి వేస్తూ రైల్వే అండర్ బ్రిడ్జ్ నిర్మించాలని రైల్వే అధికారులు నిర్ణయించిన నేపథ్యంలో దాని ప్రక్క నుండి కుడా ఆధ్వర్యంలో ఇన్నర్ రింగ్ రోడ్ ఏర్పాటు చేస్తున్నందున రైల్వే అండర్ బ్రిడ్జ్ కు బదులు రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని కలెక్టర్, కుడా చైర్మన్, వైస్ చైర్మన్ లు రైల్వే జీఎంకు కోరగా పరిశీలిస్తామని ఆయన హామీ ఇచ్చారు. వీరి వెంట కుడా పిఓ అజిత్ రెడ్డి, వరంగల్ ఆర్డీవో సత్యపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# గొయ్యి తవ్వారు... నిరక్ష్యంగా వదిలేశారు.

నడికుడ మండల పరిషత్ కార్యాలయంలో ఈ పరిస్థితి



**నడికూడ, జులై 17,ప్రభాతవార్త :** నడికూడ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం లో హడావుడి గా ఇంకుడుగుంత కోసం గొయ్యి తవ్వి పని పూర్తి చేయకుండా నిరక్ష్యంగా వదిలేయాదంతో ప్రమాదభారీతంగా మారింది. జిల్లా పరిషత్ సీఈఓ మండలం కార్యాలయల సందర్శన లో భాగంగా మండలం పరిషత్ కార్యాలయ ఆవరణలో అంగన్వాడీ కేంద్రంలో ఉపాధి హామీ పథకం కింద పని ప్రారంభించి ఇంకుడుగుంత కోసం గొయ్యి తవ్వించారు. పని మొదలు పెట్టి నెల రోజులు కావస్తున్నా మెటీరియల్ నింపి పూర్తి చేయకపోవడం వలన తీసిన గొయ్యి ప్రమాదకరంగా మారింది. తీసిన గొయ్యిలో నీరు చేరి ఉండడంతో పక్కనే అంగన్వాడీ కేంద్రంలోని చిన్న పిల్లలకు ఏదైనా అనుకోని ప్రమాదం ఎవరు భాద్యులని కార్యాలయం కు వచ్చిన మండల ప్రజల నుండి విమర్శలు ఎదురవుతున్నాయి. హడావుడిగా పనులు మొదలుపెట్టి అధికారులు ఇలా నిరక్ష్యంగా వదిలేశారని పలు ఆరోపణలు వస్తున్నాయి. ఎంపిడిఓ వివరణ ప్రమాదబరితంగా ఉన్న గుంత పై మండల ఎంపిడిఓ విమల ను వివరణ కోరగా మండల కార్యాలయంలో ఇంకుడుగుంత కోసం తీసిన గుంత ప్రమాదకరంగానే ఉందని త్వరలోనే పూర్తి చేపిస్తామని తెలిపారు.

# విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి..

విద్యార్థులను అభినందించిన ఉపాధ్యాయులు..

క్రీడా పాఠశాలకు ఎంపికైన కాళేశ్వరం విద్యార్థినీలు..



**కాళేశ్వరం, జులై 17, ,ప్రభాతవార్త :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరం గ్రామానికి చెందిన ముగ్గురు విద్యార్థినీలు రాష్ట్ర క్రీడ పాఠశాలకు ఎంపికయ్యారు. జులై 1నుండి 8వరకు హైదరాబాదులోని హకీంపేట్ క్రీడా పాఠశాలలో జరిగిన ఎంపిక పోటీలలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి ముగ్గురు విద్యార్థినీలు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి నాలుగవ తరగతిలో తమ స్థానాలను సుస్థిరం చేసుకున్నారు. ఎంపికైన వారిలో కోల శాన్వి, గంట హరిచందన, నాగుల తులసి, ముగ్గురు చిన్నారులు కాళేశ్వరం గ్రామానికి చెందిన వారే కావడం, ముగ్గురిలో ఇద్దరు విద్యార్థినీలు ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు వారి తల్లిదండ్రులు అభినందలు తెలిపారు. ఈసందర్భంగా పిల్లలు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

# విద్యతోపాటు అన్ని రంగాల్లో విద్యార్థులను తీర్చిదిద్దుతున్నాం..

ఆదర్శ హైస్కూల్ చైర్మన్ జనగామ కరుణాకర్ రావు

స్పోర్ట్స్ స్కూల్ కు ఆదర్శ విద్యార్థి ఎంపిక..




**కాటారం, జూలై 17, ప్రభాతవార** తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాల్లో ఆదర్శ హైస్కూల్ లో చదువుతున్న రణవేని దీక్షిత్ కుమార్ అనే విద్యార్థి ఎంపికయ్యాడు. మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి క్రీడా పాఠశాల ఎంపిక పోటీల్లో రాణించిన దీక్షిత్ కుమార్ హైదరాబాద్ లోని హకీంపేట స్పోర్ట్స్ పాఠశాలలో సీటు సాధించాడు. ఎంపికైన విద్యార్థిని పాఠశాల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు అభినందించారు. శాలువాతో సన్మానించి షీల్డ్ బహు కరించారు. చదువుతో పాటు అన్ని రంగాల్లో విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామని, ప్రతి సంవత్సరం ఆదర్శ విద్యార్థులు స్పోర్ట్స్ స్కూల్ లో సీటు సాధించడం గర్వకారణం అన్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ కృషిత పాల్గొన్నారు.

# మండలంలో రైతులకు అందుబాటులో ఎరువులు

**మేడారం ప్రభాతవార్త( జూలై 17 )** మండలంలోని రైతాంగానికి అందుబాటులో ఎరువులను ఉంచారు, రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా, భయటషాపులకు వెల్లవద్దని సూచించుతున్నారు, అంతేకాకుండా మండల వ్యాప్తంగా ఎరువులను సమీప సెంటర్ల ద్వార పంపిణికి చర్యలు చేపట్టారు. మండల కేంద్రంలోని సాకారసంఘం సేవలను విస్తృతం చేసినట్లు సంఘం పెద్దలు తెలిపారు రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని, భయట కొందరువ్యక్తులు అపోహలు, చెప్పెమాటలను నమ్మవద్దని సూచించారు సాకార సంఘం,, కాంగ్రేసు మండల కమిటి సైతం రైతులకు సేవలందిస్తుందని తెలిపారు, మండలపార్టి ప్రసిడెంట్ బొల్లుదేవేందర్ ముదిరాజ్,, తాడ్వాయి మాజి సర్పంచు ఇర్పసునీల్ దొర ఈ సందర్బంగా మాట్లాడారు, కాటాపురం, ఏరియా, లింగాల ఏరియా నార్లాపురం, మేడారం ఏరియాల వారిగా రైతుల ముంగ్లిట్లోకి ఎరువులను తెచ్చిసరఫరా చేస్తున్నామని తెలిపారు. రైతులు అధైర్యపడవద్దని సూచించారు. కొందరువ్యక్తులు చెప్పెమాటలను నమ్మవద్దని తెలిపారు, మండలకేంద్రంలొ పనిచేస్తున్న సాకారసంఘం, ప్రజలకు సేవలను అందిస్తుందన్నారు, ఈ సంఘం సేవలను రైతులు వినియెగించుకోవాలని తెలిపారు, ఎల్లకాలం పంటలసీజన్ మొత్తానికి పంటల సాగుకు దోహదపడే ఎరువులు అందుబాటులొ ఉంటాయని సూచించారు. వ్యవసాయ అధికారుల సూచనలు పాటిస్తూ పంటలసాగును పెంచుకోవాలన్నారు అపుడే నాణ్యమైన పంటలు దిగుబడి పెరుగుతాయని తెలిపారు.

# ప్రతీ మహిళ ఆర్థికాభివృద్ధి సాధించాలి

**-వ్యాపార రంగాలలో మహిళలదే పైచేయి కావాలి**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

జనగామ పట్టణంలోని ఓంసాయి గార్డెన్స్‌లో ఇందిర మహిళ శక్తి సంఘాల సంబరాలు వేడుకల కార్యక్రమం గురువారం జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారిణి ఆధ్వర్యంలో నిర్వహించగా ఆర్.టి.ఐ. సభ్యులు అభిగౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా పాల్గొని కేక్‌ను కట్‌చేసి మహిళలకు స్ఫూర్తి ఇచ్చారు. ఈ సందర్భంగా మహిళ సంఘాలు పలు వ్యాపార రంగాలలో ప్రావీణ్యత సాధిస్తూ అభివృద్ధి పథంలో సాధికారత దిశగా దూసుకుపోతున్న నేపద్యాలను సభ దృష్టికి తీసుకొచ్చారు. కలెక్టర్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో వ్యాపార రంగాలలో మరింత ప్రావీణ్యత పొంది అభివృద్ధి పై పట్టు సాధిస్తూ




ఆర్థిక రంగాన్ని శాసించే స్థాయికి ఎదగాలన్నారు. మహిళలందరు కోటీశ్వరులు కావాలన్నారు. మహిళలకు ఇందిర మహిళ క్యాంటీన్ లు కలక్టరేట్ లో, జనగామ మున్సిపాలిటీలో, పాలకుర్తిలో, బచ్చన్నపేటలో ఏర్పాటు చేయగా విజయవంతంగా నిర్వహించడంతో అభినందించారు. ప్రభుత్వం తోడ్పాటు అందిస్తున్నందిన పరిశ్రమలపై దృష్టి పెట్టాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులు, ధాన్యం కొనుగోళ్లతో ఇప్పటికే అభివృద్ధి పథంలో రాణిస్తున్నారని, ఇదే స్ఫూర్తితో బస్‌ల కొనుగోలు చేపట్టారని, సోలార్ యూనిట్ల స్థాపన, పెట్రోల్ బంక్‌ల ఏర్పాటుతో కోటీశ్వరులు కావాలన్నదే ప్రభుత్వ ఆశయం అన్నారు. ప్రతి సెంటర్‌లో ఆగస్టు 15వ తేదీ లోపు 50వనిత టే



స్టాల్‌లను చేపట్టాలన్నారు. పిల్లలను చదివించాలని, ఆడపిల్లలను తప్పక చదివించాలని, విద్యతో రాణిస్తే భవిష్యత్‌పై నమ్మకం ఏర్పడుతుందన్నారు. స్కూల్ యూనిఫామ్ లను పాఠశాలలు ప్రారంభంలోనే మొదటి జత అందించి సత్తా చాటారన్నారు. సఖి సెంటర్ ను మహిళలు ఉపయోగించు కోవాలన్నారు. మన ఊరు మన నీరు కార్యక్రమంలో తక్కువ ఖర్చుతో సోక్‌పిట్‌ల నిర్మాణాలు చేపట్టడం జరిగిందని, ప్రతి ఒక్కరూ ఉద్యమంలా చేపట్టి విస్తృత పరచాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డి.ఆర్.డి.ఓ. నూరుద్దీన్, డి.పి.ఎం. నళిని నారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

# బీటీరోడ్డు నిర్మాణ శిలాఫలకం ఆవిష్కరించిన ఎమ్మెల్యే

*రఘునాథపల్లి, జూలై 17 ప్రభాతవార్త :*

మండలంలోని ఫతేషాపూర్ గ్రామం వద్ద నీడిగొండ నుండి ఖిలషాపూర్ వరకు 6కోట్లతో నిర్మించనున్న బిటీ రోడ్డు నిర్మాణానికి మర్చి 16న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసిన శిలాఫలకాన్ని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆవిష్కరించారు. అనంతరం 20లక్షలతో నిర్మించనున్న ఆరోగ్య ఉప కేంద్రం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మహిళా సంఘాల ద్వారా మంజూరు అయిన బ్యాంక్ లింకేజి రుణాలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఫతేషాపూర్, ఇబ్రహీంపూర్ జంట గ్రామాలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసే బాధ్యత నాదనిహామీ ఇచ్చారు.



ఇప్పటికే ఇబ్రహీంపూర్‌లో మహిళా భవనానికి 5లక్షలు, ఫతేషాపూర్, ఇబ్రహీంపూర్ గ్రామాలలో ఎస్సి కమ్యూనిటీ హాళ్లకు 10లక్షల చొప్పున మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఫతేషాపూర్‌లో కూడా త్వరలోనే ఎంపీ నిధుల నుండి మహిళా భవనం మంజూరు చేస్తానని తెలిపారు. ఇప్పటికే రెండు గ్రామాలకు కలిపి 38ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయని రెండవవిడతలో రెండు గ్రామాలకు మరో 20ఇళ్ల చొప్పున మంజూరు చేస్తానని తెలిపారు. అశ్వరావపల్లి కుడి కాలువ ద్వారా వారం రోజులల్లో నీటి విడుదల చేపిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాసంపల్లి లింగాజీ, జిల్లా ఉపాధ్యక్షులు లింగాలజగదీష్ చంద్ర రెడ్డి, ఏపిఎం సారయ్య కోళ్ల రవి గౌడ్, గుడి రాంరెడ్డి, ముప్పిడి శ్రీధర్, బోనాసి క్రాంతికుమార్, నీలం యువరాజ్, డిఎంహెచ్ఓ, ఇతర అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, మహిళలు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు కోటీశ్వరులుగా ఎదగాలి

*పాలకుర్తి, జూలై 17 ప్రభాతవార్త :*

లా పాలకుర్తి పట్టణంలోని బషారత్ ఫంక్షన్ హాల్లో ఇందిర మహిళ శక్తి సంఘాల సంబరాలు వేడుకల కార్యక్రమం గురువారం నిర్వహించారు. అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, పాలకుర్తి శాసనసభ్యులు మామిడాల యశస్వినిలతో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా పాల్గొని కేక్‌ను కట్ చేశారు. మహిళసంఘాలు వివిధ వ్యాపార రంగాలను చేపట్టి ఆర్థిక పురోగతి సాధిస్తూ అభివృద్ధి పథంలో సాధికారత దిశగా దూసుకుపోతున్నారని కలెక్టర్ తెలిపారు. 4247 సంఘాలకు రూ.13 కోట్లు జమ చేశామని, రూ.410 కోట్ల లక్ష్యాలకు గాను రూ.420కోట్లు సాధించడం అభినందనీయమన్నారు. ఏప్రిల్ నుండి ఇప్పటి వరకు రూ.34 కోట్ల బ్యాంక్ లింకేజీ అందించామన్నారు. మహిళలకు ఇందిర మహిళ క్యాంటీన్ లు కలక్టరేట్‌లో, జనగామ మున్సిపాలిటీ లో, పాలకుర్తిలో, బచ్చన్నపేట లో ఏర్పాటు చేయగా విజయవంతం గా నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం తోడ్పాటు అందిస్తున్నందిన పరిశ్రమలపై దృష్టి పెట్టాలన్నారు. మహిళా సంఘాలు పాఠశాలలు ప్రారంభంలోనే మొదటి జత అందించి సత్తా చాటారన్నారు. పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి మాట్లాడుతూ అర్హులైన లబ్దిదారులు ప్రభుత్వం మంజూరు



చేసిన ఇందిరమ్మ ఇండ్లు త్వరితగతిన నిర్మించుకోవాలని, ఇది మొదటి విడత మాత్రమే నని, ఇంకా రెండు విడతలుగా చేపట్టి అర్హులైన వారందరికీ మంజూరు చేస్తామన్నారు. మహిళలు వ్యాపార రంగాలలో రాణిస్తూ మరింతగా ఎదగాలన్నదే తన అభిప్రాయం గా తెలిపారు. ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలని ఆత్మ స్థైర్యం పెంపొందించుకోవాలన్నారు. అదనపు డి.ఆర్.డి.ఓ నూరుద్దీన్, డి.పి.ఎం నళిని నారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ కార్యకర్తల సన్నాహక సమావేశం

*తరిగొప్పుల, జూలై 17 ప్రభాతవార్త :*

మండలపరిధిలోని అబ్దుల్ నాగారం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సన్నాహక సమావేశం గ్రామ శాఖ అధ్యక్షుడు భోగ శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరై నబీఆర్ఎస్ పార్టీ క్లస్టర్ ఇన్చార్జిలు ఇమ్మడి శ్రీనివాస్ రెడ్డి, జూకంటి శ్రీశైలం, నీలయాదగిరి, దండు ఉపేందర్ లు పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ మోసపు వాగ్దానాలతో గద్దె నెక్కిందని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందుకు తీసుకు వెళ్లాలని, హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి చిలువేరు లింగం, తెలంగాణ సీడ్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ అర్జుల సంపత్‌రెడ్డి, తాళ్లపల్లి రాజేశ్వర్



గౌడ్, మూల అజేందర్, ఆనందం, మహిపాల్ రెడ్డి, రమేష్, సంపత్, రాజు, కనకరత్నం, కనకయ్య పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జనగామ వార్త



## నూతన రేషన్‌కార్డులు పంపిణీచేసిన ఎమ్మెల్యే



*రఘునాథపల్లి, జూలై 17 ప్రభాతవార్త :*

రఘునాథపల్లి మండల కేంద్రంలోని కే.ఎన్.ఎన్ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ గారితో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన రేషన్ కార్డులను పంపిణి చేసి లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రఘునాథపల్లి మండలానికి సంబందించిన 18మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 6లక్షల 82వేల రూపాయల విలువగల చెక్కులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రఘునాథపల్లి మండలానికి కొత్తగా 529రేషన్ కార్డులు మంజూరు అయ్యాయని, అలాగే 1027మంది పేరు చేర్పులు జరిగాయని తెలిపారు. ఇంకా రేషన్ కార్డు రాని వారు మీ సేవా ద్వారా కానీ, తహసీల్దార్ కార్యాలయంలో కానీ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చందర్‌రెడ్డి, మాసంపల్లి లింగాజీ, కోళ్ల రవి గౌడ్, క్రాంతికుమార్ డిఎస్ఓ, తహసిల్దార్ ఫణి కిషోర్ రెవెన్యూ ఇన్స్పెక్టర్లు శ్రీనివాసరావు, శరత్చంద్ర ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌నాయకులు సంబరాలు చేయడం విడ్డూరం

*బచ్చన్నపేట, జూలై 17 ప్రభాతవార్త :*



పేదోడి సొంత ఇంటికల నెరవేర్చింది కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్‌రెడ్డి ప్రజా ప్రభుత్వం అని అలింపూర్ మాజీ ఎంపీటీసీ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మొహమ్మద్ మసూద్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం జనగామ నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి కృషితో వచ్చిన ఇందిరమ్మ ఇండ్లను ఎమ్మెల్యే ఇచ్చిండని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. గడిచిన పది సంవత్సరాలు ఒక్క డబుల్ బెడ్‌రూమ్ ఇప్పించలేని నాయకులు ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇచ్చినటువంటి ఇందిరమ్మ ఇండ్లను మేమే ఇచ్చినామని చెప్పుకుంటూ కేసిఆర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం విడ్డూరం అన్నారు. మీరు నిజంగా పాలాభిషేకం చేయాల్సి వస్తే పేదోడి సొంతింటి కల నెరవేరుస్తున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయాలని హితవు పలికారు. ఒక్క డబల్ బెడ్ రూమ్, ఏకకాల రుణమాఫీ, రేషన్ కార్డులు ఇప్పించలేని మీరు ఈరోజు సంబరాలు చేసుకోవడం అవివేకమైన చర్య అని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులు సొమ్ము ఒకరిది సోకు ఒకరిది అన్న చందనా వ్యవహారిస్తున్నారన్నారు.

## వర్షాలకోసం గ్రామదేవతలకు జలాభిషేకం

*తరిగొప్పుల, జూలై 17 ప్రభాతవార్త :*



వర్షాలు కురవాలని, పంటలు సమృద్ధిగా పండాలని అందరు సంతోషంగా ఉండాలని వేడుకుంటూ మండల కేంద్రంలోని మహిళలు గ్రామ దేవతలైన బొడ్రాయి, శీతలా మాత, పోచమ్మ తల్లి, పెద్దమ్మ, దుర్గమ్మ తల్లులకు బిందెలతో నీటిని తీసుకువచ్చి గురువారం జలాభిషేకం చేశారు. భక్తాంజనేయ, శివాలయం, చెన్నకేశవ ఆలయాల్లో వరుణ దేవా కరుణించ రావా అని వేడుకుంటూ మొక్కులు చెల్లించారు.

# నియోజకవర్గంలో అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలి-రాణా ప్రతాప్‌రెడ్డి

నర్సంపేట, జులై 17, ప్రభాతవార్త

నర్సంపేట నియోజకవర్గంలో అన్ని గ్రామలకు బస్సు సౌకర్యం కల్పించాలని బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా.గోగుల రాణాప్రతాప్‌రెడ్డి డిపో మేనేజర్‌కు గురువారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గం దుగ్గొండి మండలం లక్నెపల్లి నుండి తిమ్మంపేట, మహ్మదాపురం మీదుగా దుగ్గొండికి వెళ్లడానికి గిర్నిబావి నుండి నందిగామ వరకు బస్సు సౌకర్యం లేదా విద్యార్థులు, మహిళలు చాలా ఇబ్బందులు పడుతున్నారని, ఆ గ్రామాలకు వెంటనే బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. ఈ



సమస్యను వెంటనే పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామన్నారు. ప్రజా సమస్యలపైన బిజెపి పార్టీ తరుపున కొట్లాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి, నర్సింహరాములు, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల చాంచందర్‌రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం అంజనేయులు జిల్లా ఎస్సీ మోర్చా కన్వీనర్ కూనమల్ల పృథ్వి, శీలం సత్యనారాయణ; కుంభం కోమల్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు గూడూరు సందీప్, దుగ్గొండి మండల సీనియర్ నాయకులు నూతనకంటి శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శులు కాథరబాజీ చిరంజీవి, కొండపాక మధు, జిల్లా నాయకులు ముఖ్య నాయకులు, సీనియర్ నాయకులు నియోజకవర్గ నాయకులు, పట్టణ మండల ఉపాధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు, వివిధ మోర్చాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయం చేయాలంటూ మహిళ వేడుకోలు



చెన్నారావుపేట, జులై 17, ప్రభాతవార్త

వరకట్న వేదింపులు, గృహ హింస నుండి విముక్తి కలిగించి తనకు న్యాయం చేయాలని మహిళా శ్రీలత గురువారం వేడుకుంది. మండలంలోని అక్కల్‌చెడ గ్రామానికి చెందిన పెద్దమ్మల సాంబయ్య మల్లికాంబ కూతురు శ్రీలతను వరంగల్ తూర్పుకోటకు చెందిన చెట్టబోయిన శ్రీనివాస్ సుజాతల కుమారుడు మోహన్‌రాజ్‌కు గత నాలుగు సంవత్సరాల క్రితం ఇచ్చి వివాహం జరిపించాడని బాధితురాలు పేర్కొంది. కొద్ది రోజు సంసారం సాఫిగా జరిగిందన్నారు. కాగా తన భర్త, అత్తమామలు, బావ, అక్కలు వరకట్న వేదింపులు గృహ హింసతో మానసికంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. గత ఆరు నెలల క్రితం మిల్స్ కాలని, సుబేదారిలోని మహిళా పోలిస్టేషన్‌లో ఫిర్యాదు చేసి వారు కౌన్సిలింగ్ చేసినా మార్పు రాలేదన్నారు. కాగా ఇదే విషయంపై చెన్నారావుపేట పోలిస్టేషన్‌లో గత నెల 19న చర్యలు తీసుకోవాలంటూ ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఐదుగురిలు తన భర్త మోహన్‌రాజ్‌పై మాత్రమే కేసు నమోదు చేశారన్నారు. కాగా తన యొక్క దుస్థితికి స్పందించి పోలిసులు మరోసారి విచారణ చేపట్టి అందరి బాధ్యులపై చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని బాధితురాలు వేడుకుంది.

# వైన్‌షాపు దొంగతనం కేసులో ఇద్దరి నింధితుల అరెస్ట్

## -రూ.19800 స్వాధీనం

నల్లబెల్లి, జులై 17, ప్రభాతవారన

మండల కేంద్రంలో సోమవారం రాత్రి తిరుమల్ వైన్‌షాప్‌లో జరిగిన దొంగతనం కేసులో ఇద్దరు నింధితులను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి రూ.19800 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ గోవర్ధన్ తెలిపారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. ఇందులో దొంగతనం చేసిన వ్యక్తి మండల కేంద్రానికి చెందిన బొడిగె ప్రశాంత్‌ను, అతనికి సహకరించిన ఎల్లబోయిన సాయికుమార్‌ని నల్లబెల్లి మూలమలుపు వద్ద



వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానస్పదంగా ఉండి పోలిసులను చూసి పారిపోతుండగా అదుపులోకి తీసుకొని విచారించగా తిరుమల వైన్‌షాపులో రూ. 19800 దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నారన్నారు. వారిద్దరి నుంచి రూ.19 800 నగదును స్వాధీనం చేసుకొని అరెస్టు చేసి జ్యుడిషియల్ రిమాండ్‌కి తరలించినట్లు తెలిపారు.

**-వ్యాపారస్తులకు, దుకాణదారులకు పోలిసు వారి సూచన...**

వ్యాపారస్తులు, దుకాణదారులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలిసులతో సమానమని, సీసీ కెమెరాల వల్ల రోడ్డు ప్రమాదాలు, దొంగనాల నివారణకు రోడ్డు ప్రమాదాల్లో వాహనాలను గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడుతాయని తెలిపారు. విలేకరుల సమావేశంలో హెడ్ కానిస్టేబుల్ పాల్గొన్నారు.

# పూర్వ ప్రాథహిక విద్య కేంద్రాలలో అంగన్వాడీ టీచర్స్‌కు అవకాశం కల్పించాలి

నర్సంపేట, జులై 17, ప్రభాతవార్త

210 పూర్వ ప్రాథమిక విద్య కేంద్రాలలో టీచర్స్‌గా పనిచేయడానికి అంగన్వాడీ టీచర్స్‌కే అవకాశం కలిపంచాలని కోరుతూ తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండర్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు నల్ల భారతి, ప్రతినిధి బృందం మహిళా అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరి అనిత రామచంద్రన్‌ని కోరారు. ఈ సందర్భంగా భారతి మాట్లాడుతూ ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్న 210 పూర్వ ప్రాథమిక కేంద్రాల్లో వాలంటర్లను నియమించాలని చేసే ప్రయత్నాలను విరమించుకోవాలని, గత 50 సంవత్సరాలుగా ఐసీడీఎస్ స్కీమ్ ఆరు సేవలతో నడుస్తుందని అందులో భాగంగమైన పూర్వ ప్రాథమిక విద్యా కేంద్రాలన నిర్వహణ బాధ్యత కూడా అంగన్వాడీ టీచర్స్‌కు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీ.రమాతార, కోశాధికారి వేదవతి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అరుణ, సహాయ కార్యదర్శి విమల, రాష్ట్ర నాయకులు రజిత, ఎల్లమ్మ, రాధ, శిరీష, పుష్ప తదితరులు ఉన్నారు.

# ఖానాపురం స్టేషన్‌ను తనిఖీ చేసిన సీపీ

ఖానాపురం, జులై 17, ప్రభాతవార్త

ఖానాపురం పోలిస్టేషన్‌ను వరంగల్ సీపీ సన్‌ప్రీత్‌సింగ్ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలిస్టేషన్‌లోని రికార్డ్స్, పోలిస్టేషన్ పరిసరాలు, కేసు వివరాలు, సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలో ఈస్ట్‌జోన్ డీసీపీ అంఖిత్‌కుమార్, నర్సంపేట ఏసీపీ రవీందర్‌రెడ్డి, దుగ్గొండి సిఐ సాయిరమణ తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడిగా రమేష్

చెన్నారావుపేట, జులై 17, ప్రభాతవార్త



చెన్నారావుపేట గ్రామంలోని మున్నూరుకాపు సంఘం నూతన కమిటి అధ్యక్షుడిగా అడుప రమేష్ ఎన్నికయ్యారు. ఈ మేరకు సభ్యులంతా సమావేశమై నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా మారెల్లి చిన్న సాంబయ్య ప్రధాన కార్యదర్శిగా చిన్నపెల్లి బిక్షపతి, కోశాధికారిగా తోట రవిబాబు, యువజన సంఘం కోశాధికారిగా అడుప మహేష్‌లు ఎన్నికయ్యారు.కార్యవర్గ సభ్యులుగా అడుప యాకయ్య, మర్రి రాజు, బొజ్జ విజయ్, బండి గణేష్, మాసాడి రమేష్, తోట రాములు ఎన్నికయ్యారు. అనంతరం నూతన కమిటి పెద్దల సమక్షంలో పలు విషయాలపైన చర్చించారు.

# సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులను చెల్లించాలి

దుగ్గొండి, జులై 17, ప్రభాతవార్త

మాజీ సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర జాక్ నాయకులు మోడెం విద్యాసాగర్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో ఎన్నో అభివృద్ధి పనులు చేసి అప్పుల పాలు అయ్యామన్నారు. గ్రామాల్లో అనేక అభివృద్ధి పనులు చేసి దేశంలోనే ఆదర్శవంతమైన గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దిన సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులను చెల్లించాలని ప్రభుత్వాన్ని అడిగితే అక్రమ అరెస్టులు గృహ నిర్బంధాలు చేయడం జరుగుతుందన్నారు. నేడు 18న హైదరాబాద్‌లో ఇందిరా పార్కు వద్ద సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర జాక్ కమిటి ఆధ్వర్యంలో జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలన్నారు.

# నర్సంపేట వార్త

**నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం**

## చదువులతో పాటు ఆరోగ్యం ఎంతో ముఖ్యం



చెన్నారావుపేట, జులై 17, ప్రభాతవార్త

పాఠశాల స్థాయి నుండే చదువులతో పాటు ఆరోగ్యం ఎంతో ముఖ్యమని వైద్యాధికారిని డా.సరోజ అన్నారు. చెన్నారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారి ఆధ్వర్యంలో గురువారం అమీనాబాద్ మోడల్ పాఠశాలలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. విద్యార్థులను పరీక్షించి మందులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారిని మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ఎంతో మంచిదన్నారు. తద్వారా వ్యాదులను అరికట్టవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిన్నకోర్పోలు గ్రామంలో వైద్య శిబిరం



నెక్కొండ, జులై 17, ప్రభాతవార్త

అలంకానిపేట ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం ఆద్వర్యంలో మండలంలోని చిన్నకోర్పోలు గ్రామంలో బుదవారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. స్థానిక గ్రామపంచాయతీ ఆవరణంలో వైద్యాధికారి డా.అఖిల్ స్థానికులను పరీక్షించి వివిధ రకాల పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ ప్రస్తుతం సీజనల్ వ్యాదులతో పాటు అసంక్రమిత వ్యాదులు ఎక్కువగా ప్రబలుతున్నాయన్నారు. ప్రజలు తగిన జాగ్రత్తలు పాటిస్తే వ్యాదులను అరికట్టవచ్చున్నారు. సకాలంలో వైద్య సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రమాదేవి, సిబ్బంది పద్మ, ప్రవళిక, పంచాయతీ కార్యదర్శి సురేష్, ఆశా కార్యకర్తలు, కవిత, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## బోజర్వు పాఠశాల గదిలో మద్యం బాటిళ్లు

చెన్నారావుపేట, జులై 17, ప్రభాతవార్త



మందు బాబుల వికృత చేష్టలు రోజు రోజుకు అధికమవుతున్నాయి అనడానికి మండలంలోని బోజర్వు పాఠశాల గదుల్లోని దృశ్యాలే నిదర్శనంగా నిలుస్తున్నాయి. కొంత మంది మధ్యం ప్రియులు పాఠశాల గది ఆవరణ పరిసర ప్రాంతాల్లో మధ్యం సేవించినట్లు తెలుస్తుందని స్థానికులు అంటున్నారు. సరస్వతి నిలయాన్ని ఎంతో పవిత్రంగా ఉంచుకోవాల్సింది పోయి ఇలా చేయడం విడ్డూరంగా ఉంటుందంటున్నారు. మధ్యం సేవించడమే కాక అక్కడే ఖాళీ సీసలను చిందర వందరగా వదిలేశారన్నారు. గురువారం ఉదయం వాటిని గమణించిన ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆశ్చర్యపోయారు. పాఠశాలలో ఇలాంటి ఘటనలు చేయడం నేరమన్నారు. పాఠశాలను కాపాడుకోవాల్సిన స్థానికులే ఇలా చేయడం మంచిది కాదన్నారు. ఇప్పటికైనా పోలిసు యంత్రాంగం స్పందించి ఇలాంటి ఆకతాయిల ఆగడాలు అరికట్టాలని స్థానికులు, ఉపాధ్యాయులు కోరుతున్నారు.

# ఇందిరా మహిళా శక్తి సంబరాలను విజయవంతం చేయాలి

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు. ..
నేడు మంత్రి సీతక్క రాక. ..
ఆలయాల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి. ..
వేదికను పరిశీలించిన జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యే లు.



**చిట్యాల, జూలై 17 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని పిఎసిఎస్ ప్రాంగణంలో నేడు ఇందిరా మహిళా శక్తి సంబరాల కార్యక్రమం నిర్వ హించడం జరుగుతుంద ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు లు తెలిపారు. మండల కేంద్రంలో నియోజకవర్గ స్థాయి ఇందిరా మహిళా శక్తి సంబరాల కార్యక్రమాన్ని మహిళలు అత్యధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క హాజరవుతున్నట్లు చెప్పారు. ఈ మేరకు గురువారం సభా వేదిక ను వారు సందర్శించి, పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే



లక్ష్యంతో ముందుకు సాగుతుంద ని పేర్కొన్నారు. ప్రతి మహిళ ఆర్థిక స్వాలంబన సాధించే దిశగా నేడు రాష్ట్ర ప్రభుత్వం పనిచే స్తుందని అన్నారు. మహిళలు అత్యధిక సంఖ్యలో హాజరూ కావాలని తెలిపా రు. మహిళలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం మండలంలోని చల్లగరిగ శ్రీ అయోధ్య రామాలయం, ముచ్చినిపర్తి, శ్రీ ఆంజనేయ స్వామి ఆలయాల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఆర్డీవో రవి, డి ఆర్ డి ఓ బాలకృష్ణ, డి సి ఓ వ్యాల్యా నాయక్, తహసిల్దార్ షేక్ ఇమామ్ బాబా, మార్కెట్ చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ,డిపి ఓ లు రవి, గోవింద్ చౌహాన్, వేణుగోపాల్ రెడ్డి, ఏపిఎం మంజుల, మండల సమాఖ్య అధ్యక్షురాలు కొక్కుల ఉమా, మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధు వంశీకృష్ణ, కాంగ్రెస్ జిల్లా, మండల నాయకులు ఉన్నారు.

# గైర్హాజరు కార్మికులకు కౌన్సిలింగ్

*భూపాలపల్లి, జులై 17, ప్రభాతవార్త*




భూపాలపల్లి మైన్స్ రెస్క్యూ స్టేషన్ కాన్ఫరెన్స్ హాల్ లో భూపాలపల్లి ఏరియా గైరు హాజరు ఉద్యోగుల అవగాహన సదస్సు ను నిర్వహించడం జరిగింధి. ఈ కార్యక్రమానికి భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి, సేవా అద్యక్షురాలు సునీత రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరైనారని ఏరియా పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి తెలియజేశారు. 2024 సంవత్సరానికి గాను 100 మాస్టర్ల కంటే తక్కువ మరియు జూన్ 2025 వరకు 50 కంటే తక్కువ మస్టర్లు చేసిన వారిని 148 మంది ఉద్యోగులను కౌన్సిలింగ్ కు పిలవగా 33 మంది హాజరయ్యారు. హాజరైన కార్మికుల యొక్క గైర్హాజరు కు గల కారణాలను తెలుసుకొని వారికి సరైన సలహాలు మరియు డ్యూటి చేయకపోవడం వలన జరిగే నష్టాలను గురించి క్షుణ్ణంగా కార్మికులకు మరియు వారి కుటుంబ సభ్యులకు జిఎం గారు వివరించారు. వారిని విధులకు తప్పనిసరిగా హాజరుకావలని హాజరు అయ్యేలా వారిని ప్రోత్సహించాలని వారి కుటుంబ సభ్యులను కోరడం జరిగింధి. సింగరేణి యజమాన్యం ఇప్పుడున్న పరిస్థితులలో ఎలాంటి వారినైనా ఉపేక్షించకుండా డిస్మిస్ చేసే అవకాశాలు త్వరలో రాబోతున్నా యని కావున డ్యూటి లు సంక్రమంగా చేసుకోవాలని ఉద్యోగులకు సూచిం చారు. అదేవిధంగా కార్మికులు వివరించిన కారణాలను, వారి అనారోగ్య కారణాలను డా. సురేష్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం ఎస్. కవింద్ర , కేటికే వన్ గ్రూప్ ఏజెంట్ మాటూరి రవీందర్ , ఏజీఎం ఎస్ జోతి, ప్రాతినిధ్య సంఘం బ్రాంచ్ ఉపాధ్యక్షులు మధుకర్ రెడ్డి మరియు అన్ని గనుల సంక్షేమ అధికారులు, కార్మికులు, సేవా సమితి సెక్రెటరీ లక్ష్మి పాల్గొన్నారు.

# డిఆర్డిఓ నరేష్ సేవలు అభినందనీయం

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*



జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు గత సంవత్సరం ఫిబ్రవరి 14న విధులలో చేరిన నరేష్ డిఆర్డీఓ విధుల నిర్వహణలో అమూల్యమైన సేవలు అందించారని అన్నారు. జగిత్యాల జిల్లాకు మే 28న వెళ్లిన సందర్భంలో గురువారం కలెక్టర్ కార్యాలయంలో నరేష్‌ను శాలువాతో సన్మానించి అభినందించారు. డిఆర్డిఓగా నరేష్ విధులు నిర్వర్తించిన కాలంలో ఉపాధిహామీ పథకం పనులు, మహిళా సంఘాలకు రుణాల పంపిణీ, ఇందిర మహిళా శక్తి క్యాంటీన్ల ఏర్పాటు, మహిళా సంఘాలకు బ్యాంక్ లింకేజీ కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. అలాగే సరస్వతి పుష్కరాల నిర్వహణలో స్టాళ్ల ఏర్పాటు, గిరి వికాసం వంటి అభివృద్ధి కార్యక్రమాల్లో తనదైన శైలిలో చురుకుగా వ్యవహరించారని తెలిపారు. జిల్లా అభివృద్ధికి అందించిన సేవలకు నరేష్‌ను జిల్లా యంత్రాంగం తరఫున కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, పరిశ్రమల శాఖ జిఎం సిద్దార్థ, డిఆర్డీఓ బాలకృష్ణ, డిపిఆర్వో శ్రీనివాస్, డిఆర్డీఓ ఎస్బిఎం కో ఆర్డినేటర్ భాస్కర్, నాల్గవ తరగతి ఉద్యోగుల సంగం జిల్లా అధ్యక్షులు శంకరయ్య, స్వామి, ఉదయ్, రఘు తదితరులు పాల్గొన్నారు.

# కస్తూరిబా గాంధీ ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.

*చిట్యాల, జూలై 17 ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ ఆశ్రమ పాఠశాలను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆశ్రమ పాఠశా ల అంత కలియతిరిగి సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి విద్యార్థులతో ముచ్చటించి హిందీ పాఠ్యాంశాలను చదివించి, సంతృప్తిని వ్యక్తం చేశారు. భవిష్యత్తు అంతా బాలికలదే అని అన్నారు. పదవ తరగతి విద్యార్థినిలకు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులను ఏర్పాటు చేసి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. ఆశ్రమ పాఠశాలలోని సిబ్బందిని, రిజిస్టర్లను తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. విద్యార్థినిలకు మెనూ ప్రకారం పౌష్టికాహారాన్ని అందించాలని ఆదేశించారు. ఆయన వెంట జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఆర్డీవో రవి, డి ఆర్ డి ఓ బాలకృష్ణ, డి సి ఓ వాల్యా నాయక్, తాహసిల్దార్ షేక్ ఇమామ్ బాబా, స్పెషల్ ఆఫీసర్ సుమలత ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

**జయశంకర్ వార్త**



భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# పిల్లల అశ్లీలచిత్రాలు సోషల్ మీడియా ద్వారా ఇతరులకు పంపిన నేరమే

*భూపాలపల్లి, జూలై 17, ప్రభాతవార్త*

భూపాలపల్లి పట్టణంలోని మంజూరు నగర్ లోని మైనారిటీ గురుకుల పాఠశాల యందు నిర్వహించిన సైబర్ నేరాలు మరియు మాదక ద్రవ్యాలపై అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా భూపాలపల్లి అడ్మిన్ ఎస్ఐ సాంబ మూర్తి హాజరు అయ్యారు. ఈ కార్యక్రమంలో ఎస్సై గారు మాట్లాడుతూ చిన్న చిన్న పిల్లలకు సంబంధించిన అశ్లీల చిత్రాలను ఆన్లైన్ చూసిన, వాటికోసం వెతికినా,!!!సోషల్ మీడియా ద్వారా ఇతరులకు పంపినా నేరమే అని, ఇలా చేసిన వారి వివరాలను జాతీయ ట్రిప్లిన్ వారు సేకరించి నేరుగా పోలీస్ స్టేషన్ కి పంపుతారని, దాని ఆధారంగా వారిపైన కేసు నమోదు చేయ బడుతుందని, కావున వాటికి దూరంగా ఉండాలని తెలిపారు. అదేవిధంగా సైబర్ వేదికగా జరిగే ఆన్లైన్ గేమ్స్ నేరాలు, ఓటిపి ఆధారిత నేరాలు, ఏపీకె యాప్ నేరాలు, పార్ట్ టైం జాబ్ నేరాలపైన అవగాహన కల్పించారు. సైబర్ నేరం జరిగిన మొదటి గంటలోపు (గోల్డెన్ అవర్) 1930 కి గానీ లేదా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్ట్ లో లాగిన్ అయి పిర్యాదు నమోదు చేసి పోలీస్ స్టేషన్ యందు సంప్రదించనచో, పోగొట్టుకున్న డబ్బులను తిరిగి పొందే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. అలాగే విద్యార్థులు మత్తు పదార్థాలు మరియు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి అని, వాటికి బానిసయ్యి బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దని సూచిం చారు. ఇటువంటి పదార్థాలను అమ్మే వారి గురించి గాని, ఇతర నేర సమా చారం ఏమైనా 100 కి కాల్ చేసి తెలియజేయాలని, తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడుతుందని ఆయన తెలిపారు. ఈ కార్య క్రమంలో గురుకుల పాఠశాల విద్యార్థులతో పాటు!!!ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మిత్రుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేత.

*భూపాలపల్లి రూరల్, జూలై 17, ప్రభాతవార్త :*



భూపాలపల్లి పట్టణంలోని సంఘమిత్ర డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో క్లర్క్ గా పని చేస్తున్న గుండు శేఖర్ జులై 6వ తేదీన మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న సంఘమిత్ర కళాశాలలో టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ గా పనిచేసిన తోటి మిత్రులు ఆర్థిక సహాయంగా అందజేసిన రూ. 56500 లు శేఖర్ దశకర్మ కు హాజరై కళాశాల కరస్పాండెంట్ గుర్రపు రవీందర్, ప్రిన్సిపల్ ఎలగూరి హరికృష్ణ ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. సందర్భంగా ఆర్థిక సహాయం అందజేసిన టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ కు కళాశాల మేనేజ్మెంట్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్స్ మొగిలి, రమేష్, నరేందర్, రామకృష్ణ, ప్రవీణ్ కుమార్, ఆనంద్, రాజు, సురేష్, రంజిత్, బిక్షపతి, సతీష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు..

# గణపేశ్వరాలయం కోటగుళ్ళలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ దంపతుల పూజలు



**గణపురం జూలై 17 ప్రభాతవార్త** మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో గురువారం భూపాలపల్లి, ములుగు జిల్లాల ఎక్సైజ్ సూపరింటెండెంట్ వేముల శ్రీనివాస్ రజిని దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వ హించారు. అనంతరం అర్చకులు నాగరాజు వారిని శాలువాలు పూలమాలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో అత్యుత్తమ విద్యాబోధనలు



మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో అత్యుతమ విద్యాబోధనలను కల్పించిందని జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్‌వత్సల్‌టొప్పో అన్నారు. గురువారం మండలంలోని కంబాలపల్లి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని, పిఎంశ్రీ జిల్లాపరిషత్ హైస్కూల్, గ్రామపంచాయతీ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాదులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. సబ్‌సెంటర్ల వారిగా ప్రజల యొక్క ఆరోగ్య స్థితిగతుల రికార్డులను మెయింటనెన్స్ చేయాలన్నారు. పిఎంశ్రీ జిల్లాపరిషత్ హైస్కూల్‌ను సందర్శించారు. ప్రభుత్వపాఠశాలలో చదువుకునేందుకు అందరికి క్షేత్రస్థాయిలో ప్రచారం నిర్వహించాలని, తరగతి గదుల్లో పిల్లల విద్యాసామర్థ్యాలను అదనపు కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. డెనూ ప్రకారం రుచికరమైన భోజనాన్ని అందించాలన్నారు. పాఠశాల ఆవరణలో పక్కాగా శానిటేషన్ నిర్వహించాలన్నారు. గ్రామపం చాయతీ కార్యాలయాల్లో రికార్డులను పరిశీలించి క్రమం తప్పకుండా ఇంటి పన్నులు వసూలు చేయాలని, గ్రామంలోని పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబందిత అధికారులు, సిబ్బంది ఉన్నారు.

మహబూబాబాద్ వార్త





## నేరాల నియంత్రణకై సిపివోల నియామకం -టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మహేందర్‌రెడ్డి



మహబూబాబాద్ టౌన్,జూలై17,ప్రభాతవార్త: మహబూబాబాద్ పట్టణంలో నేరాల నియంత్రణకై కాలనీ పోలీస్ అధికారులను నియమించినట్లు టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి తెలిపారు. గురువారం సీఐ మాట్లాడుతూ కాలనీ పోలీస్ ఆఫిసర్ విధుల్లో భాగంగా వారికి కేటాయించిన ప్రతి కాలనీల సమాచారం సేకరించడం, కాలనీ ప్రజల సహకారంతో సీసీకెమెరాలు ఏర్పాటు చేయడం, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై నిఘా ఉంచుతూ నేరాల నియంత్రణకై పాటుపడాలని తెలిపారు. అనంతరం సిబ్బందికి కేటాయించిన కాలనీ పోలీస్ ఆఫీసర్ పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్సైలు ప్రశాంత్, శివ, వెంకటేశ్వర్లు, సూరయ్య, అశోక్, మౌనికలు పాల్గొన్నారు.

## పేదల పక్షాన నిలబడే ఏకైక పార్టీ కాంగ్రెస్ -ఎమ్మెల్యే భూక్య మురళినాయక్



మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త: పేదల పక్షాన నిలబడే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అన్నారు. గురువారం స్థానిక క్యాంపు కార్యాలయంలో 115మంది లబ్ధిదారులకు 36.65లక్షల సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాపాలనలో రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. గత పదేండ్లలో బిఆర్ఎస్ హయాంలో కేవలం కల్వకుంట్ల కుటుంబం తప్పా మరెవరూ కూడా బాగుపడలేదని విమర్శించారు.

ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు వైద్య చికిత్సల నిమిత్తం, అత్యవసర సమయాల్లో సిఎం సహాయనిధి ద్వారా అందిస్తున్న సాయాన్ని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రతి పేద కుటుంబానికి అండగా నిలబడే విధంగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, సిఎం సహాయనిధి పథకం కేవలం ఆర్థికసాయం మాత్రమే కాకుండా సంక్షోభ సమయాల్లో ప్రజలకు ఆశాకిరణంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల, పట్టణ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పెరుమాళ్ల జగన్నాథం 44వ వర్ధంతి



మహబూబాబాద్ టౌన్,జూలై17,ప్రభాతవార్త: జిల్లాలోని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెరుమాండ్ల జగన్నాథం 44వ వర్ధంతిని సిపిఎం జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, కార్యదర్శివర్గ సభ్యులు గునిగంటి రాజన్నలు జగన్నాథం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు పార్టీ కోసం వారు చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గుండ వెంకటేశ్వర్లు, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విత్తనాలు వెదజల్లు పద్ధతిలో అధిక దిగుబడులు



గార్ల,జూలై17,ప్రభాతవార్త: రైతులు విత్తనాలు వెదజల్లు పద్ధతిలో సకాలంలో కలుపు నివారణ చర్యలు చేపడితే అధిక దిగుబడులు సాద్యమని మండల వ్యవసాయ అధికారి కావటి రామారావు అన్నారు. గురువారం మండలంలోని చంద్రగిరి, కిష్టాపురం గ్రామంల్లో వరిసాగు పంటలను క్షేత్రస్థాయిలో సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విత్తనాలు వెదజల్లిన రెండు రోజుల లోపు ఒక ఎకరాకు లీటర్ పెండిమెతలిన్ స్ప్రే చేయాలని, వరి మొక్క 20నుండి25రోజుల సమయంలో ఎకరాకు 100ఎం.ఎల్ నామినిగోల్డ్ కాని, 90గ్రాముల కౌన్సిల్ యాక్టివ్ గాని, 600ఎం.ఎల్ వివాయ అనే మందును పిచికారి చేయడం వలన కలుపుమొక్కలను నివారించుకోవచ్చున్నారు.

నాటు వేసే రైతులు ఆఖరి దుక్కిలో జింక్ సల్ఫేట్ ఎకరాకు 20కేజిలు కాంప్లెక్స్ ఎరువులతో కలపకుండా విడిగా వేయాలని, నారుమడిలో నాటు వేయడానికి వారం రోజుల ముందు 2సెంట్ల నారుమడికి ఒక కేజి కార్బోపురాన్ 3జి గుళికలు వేసుకోవాలన్నారు. సిఫార్సుకు మించి రసాయన ఎరువులు వాడరాదని, సలహాలు, సూచనలకై వ్యవసాయ అధికారిని సంప్రదించాలన్నారు.

## ఎమ్మార్పిఎస్ జెండా ఆవిష్కరణ



గార్ల,జూలై17,ప్రభాతవార్త: మండలంలోని రాంపురం గ్రామంలో ఎమ్మార్పిఎస్ జెండా ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు బొజ్జ బిక్షం, చిరంజీవి, రాములు, ఉపేంద్ర, ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షులు శ్రీనివాసరావు మాదిగ, మండల ప్రధాన కార్యదర్శి మురళీకృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు మురళీ, తారకరామారావు పాల్గొన్నారు.

## కాయకల్స్ అవార్డుల్లో మెరిసిన మానుకోట జిల్లా

మహబూబాబాద్ అగ్రికల్చర్,జూలై17,ప్రభాతవార్త: ప్రజారోగ్య కేంద్రాల్లో పరిశుభ్రత, అంటువ్యాదుల నియంత్రణను ప్రోత్సహించడానికి భారత ప్రభుత్వ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ ఏర్పాటు చేసిన కాయకల్స్ అవార్డుల్లో మహబూబాబాద్ జిల్లాలోని కోమట్లగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బెస్ట్ ఆరోగ్య కేంద్రంగా ఎంపికై 2లక్షల నగదు బహుమతి గెలుపొందగా, మరిపెడ, కురవి, కొత్తగూడ, కేసముద్రం, ఇనుగుర్తి, దంతాలపల్లి, మల్యాల, నెల్లికుదురు, బలపాల ఆరోగ్య సంస్థలు మరోసారి ప్రతిభ కనబర్చి ప్రోత్సాహక బహుమతులను గెలుపొంది జిల్లాకు ప్రత్యేక గుర్తింపును తెచ్చిపెట్టాయని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవిరాథోడ్ అన్నారు. గురువారం వారు మాట్లాడుతూ పర్వతగిరి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ బెస్ట్‌గా ఎన్నికకావడం జరిగిందని అంతేగాకుండా పెద్దముప్పారం, బయ్యారం-3 ఆరోగ్య మందిరాలు, 1,2రన్నరప్‌గా నిలిచాయన్నారు. జిల్లావ్యాప్తంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్‌సెంటర్లు, సంరక్షణ నాణ్యతను మెరుగుపర్చడం, పరిశుభ్రత ప్రమాణాలను నిర్ధారించడం, రోగి స్నేహపూర్వక సేవలను అందించడంలో అసాధారణ నిబద్ధతను ప్రదర్శించాయన్నారు. వారి విజయాలు ఆరోగ్య సిబ్బంది అవిశ్రాంత అంకితభావాన్ని, స్థానిక పరిపాలన మద్ధతును ప్రతిబింబిస్తాయన్నారు. అవార్డు పొందిన ఆరోగ్య కేంద్రాలకు డాక్టర్ రవిరాథోడ్ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ

మహబూబాబాద్ టౌన్,జూలై17,ప్రభాతవార్త స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో గ్రూప్-1,2,3,4, ఆర్.ఆర్.బి, ఎస్.ఎస్.సి, బ్యాంకింగ్ రిక్రూట్‌మెంట్ ఫౌండేషన్ కోర్సు కోసం 150రోజులపాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు స్టడీసర్కిల్ ఇంచార్జ్ డైరెక్టర్ ఎస్.లక్ష్మణ్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అభ్యర్థులు ఈ నెల 16నుండి ఆగస్టు 11వరకు ధరఖాస్తు చేసుకోవచ్చని, వారి తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో లక్షరూపాయలు, పట్టణ ప్రాంతాల్లో రెండులక్షల వరకు మించకూడదన్నారు. డిగ్రీ పరీక్షలో అత్యధిక మార్కుల ఆధారంగా రిజర్వేషన్ నియమం ప్రకారం ఉంటుందని, ఎంపికైన అభ్యర్థులకు నెలకు వెయ్యి చొప్పున ఐదు నెలల పాటు స్టైఫండ్ మంజూరు చేస్తామన్నారు. పూర్తి వివరాలకు 0870-2571192, 040-2407118నెంబర్లను సంప్రదించాలన్నారు.

# ఇంటిగ్రేటెడ్ పాఠశాల యూనివర్సిటీకే తలమానికం

### - కె.యూ ఐక్య కార్యాచరణ సమితి

**ఎడ్యుకేషన్ కేయూ, జూలై 17 ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టబోయే ఇంటిగ్రేటెడ్ పాఠశాల కాకతీయ యూనివర్సిటీలో నిర్మించబోయే ఇంటిగ్రేటెడ్ పాఠశాల యూనివర్సిటీకే తలమానికం అని కె.యూ ఐక్య కార్యాచరణ సమితి నాయకులు అన్నారు. గురువారం దూరవిద్యకేంద్రంలోని జాఫర్‌నిజాం సెమినార్ హాల్‌లో వివిధ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పరిశోధక విద్యార్థి నాయకులు మహమ్మద్‌పాషా అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ విద్యార్థి సంఘాల ప్రతినిధులు హాజరై అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అంతర్జాతీయ ప్రమాణాలతో తీసుకువస్తున్న ఇంటిగ్రేటెడ్ పాఠశాల యూనివర్సిటీకి అనుకుని ఉన్న ప్రస్తుతం ఖాళీ చేసిన సి.ఆర్.పి.ఫ్ క్యాంప్ కార్యాలయం 9ఎకరాల విస్తీర్ణంలో అదే విధంగా దానిపక్కన యూనివర్సిటీ అనుమతి లేకుండా 3ఎకరాల్లో నిర్మించిన శుభం గార్డెన్‌ను తీసివేసి మొత్తం 12 ఎకరాల విస్తీర్ణంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలను నిర్మిస్తే అది యూనివర్సిటీకే తలమానికం అవుతుందన్నారు. ఇంటిగ్రేటెడ్ పాఠశాలవల్ల పేద మధ్య తరగతి పిల్లలకు ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ పిల్లలకు విద్య అందుతుందని దాని ద్వారా పూలే అంబేద్కర్ ఆశయాలను మనం నెరవేర్చిన వాళ్ళం అవుతామన్నారు. గత 9యేండ్ల పాలనలో యూనివర్సిటీలో టీచింగ్ నాన్ టీచింగ్ ఉద్యోగాలు నింపకుండా యూనివర్సిటీలకు నిధులు ఇవ్వకుండా యూనివర్సిటీలను ఉన్నత విద్యను భ్రష్టు పట్టించిందే బి.ఆర్.యస్ ప్రభుత్వమని ఇప్పుడు ఇంటిగ్రేటెడ్ పాఠశాలను నిర్మించవద్దని అడ్డుకోవడం సిగ్గుచేటని అన్నారు. వారి తొమ్మిదేళ్ల బి.ఆర్.యస్ ప్రభుత్వంలో యూనివర్సిటీలో శుభం గార్డెన్ నిర్మిస్తే దానిని బి.ఆర్.యస్ పార్టీ వారి అనుబంధ విద్యార్థి సంఘం ఎందుకు అడ్డుకోలేదని ఇప్పుడు పాఠశాల నిర్మిస్తాము అంటే ఎందుకు అడ్డుకుంటున్నారని ఒకసారి వారు ఆత్మ విమర్శ చేసుకోవాలని కోరారు. ప్రైవేటు యూనివర్సిటీలను తీసుకోవచ్చి ప్రభుత్వ యూనివర్సిటీ నాశనం చేసిందే బి.ఆర్.యస్ ప్రభుత్వమని దాని అనుబంధ విద్యార్థి సంఘం మరియు మరి కొన్ని విద్యార్థి సంఘాలను రెచ్చగొట్టి దీనిని అడ్డుకోవాలని చూస్తున్నారని వారి ఆటలు సాగవని ఇది యూనివర్సిటీకి ఆనుకొని ఉన్న ప్రస్తుతం ఖాళీ చేసిన సి.ఆర్.పి.ఫ్ క్యాంపు ఆవరణలో నిర్మించి తీరుతామని దీనికి సబ్బండ వర్గాల ప్రజల విద్యార్థి సంఘాల మద్దతు ఉన్నదని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు అందరు సహకరించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు ఓర్సు రాజేందర్ (కూడా) డా.రాజు నాయక్, వినోద్ లోక్ నాయక్(గిరిజన శక్తి) మట్టెడ కుమార్ (కుర్స) దోగ్గేలా తిరుపతి (డి.వై.ఫ.ఐ) బొట్ల మనోహర్ (బి.యస్.ఫ) మాలోతు వెంకట్ నాయక్, రమేష్ నాయక్ (టి.టి.ఎస్.ఎఫ్) కేతపాక ప్రసాద్(ఎమ్.వి.వి) కన్నం సునీల్ (టి.యస్.ఫ) బొస్కు నాగరాజు (పి.సి.యస్.ఫ) మాసాని ప్రదీల్ (ఎస్.ఎస్.బి.ఎమ్) కర్నే గణేష్ (బి.సి విద్యార్థి సంఘం) వంశీ కృష్ణ (పి.డి.యస్.యూ) అలువాల కార్తిక్, బందీగా రాకేశ్ (యూత్ కాంగ్రెస్) సౌరం రాహుల్ (ఎన్.ఎస్.యూ.ఐ) విద్యార్థులు బాషిపాక తరుణ్ కడదారపు నవీన్ రవితేజ సందీప్ సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యాశాఖ మంత్రిని నియమించాలని నిరసన

**ఎడ్యుకేషన్ కేయూ, జూలై 17 ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర సీఎం విఫలం అయ్యారని ఏభిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ అన్నారు. గురువారం కాకతీయ యూనివర్సిటీ మొదటి గేట్ ముందు ఏభిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నీరసన తెలిపారు. అనంతరం మంద నరేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థి, విద్యార్థి తల్లిదండ్రుల ఓట్లతో గెలిచిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి వచ్చాక పూర్తిగా విద్యార్థులకు అన్యాయం చేస్తుందన్నారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో విద్యాశాఖకి మంత్రినీ కేటాయించాకోపోవడంతోనే సీఎం రేవంత్ రెడ్డి విద్యార్థుల పక్షాన లేడని తెలిపోయిందన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు రావాల్సిన ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారనీ అన్నారు. అదేవిదంగా గురకులాలో చదువుకుంటున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టకపోవడంతో విద్యార్థుకు ఫుడ్ పాయిజాన్ అవుతూ కొంతమంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోతునా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థుల సమస్యలు పరిష్కరించకపోవడం బాధాకరం అన్నారు. జిల్లాలో ఉన్న ప్రభుత్వ విద్యాసంస్థలను బోలోపేతం చేయడంలో ప్రభుత్వం విఫలమైదని, అదేవిదంగా జిల్లాలో ప్రైవేట్ యాజమాన్యాలు విచ్చలవిడిగా విద్యార్థుల తల్లిదండ్రులనుండి అధిక మొత్తంలో ఫీజుల దోపిడీ చేస్తున్న కానీ రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించాకపోవడం చాలా బాధాకరం అన్నారు. జిల్లాలో ప్రైవేట్ యాజమాన్యాలు బ్రాంచీలు ఒక దగ్గర పరిమిషన్ తీసుకొని విచ్చలవిడిగా బ్రాంచిలు ఓపెన్ చేసుకొని అధిక ఫీజులు వసులు చేస్తున్నాయన్నారు. తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు. లేని యెడలో జిల్లాలో ఏబిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని మంద నరేష్ హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏభిఎస్ఎఫ్ నాయకులు కొమ్ము మధు, నందు, ఉదయ్, పవన్, అరవింద్, నవీన్, తరుణ్, గణేష్, వంశీ, గోవింద్, సమ్మయ్య, సూర్య, సాయి, తదితరులు పాల్గొన్నారు.




## ఆర్ట్స్ కాలేజీలో బిఏ ఆనర్స్ సోషియాలజీ కోర్సులో సీట్లు..

### -ఆసక్తి ఉన్నవారు దోస్త్-2025లో అప్లై చేసుకోండి

**ఎడ్యుకేషన్ కేయూ, జూలై 17 ప్రభాతవార్త :**

హనుమకొండ సుబేదారిలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో మూడేళ్ల బి.ఏ. ఆనర్స్ సోషియాలజీ కోర్సు అందుబాటులో ఉందని, గ్రూప్స్, సివిల్స్, మహిళలకు ప్రత్యేకంగా సిడిపిఓ, ఎక్స్టెన్షన్ ఆఫీసర్, సోషల్ వర్కర్, కౌన్సిలర్ లాంటి ఉద్యోగాల కోసమై ప్రత్యేకంగా ఈ ఆనర్స్ సోషియాలజీ కోర్సు ఉపయోగపడుతుందని, తెలంగాణ రాష్ట్రంలో ఆనర్స్ సోషియాలజీ కోర్సు కేవలం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో మాత్రమే అందుబాటులో ఉందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, దోస్త్ 2025 చివరిఫేజ్ లో ఆసక్తి ఉన్నవారు అప్లై చేసుకుని కళాశాలలో రిపోర్టు చేయాలని ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్.జ్యోతి, సోషియాలజీ ఇంచార్జ్ డాక్టర్ పుల్లా రమేష్ సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్నవిద్యార్థులు మరిన్ని వివరాలకు 94906 64966 ఫోన్ నెంబర్‌లో సంప్రదించాలని తెలిపారు.

## ఆర్ట్స్ కళాశాలలో ముగిసిన వర్క్‌షాప్!

**ఎడ్యుకేషన్ కేయూ, జూలై 17 ప్రభాతవార్త :**

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల లోని భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో డిగ్రీ విద్యార్థులకు ఎల్ఈడి బల్బులు తయారు చేయి విధానంపై ఇచ్చిన నైపుణ్య శిక్షణ గురువారం ముగిసింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి, కళాశాల అధ్యాపకులు ఎల్ఈడి బల్బులు తయారుచేయు విధానంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రెండురోజుల నైపుణ్య శిక్షణ తరగతులు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని స్వయంగా ఎల్ఈడి బల్బులు తయారు చేసే పరిజ్ఞానాన్ని నేర్చుకున్నారన్నారు. మున్ముందు ఇటువంటి సాంకేతిక నైపుణ్య శిక్షణ తరగతులు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రెహ్మాన్, భౌతిక శాస్త్ర విభాగం అధ్యాపకులు, వర్క్‌షాప్ కన్వీనర్ డాక్టర్ వరలక్ష్మి, డాక్టర్ జితేందర్, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ ఏ సరిత, డాక్టర్ బి.సరిత, డాక్టర్ ప్రశాంత్, ఎల్ఈడి బల్బ్ తయారు చేయు విధానాన్ని నేర్పిన మల్లేశం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## పేదలకు వరం ముఖ్యమంత్రి సహాయనిధి

**నెల్లికుదురు, జులై 17, ప్రభాతవార్త**



కష్టాల్లో ఉన్న నిరుపేదలకు అస్పత్రిలో ఖర్చులను చెల్లించడం సిఎం రిలీఫ్‌పండ్ పేదలకు వరంలాంటిదని కాంగ్రేస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ....గురువారం ఎమ్మెల్యే చేతుల మీదుగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పలువురికి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన చెక్కులను పలువురికి అందచేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఆకుతోట సతీష్, కొప్పు శ్రీను, రాజు, రమేష్‌లతోపాటు లబ్దిదారులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ జగన్నాథం ఆశయాలను కొనసాగిస్తాం

**నెల్లికుదురు, జులై 17, ప్రభాతవార్త**



కామ్రేడ్ జగన్నాథం ఆశయాలను కొనసాగిస్తామని సిపిఎం మండల కార్యదర్శి ఇసంపెల్లి సైదులు పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో పెరుమాండ్ల జగన్నాథం 44వ వర్ధంతి వేడుకను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ....ఉమ్మడివరంగల్ జిల్లాలో వ్యవసాయ కార్మికులు, గీతా కార్మికుల పోరాటాలను కొనసాగించాలని ఆయనన్నారు. పేద ప్రజల సమస్యల పరిష్కారానికి మార్గం ఎర్రజెండా అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బాబుగౌడ్, హన్మంతు, యాకయ్య, నరేష్, శ్రీను, యాదయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆర్జీ I ఆధ్వర్యంలో ఘనంగా వన మహోత్సవం

**గోదావరిఖని, ప్రభాతవార్త**

సింగరేణి ఆర్జీ 1 ఆధ్వర్యంలో ఓసిపి 5 డంప్‌పై వన మహోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా రామగుండం ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన సింగరేణి ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్‌తో కలిసి మొక్క నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలన్నారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతాన్ని కాలుష్య రహిత ప్రాంతంగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. ఇందుకు ప్రభుత్వంకు సింగరేణి యాజమాన్యం పూర్తిస్థాయిలో సహకరించాలన్నారు. రామగుండం ప్రాంతాన్ని టూరిజం ఏర్పాటు కోసం ప్రయత్నిస్తామన్నారు. అదేవిధంగా ఎన్టీపీసీలో 55 వేల కోట్లతో విద్యుత్ ప్లాంట్ ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. మూతపడిన మేడిపల్లి సింగరేణి ప్రాజెక్టుపై 3 వేల కోట్లతో హైడల్ విద్యుత్ ప్రాజెక్టును ఏర్పాటు చేస్తున్నామన్నారు. నియోజకవర్గాన్ని సర్వంగా సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.

# అధికారుల బదిలీ కి సిఫారసు చేయడం మంత్రి సీతక్కకు తగదు

*: తుడుందెక్బొత్తగూడ ఆగస్టు17 ప్రభాతవాక్తొత్తగూడ*



మండలంలోని ప్రజా శ్రేయస్సు కోరి తమ విధులను చిత్త శుద్ధితో కొనసాగిస్తున్న అధికారుల పై కొందరు అధికార పార్టీ కి సంబంధించిన గిర్జనేతర స్వార్థ పరులు తమ తప్పుడు విధానాలను అనుసరించడం కోసం అడ్డుతొలగించుకోవడమే లక్షంగా మంత్రి సీతక్క కు తప్పుడు సమాచారం ఇచ్చి అధికారుల బదిలీకి కంకణం కట్టుకొని ఏజెన్సీ ప్రాంత ప్రజల హక్కులను కాల రాసే దిశగా తమ కార్యకలాపాలకు దిగుతున్నారని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆగబోయిన రవి ఖండిస్తున్నారు. మంత్రి సీతక్క వారి మాయ మాటలు నమ్మి ఏజెన్సీ ప్రాంత ప్రజల కు దూరం కావడం మంచిది కాదని ప్రజా పాలన లో ప్రజలు కోరుకుంటున్న అధికార యంత్రాంగం ను బదిలీ చేసే ఆలోచనను విరమించుకొని దోపిడీ గిర్జనేతరుల కుయుక్తులను పసి గట్టి వారు చేస్తున్న దోపిడీ విధానం ను గుర్తించి వారికి సరైన బుద్ధి చెప్పి ప్రజలకు మంచి జరిగే విధంగా చూడాలని న్నారు. ములుగు నియోజిక వర్గం ఆదివాసీ లదనే విషయం ను వారికి అవగతం చేసే దిశగా చూడాలని తుడుందెబ్బ చూసిస్తుందని ఇకనైనా వారికి బుద్ధి చెప్ప కుంటే స్వార్థ అధికార పార్టీ గిర్జనేతర రాజకీయ నాయకుల కుట్రలను తిప్పికొడుతామని, అదే విధంగా తుడుందెబ్బ, నిస్వార్థ అధికారుల పక్షాన నిలబడి పోరాటం చేస్తుందని నిబద్ధతత కల్గిన అధికారులు ఉండటం వల్ల ఏజెన్సీలో తమ ఆటలు సాగడం లేదని ఎలాంటి అధికారాలు షెడ్యూల్ ఏరియాలో వర్తించని గిర్జనేతరులు భూర్జవ రాజకీయ పార్టీల పదవులు అడ్డుపెట్టుకొని ఆదివాసీల పై పెత్తనం చేస్తే చూస్తూ ఊరుకోమని, తక్షణమే ఈ విధానాలను మానుకొని ఏజెన్సీ చట్టాలకు లోబడి ఉండకుంటే ఏజెన్సీ నుండి వెళ్లి పోవాలని, ఈ ప్రాంత ప్రజల శ్రేయసు కోరి పనిచేసే అధికారుల బదిలీ కోసం మంత్రి సీతక్కకు తప్పుడు సమాచారం ఇచ్చి ఇలాంటి దుచర్యలకు పూనుకోవడం మానుకోవాలని తుడుందెబ్బ హెచ్చరిక చేస్తుందన్నారు.

# 24 గంటల్లో నిందితుల పట్టుకున్న పోలీసులు

*కొత్తగూడ ఆగస్టు 17 ప్రభాత వార్త*

కేసముద్రం మండలం మర్రితండ చెందిన వాంకుడోత్ సునీల్ అనే వేక్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం పూర్తి చేశాడు. డిగ్రీ చదువుకోవడం కోసం కొత్తగూడ ప్రభుత్వ కళాశాల్లాలో సర్టిఫికెట్లు తీసుకెళ్లడం కోసం రాగా ఉపాధ్యాయులు సమయ పాలన పెట్టడంతో తిరిగి బస్సు కోసం అంగడి సెంటర్ వద్ద నీలబడగా బండి మీద ఇద్దరు వ్యక్తులు వచ్చి మా నాన్నతో ఫోన్ మాట్లాడాలిని కోరగా సునీల్ ఫోన్ ఇవ్వగా నే ఒక ఫోన్ మాట్లాడుతూ ముందుకు వెళ్లాడు. నువ్వు బండి ఎక్కు నీకు అక్కడ ఫోన్ ఇస్తా మని చేప్పాగా సునీలు బండి ఎక్కడం తో పెగడపల్లి వైపు తీసుకెళ్లారు. అడవిలోకి తీసుకెళ్లి సునీల్ ను కొట్టుతుండగా గొర్రెల కాపరి చూడగా వదిలేసి వారు వెళ్లారు. కాపరి సాయంతో సునీల్ కొత్తగూడ చేరుకొని కాలేజీ ఉపాధ్యాయునికి సమాచారం ఇవ్వగా సునీల్ తండ్రి కి సమాచారం అందించాడు. విషయం తెలుసుకున్న తండ్రి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి గొర్రెల కాపరిని విచారించగా చేశారు. పెగడపల్లి గ్రామానికి చెందిన మడిపల్లి వినయ్, నర్సంపేట చంద్రపల్లికి చెందిన భోగి రఘు, భానోజీపేట కు చెందిన



పెరమండ్ల బాలాజీ ముగ్గురిని గుర్తించారు. ఎస్పీ ఆదేశాల మేరకు డీఎస్పీ ఆధ్వర్యంలో మూడు బృందాలుగా ఏర్పడి గాలింపు చేస్తుండగా పొగళ్లపల్లి క్రాస్ వద్ద ఈ ముగ్గురు వ్యక్తులు అదుపులో తీసుకొని విచారించగా నిందితులు వీరే అని నిర్ధారించమని గూడూరు సర్కిల్ సీఐ సూర్య ప్రకాష్ తెలిపారు. వారి వద్ద నుండి ఒక టు వీలర్ సెల్ఫోన్ బ్యాగు నగదు వంద రూపాయలు స్వాధీన పరుచుకున్నమన్నారు. మడిపల్లి వినయ్ పై హనుమకొండ పోలీస్ స్టేషన్ లో గంజా కేసులో అరెస్టు కండిషన్ బెయిల్ పై తిరుగుతున్నడు గంజాయి కి అలవాటు పడి ఇలాంటి సంఘటనకు పాల్పడుతున్నారని తెలిపారు. ముగ్గురు పై కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపుతున్నట్లు సీఐ సూర్య ప్రకాష్ ఎస్సై కుశకుమార్ లు తెలిపారు.

# ఎంపిటిసి స్థానాలు యథాతథం పెరిగిన రెండు జిపిలు పాత పరిధిలోనే

*గూడూరు, జూలై 17, ప్రభాతవార్త*

రాష్ట్రంలో ఎన్నికల వాతావరణం అలుముకుంటున్న ప్రస్తుత తరుణంలో అందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లలో స్థానిక అధికారులు బిజీ అయిపోయారు. స్థానిక ఎన్నికలు జరిగితే ముందుగా మండల, జిల్లా పరషత్ ఎన్నికలే జరుగుతాయని ఆ తర్వాతనే పంచాయతి ఎన్నికలుంటాయనే ప్రచారం కూడా జోరుగానే సాగుతున్న విషయం తెలిసిందే. బిసి రిజర్వేషన్ల ప్రక్రియ నేపథ్యంలో వాయిదా పడుతూ వస్తున్న స్థానిక ఎన్నికలు హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో సెప్టెంబర్ మాసంలోగా పూర్తి చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధమవుతున్న సంకేతాలు కూడా వెలువడుతున్నాయి. దీనికి తగినట్లుగా రాష్ట్ర ఎన్నికల కమీషన్ కూడా ఎన్నికల నిర్వహణ పనులకు సంబంధించి అధికారులను అప్రమత్తం చేస్తున్నది. ఇప్పటికే ఆరుమాసాల క్రితమే స్థానిక ఎన్నికలకు సంబంధించి బ్యాలట్ పేపర్లు కూడా ముద్రించి సిద్దంగా ఉంచినట్లు తెలుస్తున్నది. ఎన్నికల సిబ్బంది వివరాలను కూడా సిద్దం చేసే దిశగా అధికారులు పనులు ప్రారంభించి ఉన్నతాధికారులకు నివేదికలందిస్తున్నారు. పోలింగ్ కేంద్రాలను కూడా గుర్తించి పెట్టుకున్న అధికారులు జనాభా ప్రాతిపదికన మండల పరిషత్ టెరిటోరియల్ కానిస్టిట్యూయెన్సీ (ఎంపిటిసి) ల సంఖ్యను కూడా గుర్తించి పెట్టుకున్నారు. నోటిఫికేషన్ వెలువడడమే తరువాయి తమ ప్రక్రియను ప్రారంభించేందుకు సిద్దమవుతున్నారు. మండల పరిషత్ ఎన్నికలకు సంబంధించి గూడూరు మండలం విషయానికొస్తే రెండు కొత్త గ్రామపంచాయతిలను కలుపుకొని మొత్తం 41 గ్రామపంచాయతీలతో విస్తరించి ఉంది. మండలంలో 55781 మంది జనాభా ఉండగా దీని ప్రాతిపదికన గతంలో ఉన్న 17 ఎంపిటిసి స్థానాలనే ఇప్పుడు కూడా కొనసాగించనున్నారు. కొత్తగా గాజులగట్టు, గుండెంగ పంచాయతీల నుండి ప్రత్యేక పంచాయతిలుగా ఏర్పడిన హరిచంద్రుతండా, గన్యచకృతండాలను పాత ఎంపిటిసి పరిధిలోనే కొనసాగించనున్నారు. ఎంపిటిసి స్థానాల వివరాలిలా ఉన్నాయి. 1. అప్పరాజుపల్లి (అప్పరాజుపల్లి, జగన్నాయకులగూడెం, జంగుతండా జిపిలు), 2. బొల్లెపెల్లి (బొల్లెపెల్లి, రాజనపల్లి జిపిలు), 3. భూపతిపేట (భూపతిపేట, సీతానాగారం జిపిలు), 4. బొద్దుగొండ (బొద్దుగొండ, ఎర్రకుంటతండా, కొల్లాపురం జిపిలు), 5. బ్రాహ్మణపల్లి (బ్రాహ్మణపల్లి, ఏపూరు జిపిలు), 6. చిన్నఎల్లాపురం (చిన్నఎల్లాపురం, వెంగంపేట, కోబల్తండా జిపిలు), 7. దామరవంచ



(దామరవంచ, చకృతండా జిపిలు) 8. గాజులగట్టు (గాజులగట్టు, మదనాపురం, హరిచంద్రుతండా, అయోధ్యాపురం జిపిలు), 9. గోవిందాపురం (గోవిందాపురం, దుబ్బగూడెం జిపిలు) 10. గూడూరు-1, 11. గూడూరు-2 (గూడూరు జిపి పరిధి), 12. గుండెంగ,(గుండెంగ, తేజావత్ రాంసింగ్తండా, గన్యచకృతండా జిపిలు), 13. మచ్చర్ల (మచ్చర్ల, ఊట్ల జిపిలు), 14. మర్రిమిట్ట (మర్రిమిట్ట, లైన్తండా జిపిలు), 15. మట్టెవాడ (మట్టెవాడ, శ్రీహనుమాన్తండా జిపిలు), 16. పొనుగోడు (పొనుగోడు, రాములుతండా, పడమటితండా, చిర్రకుంటతండా జిపిలు), 17. తీగలవేణి (తీగలవేణి, లక్ష్మీపురం, నాయకపల్లి, పాటిమీదితండా జిపిలు) ఎంపిటిసి స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. వీటి పరిధిలో ఇప్పటి వరకు 48900 మంది ఓటర్లు నమోదై ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఇందులో 24025 మంది పురుషులు, 24873 మంది మహిళలు, ఇద్దరు ట్రాన్స్‌జెండర్లు ఉన్నారు. ఎంపిటిసి స్థానాల ఎన్నికల పోలింగ్ నిర్వహణకు సంబంధించి 98 పోలింగ్ కేంద్రాలను గుర్తించినట్లు ఎంపిడిఓ వీరస్వామి తెలిపారు. ఎంపిటిసి, జెడ్పీటీసి, పంచాయతి ఎన్నికల నిర్వహణకు పోలింగ్ సిబ్బంది 900 మంది వరకు అవసరముంటుందని, సిబ్బంది వివరాలను అధికారులకు నివేదించామని ఎంపిడిఓ తెలిపారు. ఎన్నికలకు సంబంధించి స్థానికంగా రాజకీయ వేడి కూడా రాజుకుంటున్నదని చెప్పవచ్చు. కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్‌లతో పాటు ఇతర పార్టీల్లో కూడా అభ్యర్థుల ఎంపికకు సంబంధించి మంతనాలు జరుగుతున్నట్లు తెలుస్తున్నది. ఇప్పటికే కాంగ్రెస్ శ్రేణులు ఇందిరమ్మ ఇళ్లు, పరామర్శల పేరుతో హడావిడి చేస్తుండగా తాజాగా

## గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

# అంగన్వాడి టీచర్ ఇంటికి మారిన అంగన్వాడీ కేంద్రం

## మంత్రి సీతక్క దృష్టి పెట్టి అంగన్వాడి భవనం నిర్మించాలి

*కొత్తగూడ ఆగస్టు 17 ప్రభాత వార్త*





తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అంగన్వాడి కేంద్రాలకు ప్రత్యేక భవన వసతి కల్పించింది. ఇది ఇలా ఉండగా మండల కేంద్రంలోని అంగడి సెంటర్ సమీపంలో అంగన్వాడి ప్రత్యేక భవనం ఉంది. ఈ కేంద్రంలో ఒక ఉపాధ్యాయురాలు ఒక ఆయా తోపాటు10 మంది విద్యార్థులు 9 మంది గర్భిణీ స్త్రీలు 2 రెండు సంవత్సరంలోపు15 మంది పిల్లలు ఉన్నారు. ఈ అంగన్వాడీ కేంద్రానికి వెళ్లేందుకు దారి లేకుండా చేశారు. కొంతమంది స్వార్థపరులు. దాని చుట్టూ డబ్బాలు వేసి చిల్లర దుకాణాలు పెట్టుకోవడంతో అంగన్వాడీ కేంద్రం బూతు బంగ్లాగ మారింది. ప్రస్తుతం ఎం పి యూ పి ఎస్ స్కూల్లో గత కొంతకాలంగా ఏర్పాటు చేశారు. స్కూల్ అప్గ్రేడ్ కావడంతో ఆ గది కాస్త కాలి చేయించారు. దీంతో అంగన్వాడి కేంద్ర నిర్వాహకురాలు పిల్లలతో సహా అందులో ఉన్న వస్తువులను అన్నిటిని పట్టుకొని తన ఇంటికి తీసుకు వెళ్ళింది. చాలీచాలని తన ఇరుకుగా ఉన్న ఇంట్లోనే నిర్వాణ కొనసాగిస్తుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రభుత్వం కేటాయించిన అంగన్వాడీ కేంద్రం చుట్టూ ఉన్న చిల్లర దుకాణాలను ఎత్తి వేయించి అంగన్వాడి కేంద్రం నిర్వాహనకు కృషి చేయాలని పిల్లల తల్లి దండ్రులు, పలువురు మంత్రి సీతక్కను కోరుతున్నారు. ఫోటో 01 : అంగన్వాడి సూపర్వైజర్ రామలక్షి వివరణ కోరగా గత కొంతకాలంగా సొంత బిల్డింగ్ లేకపోవడంతో చాలా రకాల ఇబ్బందులు పడ్డాం, ఎంఈఓ అధికారి తీసుకువెళ్తే, కనీసం ఫోన్ కూడా ఎత్తడం లేదు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన ఫలితం లేకుండా పోయిందని అన్నారు. ప్రభుత్వం ఈ మధ్యకాలంలో మండలం లో రెండు బిల్డింగ్లను సాంక్షన్ చేయగా కొత్తగూడ. ముష్మి గ్రామాలకు సాంక్షన్ చేశారు ఇంతవరకు ప్రారంభం కాలేదని తెలిపారు. ఫోటో 02 : అంగన్వాడీ టీచర్ కంగాల స్వరూప వివరణ కోరగా ఇంటి వద్ద పాఠశాల నడపాలంటే చాలా భయంకరంగా ఉంది చుట్టు కుక్కలు, పాములు వంటివి ఇండ్ల చుట్టూ తిరుగుతున్నాయని, పిల్లలకి ఏమన్నా అయితే నా పరిస్థితి ఏంటని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి ఏదైనా ఒక భవనం ఇస్తే అక్కడ అంగన్వాడి కేంద్రాన్ని ఏర్పాటు చేసి నిర్వహిస్తానని ఆమె అన్నారు.

# వాహనాల వేలం ద్వారా రూ.9.72 లక్షలు

*గూడూరు, జూలై 17, ప్రభాతవార్త*

గూడూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసులకు సంబంధించి సీజ్ చేసిన పలు వాహనాలకు గురువారం ఆ కార్యాలయ ప్రాంగణంలో బహిరంగ వేలం నిర్వహించారు. ఈ వేలం ద్వారా ప్రభుత్వానికి రూ.9.72 లక్షల ఆదాయం సమకూరినుట్లు ఎక్సైజ్ సిఐ భిక్షపతి తెలిపారు. ముందుగా ప్రకటించిన విధంగా గురువారం నిర్వహించిన వేలంలో పలు ప్రాంతాల నుండి వచ్చిన 70 మంది డిపాజిట్లు చెల్లించి పాల్గొన్నట్లు తెలిపారు. జిల్లా ఎక్సైజ్ అధికారి కిరణ్ సమక్షంలో నిర్వహించిన ఈ బహిరంగ వేలంలో సిఐతో పాటు ఎస్ఐ, సిబ్బంది పాల్గొన్నారు.



# నాస్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన జనగామకు చోటు

## - ట్విట్టర్‌వేదికగా కలెక్టర్‌ను అభినందించిన సీఎం



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ఎన్ఎఎస్ ఫలితాల్లో దేశవ్యాప్తంగా అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన 50జిల్లాల్లో జనగామకు చోటు దక్కిన నేపథ్యంలో నిత్యం సమీక్షలు, సందర్శనలతో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు దిశానిర్దేశం చేస్తున్న కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషాను గురువారం ట్విట్టర్ వేదికగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. అదేవిధంగా నిరంతరం సమీక్షలు, పరిశీలనలతో జిల్లా విద్యాశాఖకు దేశ వ్యాప్తంగా వివిధ అంశాల్లో మంచి ర్యాంకులు వచ్చేలా చేసిన కలెక్టర్ కు డీఈఓ దర్శనం భోజన్న, జిల్లా విద్య శాఖ సిబ్బంది ధన్యవాదములు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య అందిస్తున్న క్రమంలో విద్యార్థుల్లో దాగిఉన్న ప్రతిభను వెలికితీయాల్సిన అవసరం ఉన్నదని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే నిరుపేద విద్యార్థులకు బంగారు భవిష్యత్తు కల్పించాలన్న ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా పాఠ్యాంశాల బోధన తీరు ఉండాలని కార్యాచరణ రూపొందించామన్నారు.ప్రతి విద్యార్థిలో అంతర్గతంగా ప్రతిభ దాగి ఉంటుందని దానిని ఉపాధ్యాయులు వారి బోధన తీరుతో వారిలో ఉన్న సామర్థ్యాలు గుర్తించినప్పుడు అవి బయటకు వస్తాయన్నారు. ఇందులో భాగంగానే ఎన్ఎఎస్ పరీక్షకోసం ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించామన్నారు.వివిధ శిక్షణా కార్యక్రమాల ద్వారా ఉపాధ్యాయులకు సాధికారత కల్పించి ప్రశ్నల నిధిని తయారీ చేసి సబ్జెక్ట్ ఫోరమ్‌ల

ద ా ్ర ం ా

ఉపాధ్యాయులకు క్రమం తప్పకుండా ఆన్‌లైన్ సెషన్‌లను ఏర్పాటు చేశామన్నారు.పాఠశాల స్థాయిలో నిర్వహించిన ఎన్ఎఎస్ సంసిద్ధత కార్యక్రమాలను నిర్వహించి నిరంతర మూల్యాంకనం కోసం వారాంతపు లఘు పరీక్షలు నిర్వహించి తరగతిస్థాయిలో ప్రతిరోజూ నమూనా ప్రశ్నలు చర్చించడం, ఉపాధ్యాయులచే విద్యార్థుల దత్తత, మార్గదర్శకత్వం, ఎన్ఎఎస్ పై ప్రత్యేక తరగతులు నిర్వహించినట్లు తెలిపారు.ప్రతినెలా పాఠశాల సముదాయంలో స్థాయి సమీక్ష సమావేశాలు నిర్వహించి ఈ సమావేశాలలో ఎన్ఎఎస్ మోడల్ ప్రశ్నపత్రాల తయారీ అలాగే చర్చ, ముఖ్యమైన అధ్యాయాలపై విద్యార్థులు దృష్టి సారించేలా చేశామన్నారు. ప్రతినెలలో మండల స్థాయి సమీక్ష సమావేశాలు నిర్వహించి జిల్లా స్థాయిలో అధికారుల నిరంతర పర్యవేక్షణ ఉండాలని ఆదేశించామన్నారు.ఎన్ఎఎస్ సర్వే కోసం నిర్దేశించిన మూల్యాంకన పద్ధతులను అనుసరించి ఎన్ఎఎస్ రాష్ట్ర స్థాయి మాక్‌టెస్ట్‌ల నిర్వహణ జరిగిందన్నారు.డీఆర్‌పీలు రూపొందించిన ప్రత్యేక సాధన సామగ్రి చాలా ఉపయోగ పడిందని,సీనియర్ ప్రధానోపాధ్యాయులు, డీఆర్‌పీలతో కూడిన ప్యానెల్ పర్యవేక్షణ బృందాలతో ఎప్పటికప్పుడు తనికీలు నిర్వహించి వారితో ఎన్ఎఎస్ పరీక్షలపై సంపూర్ణ అవగాహన పర్చామన్నారు.ప్యానెల్ తనిఖీ సభ్యుల ద్వారా (ఆన్ ది స్పాట్)లో ఎన్ఎస్ ప్రశ్నల సరళిపై చర్చించి వారి ద్వారా విద్యార్థుల్లో సామర్థ్య నిర్మాణం చేశామన్నారు. లెర్నింగ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, ఓపెన్ ఎడ్యుకేషన్ రిసోర్సెస్, టీ-సాట్ లైవ్ ఎక్స్‌పర్ట్ మార్గదర్శకత్వంతో ఎన్ఎఎస్ సంసిద్ధత కోసం ఐసీటీ పరిజ్ఞానాన్ని వినియోగాన్నీ పెంచామని, తల్లిదండ్రులు ఉపాధ్యాయ సమావేశాలలో (పీటీఎంలు) తల్లిదండ్రులలో ఎన్ఎఎస్ పై అవగాహనను పెంపొందించి వారి పిల్లలు ఇంటి వద్ద చదివేటట్లుగా తీరిదిద్దామన్నారు.విద్యార్థుల గైర్హాజరు తగ్గించి ఎన్ఎస్ఎ సంసిద్ధత కోసం విద్యార్థులను ఉపాధ్యాయులు దత్తత తీసుకున్నట్లు తెలిపారు.ఉపాధ్యాయులచే క్రమం తప్పకుండా పర్యవేక్షణ కోసం విద్యార్థులతో వాట్సాప్ గ్రూపులను సృష్టించి ఎన్ఎఎస్ పరీక్ష పట్ల భయాన్ని తగ్గించడానికి ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించామన్నారు. జిల్లాస్థాయిలో ప్రత్యేకంగా మాక్ పరీక్షలు నిర్వహించి విద్యార్థులతో నేరుగా సంభాషించడానికి వర్చువల్ సమావేశాలు నిర్వహించినట్లు తెలిపారు. ముఖ్యంగా 3వ తరగతి విద్యార్థులలో పఠన నైపుణ్యాలను పెంపొందించడానికి రీడింగ్, రైటింగ్, ఎక్సలెన్స్ ప్రోగ్రామ్‌లు ఏర్పాటు చేశామన్నారు. నవంబర్ 15, 2024 నుండి ప్రత్యేక అధ్యయన తరగతులు నిర్వహించి ఆ సమయంలో అన్ని పాఠశాలల్లో ఎన్ఎఎస్ నమూనా ప్రశ్నలను రోజువారీ సాధన చేయించినట్లు తెలియచేశారు.

# భద్రతపై మహిళలకు భరోసా కల్పించడం కోసమే షీటీం ఏర్పాటు

## -వరంగల్ పోలీస్ కమీషనర్ సన్‌ప్రీత్‌సింగ్

నర్సంపేట, జులై 17, ప్రభాతవార్త



నర్సంపేట డివిజన్ పరిధిలోని మహిళలు, విద్యార్థులకు భద్రతపై భరోసా కల్పించడంలో భాగంగా నర్సంపేటలో షీ టీం ఏర్పాటు చేసినట్లు వరంగల్ పోలీస్ కమీషనర్ సన్‌ప్రీత్‌సింగ్ తెలిపారు. నర్సంపేట డివిజన్ పరిధిలో మహిళల భద్రత కోసం పోలీస్ సిబ్బంది నివాస సముదాయ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన షీటీం కార్యాలయాన్ని వరంగల్ లాంచనంగా ప్రారంభించగా నర్సంపేట షీటీం విభాగం తొలి ఎస్ఐగా నియమించబడిన స్వాతిని పోలీస్ కమీషనర్ మొక్కను అందజేసి అభినందనలు తెలిజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఏర్పాటు చేసిన షీ టీం విభాగం నిర్వహించాల్సిన విధులపై షీటీం ఏసీపీపీ సదయ్య పోలీస్ కమిషనర్‌కు వివరించగా, మహిళా, కాలేజీ పాఠశాల విద్యార్థునుల భద్రత కోసం షీ టీం తరుపున కాలేజీ విద్యార్థునులు అకతాయిల నుండి తమకు తాము రక్షించుకొనేందుగానే షీటీం ఆధ్వర్యంలో సెల్ఫ్ డిఫెన్స్‌లో భాగం విద్యార్థులనులను మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ అందించాలని పోలీస్ కమీషనర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్‌జోన్ డీసీపీ అంకిత్‌కుమార్, నర్సంపేట షీటీం ఏసీపీలు రవీందర్‌రెడ్డి, సదయ్య, వరంగల్ పోలీస్ కమిషనరేట్ షీటీం, ఇన్‌స్పెక్టర్ సుజాత, నర్సంపేట, ఇన్స్‌స్పెక్టర్ రఘు, దుగ్గొండి, సర్కిల్ ఇన్స్‌స్పెక్టర్ సాయిరమణ, నర్సంపేట డివిజన్‌ఎస్ఐలు ఇతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# పోలీసులు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలి

దుగ్గొండి, జులై 17, ప్రభాతవార్త

పోలీసులు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని వరంగల్ పోలీస్ కమీషనర్ సన్‌ప్రీత్‌సింగ్ అన్నారు. పోలీస్టేషన్‌ను గురువారం విస్తృతంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. పాత కొత్త కేసుల వివరాలో అడిగి తెలుసుకున్నారు. రాభోయే ఎన్నికల్లో జాగ్రత్తగా పనిచేసే విధంగా ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీసీపీ అంఖిత్ కుమార్, ఏసీపీ రవీందర్‌రెడ్డి, రూరల్ సిఐ సాయిరమణ, స్థానిక ఎస్ఐ రావుల రణదీర్, పోలీసులు ఉన్నారు.

# ఖరీఫ్ సీజన్‌పై కమ్ముకున్న కరువు మేఘాలు

## -చినుకు రాలదు.. చింత తీరదు..

## -కురియని వర్షాలు...నిండని చెరువుల..

### -ఆందోళన చెందుతున్న డివిజన్ రైతాంగం..

నర్సంపేట, జులై 17, ప్రభాతవార్త

ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్ పరిస్థితి కష్టకాలంగానే ఉంది. ఇప్పటికే జోరు వర్షాలు కురిసి చెరువులు నిండాల్సి ఉండగా చెరువుల్లోకి చుక్క నీరు రాకపోవడంతో ఖరీఫ్ సీజన్ ప్రశ్నార్థకంగా మారింది. వేసిన పంటలు ఎండిపోవడం వరినార్లు సైతం నీరు లేక ఎండిపోతుండటంతో డివిజన్‌లోని రైతాంగం ఆందోళన చెందుతుంది. డివిజన్‌లోని ఆరు మండలాలు వ్యవసాయ రంగంపైనే ఆధారపడుతుంటాయి. అందుకు ప్రతి సంవత్సరం ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ముందే నీటి వసతులు ఉన్న చోట మొక్కజొన్న వేరుశనగ పంటలు వేస్తుంటారు. ఈ సంవత్సరం కూడా వర్షాలు కురుస్తాయనే నమ్మకంతో మే నెలలో కురిసిన వర్షాలకు వ్యవసాయ బావుల క్రింద పునాస పంటలను సాగు చేశారు. మే నెలలో ఒకటి రెండు వానలు దంచి కొట్టడంతో సంబుర పడ్డ రైతులు ఖరీఫ్ పనులు ప్రారంభించారు. ముందు మురిపించి వెనుక ఎక్కిరించిన చందంలాగా నెల రోజుల నుంచి వర్షాలు జాడ లేకపోవడంతో ఏం చేయాలో తెలియని స్థితిలో రైతులు ఆందోళన చెందుతున్నారు. గత సంవత్సరం జులై నెల నాటికి విస్తారంగా వర్షాలు కురిసి చెరువులన్ని జల కళను తలపించే విధంగా ఉంటే ఈ సంవత్సరం చెరువులు ఎండిపోయి కనిపిస్తున్నాయి. డివిజన్‌లో ప్రధానంగా పాకాల, రంగాయ చెరువు, మాదన్నపేట



చెరువులు వ్యవసాయ ఆధారిత సరస్సులుగా పేరుపొందాయి పాఖాల పూర్తిస్థాయి నీటి మట్టం 30 ఫీట్లు ఉండగా ప్రస్తుతం 17 ఫీట్ల నీటి మట్టం మాత్రమే ఉంది. ఈ చెరువు క్రింద సుమారు 30వేల ఎకరాలు వరిసాగవుతుంది. అదేవిధంగా రంగాయ చెరువు నీటి సామార్థ్యం 17 ఫీట్లు కాగా కేవలం నాలుగు ఫీట్లు నీటి నిల్వ మాత్రమే ఉంది. ఈ చెరువు క్రింద 1500 ఎకరాలు ఆయకట్టు ఉంది. అదేవిధంగా మాదన్నపేట చెరువులో సైతం సరిపడా నీటి నిల్వలు లేకపోయినప్పటికి రైతులు మాత్రం వరినార్లు పోశారు. డివిజన్ వ్యాప్తంగా పంట చేతికి రావాలంటే కుంటలు, చెరువులు మూడు తడువలు నిండాల్సి ఉంటుంది. అలాంటిది ఇప్పటి వరకు కనీసం ఒక్క వర్షం కూడా కురియక పోవడంతో వ్యవసాయం ప్రశ్నార్థకంగా మారింది. ఈ డివిజన్‌లో ప్రధానంగా వరి, పత్తి, మిర్చి, మొక్కజొన్న వేరుశనగ పంటలను సాగు చేస్తుంటారు. సుమారు రెండులక్షల ఎకరాలలో పలు రకాల పంటలు సాగవుతుంటాయి. గత సంవత్సరం అకాల వర్షాలు,



చీడపీడలతో నష్టపోయిన రైతులకు ఈ ఏడాది కూడా నిరాషే మిగులుతుందనే అనుమానం కలుగుతుంది. ఇప్పటికే వ్యవసాయ బావులు, బోరుబావుల క్రింద మొక్కజొన్న, వేరుశనగ పత్తి పంటలను సాగు చేయగా బావుల్లో నీటి నిల్లవలు లేకపోవడం వల్ల రైతులు పంటలను రక్షించుకోవడానికి భగీరథ ప్రయత్నాలు చేస్తున్నారు. లోటు వర్షపాతంతో చెరువుల్లోకి చుక్క నీరు రాకపోవడంతో ఏమి చేయాలో తెలియని స్థితిలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటి వరకే రైతులు ఒక్కో ఎకరాకు రూపాయలు 30 నుంచి 50వేలు పెట్టుబడి పెట్టారు. అదేవిధంగా కాంప్లెక్స్ ఎరువులను సైతం కొనుగోలు చేసి నిల్వ పెట్టుకుంటున్నారు. ఎండిపోతున్న పంటలను చూసి రైతు బిక్కు బిక్కుమంటున్నాడు. డివిజన్ వ్యాప్తంగా ఉన్న కుంటలు, చెరువుల్లోకి ఏమాత్రం వర్షపు నీరు రాకపోవడంతో చెరువులన్ని జల కళను తప్పాయి. దీంతో వారి పది రోజుల్లో వర్షాలు కనుక పడకుంటే పునాస పంటలు చేతికందే పరిస్థితి కనిపించడం లేదు. వర్షాకాలం సీజన్ ప్రారంభమై రెండు నెలలు పూర్తి కావస్తున్నా చినుకులు రాకపోవడంతో రైతులు చింత చెందుతున్నారు. రాభోయే రోజుల్లో ఎంత గడ్డుగా ఉంటాయో చెప్పలేని పరిస్థితి కనిపిస్తుండటంతో ఈ సంవత్సరం డివిజన్‌లో వ్యవసాయ పరిస్థితి ప్రశ్నార్థకంగానే కనిపించే పరిస్థితులు నెలకొన్నాయి.

# తీజ్ వేడుకల్లో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు

ఖానాపురం, జులై 17, ప్రభాతవార్త



మండలంలోని బాలుతండా, కొత్తూరు, తండాలలో నిర్వహించిన తీజ్ పండుగ వేడుకల్లో మాజీ ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, మాజీ నర్సంపేట ఏఎంసీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్, తండావాసులు కలిసి తీజ్ పండుగ ఉత్సవాల్లో పాల్గొన్నారు. ప్రతి ఏడాది దాటు పండుగ అనంతరం సేవాలాల్ చేసే బంజరాలలో అతి ముఖ్యమైనటువంటి పండుగ తీజ్ పండుగని ఇలాంటి కార్యక్రమాలలో మేము పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బీసీ సెల్ అధ్యక్షులు కొరె సుధాకర్, రంగాపురం గ్రామ పార్టీ అధ్యక్షుడు బందారపు శ్రీనివాస్‌గౌడ్, సొసైటి డైరెక్టర్ ఆబోతు అశోక్, తండా పెద్దలు, మంగనాయక్, బోడ వెంకన్న, రాము, బాలు, జిగోపియా, పూజారి రంజాన్, యువతి యువకులు తండావాసులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి



**బచ్చన్నపేట, జూలై 17 ప్రభాతవార్త :**
విద్యుత్ సమస్యల పరిష్కరించడంలో అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే వినియోగదారుల ఫోరం దృష్టికి తీసుకురావాలని సిజిఆర్ఎఫ్ చైర్మన్ వేణుగోపాలచారి అన్నారు. బచ్చన్నపేట సబ్‌స్టేషన్ ఆవరణలో గురువారం విద్యుత్ వినియోగదారుల పరిష్కారవేదికను ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ విద్యుత్ పంపిణీలో ఎదురయ్యే సేవాలోపాలను సత్వరమే పరిష్కరించి వినియోగదారుల సమస్యల పరిష్కారానికి వేదికను ఏర్పాటు చేశామన్నారు. పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఓవర్ లోడ్ సమస్యకు ప్రాధాన్యంఇవ్వాలని, సమస్యలు లేకుండా చూడాలని, సర్వీసులను క్రమబద్ధీకరించాలని, అవసరమైన చోట స్తంభాలు వేసి కొత్త మీటర్లు ఇవ్వాలన్నారు. విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక విద్యుత్ సమస్యల పరిష్కార వేదికలో (జనగామ1 2, జనగామ రూరల్, పెంబర్తి, బచ్చన్నపేట మరియు పడమటి కేశపూర్ సెక్షన్స్ ) పరిధిలో మొత్తం 8 కంప్లైంట్స్ రిజిస్టర్ అయ్యాయి. బచ్చన్నపేట సెక్షన్ 4, పడమటి కేశపూర్ 2, జనగామ రూరల్ 1, లింగాల ఘన్పూర్ 1 నమోదు అయ్యాయి. ఈ కార్యక్రమంలో సిజిఆర్ఎఫ్ చైర్మన్ ఎన్వి వేణుగోపాలచారి, మెంబర్ టెక్నికల్ రమేష్, మెంబర్ ఫైనాన్స్ దేవేందర్, ఇండిపెండెంట్ నెంబర్ రామారావు, సూపరింటెండెంట్ ఇంజనీర్ వేణుమాధవ్, డివిజనల్ ఇంజనీర్ లక్ష్మీనారాయణ రెడ్డి, డివిజనల్ ఇంజనీర్ టెక్నికల్ గణేష్, ఎస్ఏఓ జయరాజ్, ఏడిఈ వేణుగోపాల్, ఏఏఓ, ఏఈలు, సబ్ జూనియర్లు, జేఏఓలు, సిబ్బంది, వినియోగదారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు పేదలకు గౌరవ సూచకం



**బచ్చన్నపేట, జూలై 17 ప్రభాతవార్త :**
అర్హులకు నిరుపేదలకు మధ్యతరగతి కుటుంబాలకు గౌరవ సూచకమని ఇందిరమ్మ చేసుకోవాలని ఎంపీడీవో మల్లికార్జున్ సూచించారు. మండల పరిధి 26 గ్రామాలలోనూ మ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కి చెందిన 188కి గాను 145ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ మంజూరు పత్రాలను గురువారం లబ్ధిదారులకు అందజేశారు. హాజరు గాని లబ్ధిదారుల ఇళ్ల పత్రాలు పంచాయతీ కార్యదర్శులకు అందజేయాలని సూచించారు. రిజెక్ట్ అయిన మరికొన్ని త్వరలో అందజేస్తామన్నారు. ఎంపీడీవో లబ్ధిదారులకు వెంటనే బ్యాంకు ఎకౌంట్, ఆధార్, రేషన్ కార్డు జిరాక్సులు సంబంధిత పంచాయతీ కార్యదర్శి కి వెంటనే అందించాలని సూచనలు చేశారు. ఇంటి నిర్మాణం 50 నుండి 60 గజాలలోపు స్థలం ఉండాలని, ఎక్కువ పెంచినచో బిల్లులు ఇవ్వబోమన్నారు. లబ్ధిదారులు తమ ఇంటి నిర్మాణాలపై ఎప్పటికప్పుడు అధికారులకు తెలియజేయాలన్నారు. ఆర్థిక స్థోమత లేని నిరుపేదలకు మహిళా సంఘాల ద్వారా ఆర్థిక సహాయం అందించటంతో పాటు తహసీల్దార్, ఎంపీడీవోల ద్వారా ఇసుక కూపన్ అందజేస్తామన్నారు. నిర్మాణ స్థాయిని బట్టి రశీద్ ఇచ్చిన రోజే లబ్దిదారులు ఇసుక తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమం అనంతరం లబ్దిదారులు మాజీ సీఎం కేసీఆర్, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి చిత్రపటానికి పెద్ద ఎత్తున లబ్ధిదారులు క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్ , బీఆర్ఎస్ జిల్లా మండల నాయకులు రమణారెడ్డి, చంద్రారెడ్డి, మాజీ ఎంపీపీ నాగజ్యోతి కృష్ణంరాజు, మాజీ సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు గంగం సతీష్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరమ్ అధ్యక్షులు దూడల కనకయ్య గౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్లు, గ్రామాల అధ్యక్షులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

## చెరువులు నింపకపోతే ధర్నాలుచేస్తాం

**బచ్చన్నపేట, జూలై 17 ప్రభాతవార్త :**
మండలంలో ఉన్న అన్ని దేవవాదుల ద్వారా గోదావరి జలాలతో చెరువులు, కుంటలు నాలుగు రోజులలో నింపకపోతే బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, బిఆర్ఎస్ మండల శ్రేణుల ఆధ్వర్యంలో రైతుల ప్రక్షాన ధర్నాలు చేస్తామని సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు గంగం సతీష్‌రెడ్డి హెచ్చరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులపై కక్షతో నీళ్లను విడుదల చేయక ఇబ్బందులకు గురి చేస్తుందని, గతంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చెరువులు ,కుంటలు నిండి వ్యవసాయం సస్యశ్యామలంగా ఉందని, ఈ ప్రభుత్వంలో వర్షాలు లేక చెరువులు నింపక నీటి ఎద్దడి ఏర్పడిందని అన్నారు. ఈ కరువుకు రైతులు మళ్లీ వలస వెళ్లే పరిస్థితి ఏర్పడిందని, నాలుగు రోజులలో చెరువులు కుంటలు నింపకపోతే రోడ్డుపై ధర్నాలు చేస్తామని హెచ్చరించారు.

## నీరు విడుదల చేసి రైతులను ఆదుకోవాలి



**రఘునాథపల్లి, జూలై 17 ప్రభాతవార్త :**
మండల కేంద్రంలో నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎంపీపీ ఎర్రోళ్ల కుమార్ గౌడ్, మండల కో ఆర్డినేటర్ మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ ముసిపట్ల విజయ్ ఆధ్వర్యంలో స్థానిక మండల రెవెన్యూ అధికారులకు నీరువిడుదల చేసి రైతులను ఆదుకోవాలని మెమోరాండం అందించారు. అశ్వారావు పల్లి రిజర్వాయర్ మెయిన్ కెనాల్ నుండి నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని, గతనెల నుండి వర్షాలు కురుస్తాయని నాటు పోసుకొని దున్నకానికి నీరు లేకవడంతో రైతులు చాలాఇబ్బంది పడుతున్నారనీ, రైతులకు సకాలంలో నీటిని విడుదల చేసి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పెండ్లి మల్లారెడ్డి, కొర్ర రాజేందర్ నాయక్, బొల్లపల్లి శ్రీనివాస్, ముప్పిడి సాంబ, గౌస్, బాలినే పరుష రాములు, శ్రీనివాస్, నర్సింగరావు సుమన్, రవి తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి పర్యావరణం పరిరక్షించాలి

**రఘునాథపల్లి, జూలై 17 ప్రభాతవార్త :**



మొక్కలునాటి పర్యావరణం పరిరక్షించాలని ఏఎన్ఎం యశోద అన్నారు. మండలంలోని వెల్దిగ్రామంలో వనమహోత్సవంలో భాగంగా సబ్‌సెంటర్‌లో మొక్కలు నాటారు. ఈ ఉత్సవంలో పంచాయతీ కార్యదర్శి కవిత, సెకండ్ ఏఎన్ఎం కల్పన, ఆశ వర్కర్లు రాజకుమారి, సరస్వతి, అనిత మాధవి, గంగ పాల్గొన్నారు.

## విద్యార్థులు ఇష్టంతో చదువుకోవాలి

**నర్మెట, జూలై 17 ప్రభాతవార్త :**




విద్యార్థులు చెడు అలవాట్లకు దరంగా ఉంటూ ఇష్టంతో చదువుకొని ఉన్నత శిఖరాలు చేరుకోవాలని వాసవి క్లబ్ లింగాలగణపురం లయన్స్‌క్లబ్ జనగామ అధ్యక్షుడు గురిశాల శివరామకృష్ణ అన్నారు. మల్కాపేట్ పాఠశాల విద్యార్థులకు గురువారం నోటు పుస్తకాలు అందజేసిన ఆయన మాట్లాడారు. విద్యార్థులు ఇష్టంతో చదివినప్పుడే ఉన్నత విద్యతోనే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని, చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ తల్లిదండ్రులకు మంచిపేరు తేవాలని తెలిపారు. అనంతరం హెచ్ఎం గంగరాజు కేశవరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన ఉచిత విద్యతోపాటుగా భోజనం, దుస్తులు, షూస్, పుస్తకాలు అందిస్తున్నామని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి దేవనూరు వెంకటేశ్వర్లు, నాగమల్ల సంతోష్ కుమార్, ఉపాధ్యాయులు, కేశవపట్నం మధుసూదన్, కాసోజు ఆంజనేయులు, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## రైతులను ఆదుకోవాలి

**నర్మెట, జూలై 17 ప్రభాతవార్త :**



వర్షాభావ పరిస్థితులతో నష్టపోతున్న రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బోట్ల శేఖర్ అన్నారు. తహసీల్దార్ ఎండి మొహసీన్ ముస్తాబాకు గురువారం వినతిపత్రం అందజేసిన ఆయన మాట్లాడారు. వర్షాకాలం ప్రారంభమై రెండు నెలలు కావస్తున్న ఆశించిన రీతిలో వర్షాలు కురువక రైతులు తీవ్ర నష్టాలను చవిచూశారని, కొద్దో గొప్ప వేసిన పంటలు ఎండిపోతున్నాయన్నారు. పశువులకు మేత దొరకని పరిస్థితులు ఏర్పడ్డాయని పోసిన వరినారు సైతం ఎండిపోతున్నాయని తెలిపారు. చెరువుకుంటలను నింపక రైతులను ప్రభుత్వం మోసం చేసిందని, రైతులు అప్పుల ఊబిలో కోరుకోక ముందే వారిని పరిహారం అందించి ఆదుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి ప్రజ్ఞాపురం నరసింహులు, రాజారామ్, కుమార్, రమేష్, కొండ అంజయ్య, రాజు, సుధాకర్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యుత్ పరికరాలు వినియోగించాలి



**నర్మెట, జూలై 17 ప్రభాతవార్త :**
రైతులు తమ వ్యవసాయ బావులవద్ద గృహ విద్యుత్ వినియోగదారులు తమ ఇళ్లల్లో నాణ్యమైన విద్యుత్ పరికరాలను వినియోగించే ప్రమాదాలను అరికట్టాలని డిఈ లక్ష్మీనారాయణ కోరారు. హనుమంతపూర్ సబ్‌స్టేషన్ పరిధిలో వ్యవసాయ విద్యుత్ సరఫరాలో సమస్యల పరిష్కారం కోసం గురువారం అదనపు పీటీఆర్‌ను ఏర్పాటు చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. వర్షాకాలంలో ట్రాన్స్‌ఫార్మర్ వద్ద పనిచేయరాదని, సమస్యలు తలెత్తినప్పుడు సిబ్బందికి దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఏడీఈ అనిల్ కుమార్, ఏఈ సుధాకర్, టిఆర్ఈ ఏఈ కుమార్, సీనియర్ లైన్‌ఇన్స్పెక్టర్ రాజయ్య, లైన్ ఇన్స్పెక్టర్ బాలు, లైన్మెన్లు రాజేందర్, హేమంత్, శ్రీకాంత్, కిషన్, కాంట్రాక్టర్ ఎబిలైజర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు దుస్తులు అందచేత



**చిల్పూర్, జూలై 17 ప్రభాతవార్త :**
చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి గ్రామంలో ని ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా చైర్మన్, హైదరాబాద్ హైకోర్టు అడ్వకేట్ విష్ణు ఐఏఎస్ అకాడెమీ డైరెక్టర్ పొగాకుల విష్ణు వర్ధన్‌గౌడ్ గురువారం విద్యార్థులకు క్రీడా దుస్తులు, స్కూల్ బ్యాగులు, గొడుగులు పంపిణీ చేశారు. పాఠశాలకు మూడు కంప్యూటర్ లు అందచేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించి తమ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మండల ఎంఈవో సంపత్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లి తండ్రులు, గ్రామ పెద్దలు కరుణాకర్ రెడ్డి, పూలబోయిన నరేష్, మోతే ఉపేందర్, చిరంజీవి, పిట్టల రాకేష్ విద్యార్థుల తదితరులు పాల్గొన్నారు.

## టీజీవీబీ బ్యాంకు సేవలు సద్వినియోగం చేసుకోవాలి



**బచ్చన్నపేట, జూలై 17 ప్రభాతవార్త :**
ప్రజలు బ్యాంకు సేవలపై అవగాహన కలిగి ఉండాలని గ్రామీణ ప్రాంతంలో బ్యాంకు సేవలు విస్తరించాలని వీఎస్ఆర్ నగర్ లోనే బ్యాంకు సేవలు అందిస్తున్నామని టిజీవీబీ బచ్చన్నపేట మేనేజర్ గురుప్రీత్ సింగ్ సూచించారు. గురువారం విఎస్ఆర్ నగర్ గ్రామంలో బ్యాంకు మిత్ర కోనేటి వాణిశ్రీ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామస్తులకు బ్యాంకు సేవలు చేరువ చేయడానికి గ్రామంలో బ్యాంకు మిత్రను ఏర్పాటు చేశామన్నారు. బ్యాంకులో తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించాలన్నారు. బీమా సౌకర్యంను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామంలోనే డబ్బులు జమ, డ్రా, రుణాలు చెల్లించే అవకాశం కల్పించామన్నారు. గ్రామస్తులు బ్యాంకు సేవలను వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోనేటి స్వామి, గ్రామస్తులు సత్యనారాయణ మోతే రాజు నాగరాజు నరేశ్, లలిత మోనిక స్వర్ణ అక్షిత , లక్ష్మీ, మహిళా సంఘాల పాల్గొన్నారు.